సూర్య నేటి దినపత్రిక www.suryaa.com
19వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సోమవారం | 22 డిసెంబర్ 2025 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 62
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం విదియ ఉ.9.33, ఉత్తరాషాఢ తె.4.39, వర్జ్యం ఉ.11.38 నుంచి 1.20 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.10 నుంచి 12.54 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు

## అక్రమ వలసలకు
# కాంగ్రెస్ సాయం

- బంగ్లాదేశీయులు భారత్‌లోకి వచ్చేందుకు పహాయం
- కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేడన్న ప్రధాని
- రూ.10,601 కోట్లతో నిర్మించనున్న యూరియా ప్లాంట్‌కు మోడీ శంకుస్థాపన
- ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ కాంగ్రెస్ పట్టించుకోలేదని ధ్వజం



6లో

దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లా దేశీయులు భారత్లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగఢ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్ 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు.

## వీబీ-జీ రామ్ జీ బిల్లుకు
# రాష్ట్రపతి ఆమోదం

- ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో కొత్త పథకం తెచ్చిన కేంద్రం
- హడావుడిగా బిల్లులకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమన్న విపక్షాలు
- శీతాకాల పార్లమెంటు సమావేశాలలో నిరసనల హోరు


6లో

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్- (గ్రామీణ్ (వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. ఈ విషయాన్ని ఈ విషయాన్ని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గతంలో 100 రోజుల పని హామీ కల్పించిన మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో దీనిని తీసుకొచ్చారు.

## భర్త తన భార్యను ఖర్చుల
# లెక్కలడగటం క్రూరత్వం కాదు

- హైదరాబాద్‌కు చెందిన భార్యాభర్తల వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు
- ఎఫ్ఐఆర్ కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం


6లో

## తెలంగాణలోనే
## తదుపరి ఎస్ఐఆర్




- దేశమంతటికి మార్గదర్శకంగా నిలుస్తున్నాం
- భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్ ఆదివారం మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్) విషయంలో తెలంగాణ త్వరలోనే దేశమంతటికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.

## కరీబియన్ తీరంలో
# ఉద్రిక్తతలు


6లో

- వెనెజులా రెండో ఆయిల్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్న అమెరికా
- మదురో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంలో అమెరికా దూకుడు
- రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు

## గ్రీన్ ఎనర్జీకి రాయలసీమ
# అత్యంత అనుకూలం

- ప్రతీ వినియోగదారునికి 24 గంటల నిరంతరాయ సరఫరా
- పీఎం సూర్యఘర్‌కు విస్తృత ప్రచారం కల్పించాలి
- సూర్యఘర్, కుసుమ్ పథకాలతో విద్యుత్ చార్జీల ఊరట
- మంత్రి గొట్టిపాటి రవి కుమార్


2లో

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తిరుపతి నగరంలో పర్యటించారు. ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఎనర్జీ ఎగ్జిబిషన్‌కు హాజరైన మంత్రి, విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలను ఆసక్తిగా తిలకించారు.

## తెలుగు రాష్ట్రాల్లో
# బెంబేలెత్తిస్తున్న చలి

- దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్న ప్రజలు
- తెలుగు రాష్ట్రాల్లో 10 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు నమోదు



రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ఇళ్ల నుంచి జనం బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో లేని విధంగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.

## మేడారం మహా
# జాతరకు రండి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించిన రాష్ట్ర మంత్రులు
- బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతికి ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్




బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన మేడారం మహా జాతరకు సంబంధించిన అధికారిక ఆహ్వాన పత్రికను రాష్ట్రపతికి అందజేసి, జాతరకు హాజరుకావాలని సాదరంగా ఆహ్వానించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




మీరు ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చేస్తున్నారా సార్

## ధ్యానంతోనే
## మనసు ఏకాగ్రత



- కన్హా శాంతివనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం
- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి శ్రీధర్‌బాబు

## మంగళగిరిలో క్రికెట్
# పోటీలు ప్రారంభం

- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు
- క్రికెట్ ఆడిమంగళగిరి ప్రీమియర్ లీగ్4 టోర్నమెంట్ ఆరంభించిన నారా బ్రాహ్మణి


2లో

నారా లోకేశష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్ )లో ఆదివారం మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ప్రారంభించారు. క్రీడా ప్రాంగణానికి చేరుకున్న నారా బ్రాహ్మణికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించి, ఆప్యాయంగా అభివాదం చేశారు. అనంతరం బ్రాహ్మణి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నారా లోకేశ్ పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు.

## ప్రజలు, దాతల సహకారంతోనే
# ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

- 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు.. 22.64 లక్షల మందికి వైద్య సేవలు
- గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్య పరీక్షలు
- రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో నారా భువనేశ్వరి


2లో

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ %ఁ% జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ అ అప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.




# గ్రీన్ ఎనర్జీకి రాయలసీమ అత్యంత అనుకూలం

**● ప్రతీ వినియోగదారునికి 24 గంటల నిరంతరాయ సరఫరా ● పీఎం సూర్యఘర్‌కు విస్తృత ప్రచారం కల్పించాలి ● సూర్యఘర్, కుసుమ్ పథకాలతో విద్యుత్ చార్జీల ఊరట ● మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



తిరుపతి: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తిరుపతి నగరంలో పర్యటించారు. ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఎనర్జీ ఎగ్జిబిషన్‌కు హాజరైన మంత్రి, విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలను ఆసక్తిగా తిలకించారు. ఇంధన పొదుపు, గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ టెక్నాలజీలపై ఆధారపడి రూపొందించిన ప్రాజెక్టుల వివరాలను విద్యార్థులు స్వయంగా మంత్రికి వివరించారు. విద్యార్థుల్లో కనిపించిన సృజనాత్మకతను మంత్రి ప్రశంసిస్తూ, భవిష్యత్తు ఇంధన రంగానికి ఇవి దిశానిర్దేశకంగా నిలుస్తాయని అన్నారు. ఎగ్జిబిషన్ సందర్భంగా పీఎం సూర్యఘర్, కుసుమ్, స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పథకాలకు మరింత విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు కట్టుబడి ఉందని, కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఇన్నోవేషన్ హబ్‌ను తీసుకొచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇంధన రంగంలో నూతన ఆలోచనలతో ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన ముగింపు సభలో మంత్రి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి రాయలసీమ అత్యంత అనుకూలమైన ప్రాంతమని పేర్కొన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ జిల్లాల్లో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నామని, పగటిపూట ఉత్పత్తయ్యే సౌర విద్యుత్‌ను బ్యాటరీ స్టోరేజ్ సిస్టం ద్వారా భద్రపరిచి అవసరానికి వినియోగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి వినియోగదారుడికి 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా కరెంట్ బిల్లులను తగ్గించుకోవచ్చని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సబ్సిడీ కూడా అందుతుందని ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ శాఖ చేపడుతున్న ప్రాజెక్టులను విద్యార్థులు సందర్శించేలా అనుమతి ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తూ, విద్యార్థుల ప్రతిభను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటీ, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళగిరిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

**● ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు ● క్రికెట్ ఆడి మంగళగిరి ప్రీమియర్ లీగ్4 టోర్నమెంట్ ఆరంభించిన నారా బ్రాహ్మణి**



మంగళగిరి : నారా లోకేశష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్ )లో ఆదివారం మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ప్రారంభించారు. క్రీడా ప్రాంగణానికి చేరుకున్న నారా బ్రాహ్మణికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించి, ఆప్యాయంగా అభివాదం చేశారు. అనంతరం బ్రాహ్మణి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నారా లోకేశ్ పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు రూ.10 లక్షల విలువైన బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఈ ఏడాది మంగళగిరి ప్రీమియర్ లీగ్4 టోర్నమెంట్ మరింత విశాల స్థాయిలో నిర్వహించబడుతోంది. నేటి నుంచి జనవరి 21 వరకు సాగనున్న ఈ పోటీల్లో మొత్తం 125 జట్లు పాల్గొననున్నాయి. ఈరోజు మ్యాచ్‌ను బ్రాహ్మణి టాస్ వేసి ప్రారంభించారు. ఆటగాళ్లను ఉద్దేశించి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు బ్రాహ్మణి, నిఖిల్ కొద్దిసేపు సరదాగా క్రికెట్ ఆడడం అక్కడి ప్రేక్షకులను ఆకట్టుకుంది. వారి ఆటను చూసిన యువత చప్పట్లతో హర్షం వ్యక్తం చేసింది. క్రీడా కార్యక్రమాల అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై.. ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను నారా బ్రాహ్మణి తిలకించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

కాగా, ఈ రోజు నారా బ్రాహ్మణి పుట్టినరోజు కావడం విశేషం. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. తన పుట్టినరోజునే క్రీడా కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, యువత మధ్య ఉండటం ప్రత్యేక అనుభూతినిస్తోందని బ్రాహ్మణి అన్నారు. ఇదిలా ఉంటే.. ఎక్స్ వేదికగా తన సతీమణి నారా బ్రాహ్మణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మంత్రి లోకేష్. కష్టసుఖాల్లో, ప్రశాంతతలో, గందరగోళంలోనూ నువ్వే నాకు తోడుగా ఉన్నావంటూ పోస్ట్ చేశారు. దేవాంశ్‌కు ప్రేమగల తల్లిగా, పగటిపూట రాక్ స్టార్ సీఈఓగా, నా ప్రతి అడుగులోనూ నడిచిన నీకు ఎప్పటికీ రుణపడి ఉంటానంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

# ప్రజలు, దాతల సహకారంతోనే ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

**● 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు.. 22.64 లక్షల మందికి వైద్య సేవలు ● గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్య పరీక్షలు ● రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో నారా భువనేశ్వరి ● ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో వైద్య శిబిరం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ %డ% జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ అ అప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం**

ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. 'అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు అనుకున్న విధంగానే నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నాను. వైద్య సేవలు, విద్యా, మహిళా సాధికారతకు ఆలోచన చేసి అందుకు తగ్గ సాయం అందిస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అత్యవసర సేవలు అందించాల్సి వస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారు' అని భువనేశ్వరి అన్నారు.

**ప్రజలు, దాతల సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విజయవంతం**

ట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మంది వైద్య సేవలు అందించామని భువనేశ్వరి అన్నారు. వైద్య పరీక్షల అనంతరం రూ.22.97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశామన్నారు. 'మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. 2,113 మంది అనాథలకు విద్యను అందించడమే కాకుండా వారికి అవసరమైన అవసరాలు తీర్చుతున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్లు స్కాలర్ షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి రక్తం అందించాము. ఇదంతా ప్రజలు సహకారం, దాతల సహకారంతోనే సాధ్యమైంది. ట్రస్ట్ తరపున ఏ కార్యక్రమం చేపట్టినా దాతలు ముందుకొస్తున్నారు. పేదల కోసం ట్రస్ట్ ఖర్చు చేస్తున్న నిధులకు దాతలు సహకారం అందిస్తున్నారు. దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలం' అని భువనేశ్వరి తెలిపారు.

**ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి**

వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. 'ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే జన చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడి ఫేమస్. ఉండటానికి ఇళ్లు, తినడానికి తండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు' అని ఎమ్మెల్యే మిరియాల శిరిషా అన్నారు. మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ...ఏజెన్సీలో ఉచిత వైద్య క్యాంప్ ద్వారా సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. వరదల సమయంలో భువనేశ్వరి తల్లిలా మనల్ని ఆదుకున్నారని, మెడిసిన్, దుప్పట్లు, కూరగాయలు, నిత్యావసరాలు ట్రస్ట్ తరపున అందించారని తెలిపారు.

**మెగా వైద్య శిబిరంలో ఉచితంగా 12 రకాల వైద్య సేవలు**

వైద్య శిబిరంలో 12 రకాల ఉచిత సేవలను అందించారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఫ్రాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, ఆంకాలజీ డెర్మటాలజీ, పల్మనాలజీ, కంటి, దంత చికిత్సలు, మహిళా, పిల్లల వైద్యం వంటి 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. జీఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ల ద్వారా న్యూరాలజీ, మెదడు, వెన్నుపూస, నరాల సేవలను కూడా ప్రారంభించారు. న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, మధుమహం, రక్తపోటు, పోషకాహార మార్గదర్శకాలు, పిల్లల వృద్ధి, బరువు, పోషకాహారం పరీక్ష వంటి వాటిపై నిపుణులైన డాక్టర్లు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.

# ప్రపంచంలోనే భారత న్యాయ వ్యవస్థ అతి పెద్దది

**● పోటీ తత్వంలో విజయం సాధించే దిశగా ప్రతి న్యాయమూ ● సుప్రీమ్ కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రతినిధి న్యాయ వ్యవస్థకు జిల్లా న్యాయ వ్యవస్థ మూల స్థంభం అని సుప్రీమ్ కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. జ్యుడిషియల్ అకాడమీలో నిర్వహించిన "రాజ్యాంగ దృక్కోణం – జిల్లా న్యాయ వ్యవస్థ పాత్ర" (అప్ హెూల్డింగ్ ద కానిస్టిట్యూషనల్ విజన్ – ద రోల్ ఆఫ్ డిస్ట్రిక్ట్ జూడీషియరీ) అనే సెమినార్ లో సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ప్రపంచంలోనే భారత న్యాయ వ్యవస్థ అతి పెద్దదని అన్నారు. అనేక దేశాల రాజ్యాంగాల కంటే ఉత్తమ లక్షణాలను కలిగి ఉందన్నారు. న్యాయ వ్యవస్థలో ప్రతి అంశంలో రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా, స్థైర్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమ స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఉత్తమ న్యాయం అందించడమే న్యాయ వ్యవస్థ ప్రధాన విధిగా గుర్తించాలని సూచించారు. సామాన్యునికి న్యాయం చేరువ కావడానికి న్యాయ వ్యవస్థ పనితీరు మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. న్యాయ స్థానంలో జరిగే విచారణ సామాన్యునికి సైతం అర్థం కావాలని, అప్పుడే న్యాయ వ్యవస్థపై విశ్వాసం, నమ్మకం పెరుగుతుందని చెప్పారు. న్యాయ వ్యవస్థ చట్టానికి, గౌరవానికి వారధిగా పనిచేయాలని అందుకు న్యాయ మూర్తులుగా విలువలు, బాధ్యతలు పాటించాలని, మంచి క్రమ శిక్షణ, న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఉద్బోధించారు. పోటీ తత్వంలో విజయం సాధించే దిశగా ప్రతి న్యాయ మూర్తి తయారు కావాలని, రోజు రోజుకు పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడటం ఒకటే విధులలో భాగం కాదని, ప్రతి అంశాన్ని స్పృశించడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత విధులు నిర్వహణతోపాటు పాత రికార్డులు చదవడం ద్వారాను అపారమైన అవగాహన కలుగుతుందని అన్నారు. తీర్పులు ఇవ్వడం ఒక్కటే న్యాయ వ్యవస్థ ప్రక్రియ కాదని, ఆ తీర్పులో నిబద్ధత ఉండాలన్నారు. తీర్పు ఇవ్వడంలో న్యాయమూర్తి ప్రవర్తన అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. రాజ్యాంగం సూచించిన మార్గదర్శకాలలో శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థ నడవాలని, అది కేవలం న్యాయపరమైన డాక్యుమెంట్ మాత్రమే కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. ఇందులో జిల్లా న్యాయ వ్యవస్థకు సముచిత స్థానం ఉందని, ప్రతి వ్యక్తి మొదటగా జిల్లా న్యాయ వ్యవస్థ వద్దకు మాత్రమే వస్తారని అన్నారు. అనేక తీర్పులు పౌరుల నమ్మకం, విశ్వాసం చూరగొన్నాయని న్యాయమూర్తి చెప్పారు. కేసుల విచారణ చాలా దశల్లో జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల హక్కులు కాపాడాలని, సాంకేతికత ఎంత వచ్చినప్పటికీ న్యాయం అనేది మానవతా దృక్పథంపై ఆధారపడిందని అన్నారు. అత్యుత్తమ తీర్పులు (ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్) ఇవ్వడం ఒక్కటే పనితీరుకు నిదర్శనం కాదని, రోజువారి వ్యవహారాలను నిబద్ధతతో, పౌరుల నమ్మకం మేరకు పరిష్కరించడంలో ఉన్న సంతృప్తి గొప్పదని వివరించారు. ఇచ్చే తీర్పులు ప్రజలను ఆకర్షించక పోవచ్చుని, కానీ ఒక వ్యక్తికి గొప్ప ఉపశమనం కలిగించవచ్చని అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ న్యాయ మూర్తి ప్రశాంతత, నిగ్రహం, ఓపిక, స్థైర్యంతో వ్యవహరించాలని అప్పుడే నిజాయితీ, నిష్పక్షపాత తీర్పులు ఇవ్వగలరని అన్నారు. కొన్ని సమయాల్లో క్లిష్టతరమైన, అతివిశ్వాసంతో కూడిన సాక్ష్యాలు విచారణలో రావచ్చని తెలిపారు. తీర్పులు ఇవ్వడం అంటే వివాదాలను పరిష్కరించడం మాత్రమే కాదని.. న్యాయానికి ఒక మంచి రూపు ఇవ్వడమని అభిప్రాయపడ్డారు. మంచి తీర్పులు ఇచ్చుటకు ఏమి చేయాలో స్పష్టమైన ప్రణాళిక, అవగాహన ఉండాలని ఎటువంటి పరిస్థితుల్లోనే ఆధరాబాధరా తీర్పులు ఇవ్వరాదని చెప్పారు. కనిపించేవి, కనిపించని అనేక కారకాలు ఉండే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో కష్టమైన వైఖరితో ఉండాలని చెప్పారు. రాజ్యాంగం ప్రతి వ్యక్తి నిజ జీవితంలో ప్రతిరోజు చేపట్టాల్సిన అంశాలను పొందుపరచడం జరిగిందని వాటిని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అమలు చేసి వారి పాత్రలో కీలకం కావాలని అన్నారు. రాజ్యాంగం ప్రతిక్షణం మా ఒక మంచి మార్గదర్శిగా ఉండాలని, న్యాయమూర్తిగా ప్రమాణం స్వీకారం చేసే రోజున చేసిన ప్రమాణం గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. అన్నిటికంటే మనస్సాక్షి ఎంతో ముఖ్యమైనదని న్యాయమూర్తి మరియు రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ పాట్రన్ ఆఫ్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జిల్లా న్యాయవ్యవస్థ న్యాయవ్యవస్థలోకి ముఖ్యమైనదని అన్నారు. జీవించే హక్కు కలిగి ఉండడం అంటే వ్యక్తి జీవించడం ఒకటే కాదని, మంచి జీవనాన్ని గడిపే హక్కు కలిగి ఉండటం అని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ పనితీరులో ఏమాత్రం అశ్రద్ధ ఉన్న అధికరణ 14,15 ప్రకారం న్యాయాన్ని సక్రమంగా వెలువరించడం సాధ్యం కాదని అన్నారు. రాజీలేని న్యాయ వ్యవస్థను నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. రాజ్యాంగాన్ని సక్రమంగా పరిరక్షించుకోవడమే రాజ్యాంగానికి ఇచ్చిన విలువ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి మరియు జ్యుడిషియల్ అకాడమీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హారి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి వ్యక్తికి పౌర హక్కులు ఇచ్చిందన్నారు. వీటిని జిల్లా న్యాయ వ్యవస్థ పటిష్టంగా రక్షణ కల్పించాలన్నారు. మహిళలు, చిన్నారులు పై వచ్చే వివాదాలు చాలా మేరకు సున్నితమైనవని సరైన ప్రక్రియ ద్వారా పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలోనే స్పష్టమైన విధానాన్ని అవలంబించడం ద్వారా కేసుల పరిష్కారంలో రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు చేయవచ్చని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక, సౌభ్రాతృత్వం వంటి అంశాలను కల్పించిందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు, జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తం కుమార్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తులు, రాష్ట్రంలో వివిధ జిల్లాలో పనిచేస్తున్న న్యాయ అధికారులు పాల్గొన్నారు.



## నాకు పునర్జన్మ ఇచ్చారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాకు పునర్జన్మను ప్రసాదించి, అడుగడుగునా ధైర్యం, బలం అందిస్తూ నన్ను నడిపిస్తున్న నా ఇష్టదైవం కొండగట్టు అంజన్న స్వామి వారి సన్నిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం కల్పించినందుకు స్వామివారికి మనస్ఫూర్తిగా ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొండగట్టు దేవాలయ అభివృద్ధి కోసం ప్రతిపాదన చేయగానే ముందుకు వచ్చి నిధులు మంజూరు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానాల బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడుకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, అలాగే తిరుమల శ్రీవారి భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధుల ద్వారా కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యాలు కలగాలని, స్వామివారి కృపతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా, కొండగట్టు అంజన్న ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం రూ. 35.19 కోట్ల నిధులను మంజూరు చేసింది. భక్తుల సౌకర్యార్థం వంద గదుల ధర్మశాల, దీక్షామండపం నిర్మించనున్నారు.

## తిరుమల కొండలకు మరో మణిహారం



తిరుమలః కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల కొండలకు మరో మణిహారం చేరనుంది. భారత సాంప్రదాయ వైద్యానికి ప్రాణం పోసే ఔషధ మొక్కల సంరక్షణ లక్ష్యంగా తిరుమలలో టీటీడీ రూ.4.25 కోట్లతో దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అరుదైన, అంతరించిపోతున్న ఔషధ మొక్కలకు నిలయంగా ఉన్న శేషాచలం అడవులకు జీవనాడిగా దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఔషధ మొక్కలను సంరక్షిస్తూ, ప్రజలకు పరిచయం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ లక్ష్యాలకు దివ్య ఔషధ వనం తోడ్పడనుంది. దక్షిణ భారతదేశంలోనే ఈ తరహాలో రూపొందనున్న ఈ ఔషధ వనం భక్తులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. టీటీడీ ఏర్పాటు చేయనున్న దివ్య ఔషధ వనంలో దేహ చికిత్స వనం, సుగంధ వనం, ప్రసాద వనం, జీవరాశి వనం, పవిత్ర వనం, పూజా ద్రవ్య వనం, కల్పవృక్ష ధామం, ఔషధ కుండ్, మూలికా వనం, ఋతు వనం, విశిష్ట వృక్ష వనం, ఔషధ మొక్కలు వంటి 13 రకాల ప్రత్యేక థీమ్ ఆధారిత విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. తిరుమలలోని జీఎన్సీ టోల్ గేట్ కు సమీపంలో దిగువ, ఎగువ ఘాట్ రోడ్లకు మధ్యలో ఉన్న 3.90 ఎకరాల స్థలంలో ఈ దివ్య ఔషధ వనం అభివృద్ధి చేసేందుకు టీటీడీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. వచ్చే నెలలో పనులు ప్రారంభించి మొక్కలను పెంచి, భక్తుల సందర్శనకు వీలుగా పార్కింగ్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తిస్థాయిలో ఔషధ వనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. రూ.4.25 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు టీటీడీ ఆమోదం తెలిపింది

## మన్యం జిల్లాలో ఏనుగులు హల్ చల్



పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ఏనుగుల గుంపు మరోసారి బీభత్సం సృష్టించింది. గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో సంచరిస్తున్న గజరాజులు.. తాజాగా శివన్నపేట, మాదలంగి గ్రామాల్లోని పంట పొలాలపై విరుచుకుపడ్డాయి. దీంతో పంటలను తొక్కి ధ్వంసం చేయడంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. ఏడాది పొడవునా కష్టపడి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో ఏనుగుల దాడికి గురవ్వడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. 'పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు' అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని.. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఏనుగుల సంచారంపై సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్థులను అప్రమత్తం చేస్తూ.. పొలాల వైపు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. టపాసులు పేలుస్తూ, డప్పు వాయిద్యాల సహాయంతో ఏనుగులను అటవీ ప్రాంతంలోకి తరిమికొట్టేందుకు సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఏనుగులు గ్రామాల సమీపంలోనే తలదాచుకోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య గడుపుతున్నారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల నియామరం



అమరావతి : తెలుగు దేశం పార్టీ లోక్ సభ నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల జాబితాను విడుదల చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ జాబితాలను విడుదల చేసింది. 25 లోక్ సభ నియోజకవర్గాల(జిల్లా) టీడీపీ అధ్యక్షులతో పాటు ప్రధాన కార్యదర్శులను ఖరారు చేసింది. వివిధ సామాజిక సమీకరణాలు, సామర్థ్యం, సీని యారిటీ, విధేయత అంశాలను పరిగణనలోకి తీసుకుని సీఎం చంద్రబాబు పేర్ల ఖరారు చేశారు. జిల్లా అధ్యక్షుల్లో బీసీ వర్గానికి చెందిన వారు 8 మంది, మైనార్టీ ఒకరు, ఓసీ నుంచి 11 మంది, ఎస్సీ నుంచి నలుగురు, ఎస్టీ నుంచి ఒకరికి స్థానం దక్కింది.

పార్లమెంట్ స్థానం– అధ్యక్షులు–ప్రధాన కార్యదర్శి

1. అనకాపల్లి– బత్తుల తాతయ్య బాబు– లాలం కాశి నాయుడు
2. అరకు(ఎస్టీ)–మోజోరు తేజోవతి– దత్తి లక్ష్మణరావు
3. శ్రీకాకుళం– మోదవలస రమేష్– పీరికట్ల విఠల్ రావు
4. విశాఖపట్నం–చోడే వెంకట పట్టాభిరాం–లొడగల కృష్ణ
5. విజయనగరం–కిమిడి నాగార్జున–ప్రసాదుల వరప్రసాద్
6. అమలాపురం–గుత్తల సాయి–పాలం రాజు
7. ఏలూరు–బడేటి రాధాకృష్ణ–ముత్తారెడ్డి జగ్గవరపు
8. కాకినాడ–జ్యోతుల నవీన్–పెంకే శ్రీనివాస్ బాబా
9. నర్సాపురం–మంతెన రామరాజు–పితాని మోహన్ రావు
10. రాజమండ్రి–బొడ్డు వెంకట రమణ చౌదరి–కాసి నవీన్
11. బాపట్ల–సలగల రాజశేఖర్ బాబు–నక్కల రాఘవ
12. గుంటూరు–పిల్లి మాణిక్యరావు–పోతినేని శ్రీనివాసరావు
13. మచిలీపట్నం–వీరంకి గురుమూర్తి–గోవు సత్యనారాయణ
14. నర్సరావుపేట–షేక్ జానే సైదా–నల్లపాటి రామచంద్ర ప్రసాద్
15. విజయవాడ–గద్దె అనురాధ–చెన్నుబోయిన చిట్టిబాబు
16. చిత్తూరు–షణ్ముగ రెడ్డి–వై.సునీల్ కుమార్ చౌదరి
17. నెల్లూరు–బీద రవిచంద్ర–చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి
18. ఒంగోలు–ఉగ్ర నరసింహా రెడ్డి–కొఠారి నాగేశ్వరరావు
19. రాజంపేట–సుగవాసి ప్రసాద్ బాబు–పఠాన్ ఖాదర్ ఖాన్
20. తిరుపతి–పనబాక లక్ష్మి–డాలర్ దివాకర్ రెడ్డి
21. అనంతపురం–పూల నాగరాజు–జి.శ్రీధర్ చౌదరి
22. హిందూపూర్– ఎం.ఎస్. రాజు–హనుమప్ప
23. కడప–చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి–వై.ఎస్ జబీవుల్లా
24. కర్నూలు–గుడిశె కృష్ణమ్మ–పూల నాగరాజు యాదవ్
25. నంద్యాల–గౌరు చరితారెడ్డి–ఎన్.ఎం.డి. ఫిరోజ్

# కోరిన కాసులు ఇచ్చుకో- కోరినట్లు రాసుకో

- తిరుపతి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దళారులు
- అక్రమవసూళ్ళు చేస్తున్న సబ్ రిజిస్ట్రార్
- దళారుల అవతారమెత్తిన డాక్యు మెంట్ రైటర్‌లు
- రిమార్కులు పేరుతో రోజుకు 5 నుంచి 10 లక్షలు రైతుల నుంచి వసూళ్ళు
- సబ్‌రిజిస్ట్రార్లకు చిత్తూరు ,తిరుపతి,బెంగళూరు,హైదరాబాద్‌లో వందల కోట్లు విలువ చేసే బినామీ పేర్లుతో అక్రమ ఆస్తులు
- డబ్బులు ఇస్తే గ్రామ కంఠం డికెటి, దేవాదాయశాఖ భూములు రిజిస్ట్రేషన్
- కేంద్ర అవినీతి నిరోధక శాఖ, విజలన్స్ శాఖ కమిషనర్లుకు బాధితుల ఫిర్యాదు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, డిసెంబర్ 21 జిల్లా ప్రభుత్వ అధికారులు తిరుపతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో సబ్ రిజిస్ట్రార్ నుంచి మామూళ్లు ముట్టుకోవడం తో పర్యవేక్షణ కరువై నందున సబ్ రిజిస్ట్రార్ డ్యాక్ మెంట్ రైటర్లు ను దళారులు గా మార్చు కొని కమర్షియల్ పేరుతో లక్షలాది రూపాయలు కాసులు వసూళ్ళు చేస్తూ కోట్లాది రూపాయలు వీలు వచేసే అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంట్లు పలువురుభాదితులు ఆరోపిస్తున్నారు ,.తిరుపతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోడివిజనల్ సబ్ రిజిస్ట్రార్ గా లక్ష్మీ దేవి, తిరుపతి సబ్ రిజిస్ట్రార్ గా నీరజా లువిధులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ లు కలసి ప్రవేటు వ్యక్తులైన డ్యాక్ మెంట్ రైటర్లును దళారులుగా మార్చుకొని వారిద్వారాప్రతిరోజు లక్షలు రూపాయలు వ సూళ్ళు చేస్తున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, ఎలాంటి ప్రభుత్వం అదేశాలుగాని, ఉత్తర్యులు లేకుండానే అనదికారకంగా సబ్ రిజిస్ట్రార్ లు సుమారు 25 మంది ప్రవేటు వ్యక్తులైన డ్యాక్ మెంట్ రైటర్లు ను దళారులుగా అవతారం మెత్తించి వినియోగదారులు అవసరాలను,అమాయకత్వాన్ని, ఆసరాగా తీసుకొని ఒక్కొక్క వినియోగదారుని నుంచి భూమి, ప్లాట్లు, ఇల్లు లు మార్కెట్ విలువ ప్రకారం 50 వేలు నుంచి 3 లక్షలువరకు ఒకరోజుకు 5 నుంచి 10 లక్షలు రూపాయలువరకు ఆక్రమంగా వసూళ్ళు దళారులు ద్వారా నగదు రూపంలో సబ్ రిజిస్ట్రార్ చేతికి, ఫోన్ పే,గూగుల్ పే, ద్వారా అయితే దళారులు అవతారమెత్తిన డ్యాక్ మెంట్ రైటర్లు సబ్ రిజిస్ట్రార్ ల భర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు పేరుతో ఉన్న బ్యాంకు ఖాతాలోకి జమచేస్తున్నట్లు డ్యాక్ మెంట్ రైటర్ లు అయిన కొందరు దళారులు అనువాయితిగా మారడం బహిరంగ రహస్యమేనని చెప్పుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో 20నుంచి 30 సంవత్సరాలుగా స్థిరంగా మకాం వేసి దళారులు అవతారం మెత్తిన డ్యాక్ మెంట్ రైటర్లు పెత్తనం చలాయిస్తున్నారు . సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో కాసులిస్తే కానుంది ఏమిలేదని అడిగింది ఇస్తే కోరింది రాసుకోవచ్చని ప్రజలు వాపోతున్నారు. దళారులు ను సబ్ రిజిస్ట్రార్ లు దూరం పెట్టిన,వారు చెప్పిన చేసనంగా భావించకుండా పోయినా సబ్ రిజిస్ట్రార్ ల అవకతవకలు,అవినీతి, గుట్టు రట్టు చేస్తారని భయంతో దళారులు చెప్పిన మాటలు కు దేవుడు వరంగా భావించి సబ్ రిజిస్ట్రార్ లు అడ్డు చెప్పక పోవడం గమనార్హం. దీనిని ఆసరాగా తీసుకున్న దళారులు అవతారం మెత్తిన డ్యాక్ మెంట్ రైటర్లువిచ్చల విడిగా అక్రమ వసూళ్ళు చేస్తున్నా రాడాని కి అనుమానం లేదు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తోపాటు మరికొందరి సిబ్బందికి వాటాలు అందకుండాపోవడం చేత మనస్పర్ధలు ఉన్నట్లు తెలిసింది. సబ్ రిజిస్ట్రార్ లు భర్త లు,లేదా వారి కుటుంబ సభ్యులు బ్యాంకు ఖాతాలోకి ఫోన్ పే,గూగుల్ పే ద్వారా దళారులైన డ్యాక్ మెంట్ రైటర్లు ప్రతి రోజు ఎన్ని లక్షలు రూపాయలు జమ చేస్తున్నారు అనడానికి సబ్ రిజిస్ట్రార్ ల బ్యాంకు స్టేట్ మెంట్లు,అలాగే సబ్ రిజిస్ట్రార్ భర్తల బ్యాంకు స్టేట్ మెంట్లు ,సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు దళారులు అవతారమెత్తిన డ్యాక్ మెంట్ రైటర్లు లకు సంభందించిన బ్యాంకు ఖాతాలు లో ఆర్థిక లావాదేవీలు కనీసం 2 సంవత్సరం కాలం స్టేట్ మెంట్లు పరిలిస్తే మరిన్ని అవినీతి అవకతవకలు, ఎన్ని లక్షలు రూపాయలు అక్రమ సంపాదన చేశారు అనేది వెలుగు చూస్తుంది. డబ్బులు ఇస్తే చాలు గ్రామ కంఠాలు, అసైన్ మెంట్ భూములు, (డికేటి) దేవాదాయశాఖ భూములు సైతం రిజిస్టేషన్ చేయడం శోచనీయం. ఉదహరణకు తిరుపతి జిల్లా తిరుపతి అర్బన్ మండలం యశోద నగర్ లిటిల్ ఎం జల్ల్ హైస్కూల్ డోర్ నెంబరు 18-1-90/18ఏ నందు స్థిర నివాసం ఉన్న నీరిగట్టి కేశవయ్య కుమారుడు టి.రాజశేఖర్ ( 41) అనేవ్యక్తి (1)అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం మదనపల్లి టైవున్ సి టీ యం రోడ్డు నందు స్థిర నివాసం ఉన్న బి కె పల్లి శివాజీ బాబు భార్య తేనేపల్లి దేవి ప్రియా (46)అనే ఆమెకు( 2).తిరుపతి జిల్లా తిరుపతి అర్బన్ మండలం తిరుపతి టౌవున్ లిటిల్ ఎం జల్ల్ హైస్కూల్ డోర్ నెంబరు నందు స్థిర నివాసం ఉన్న లెట్ మునస్వామి కుమారుడు నీరిగట్టి కేశవయ్య ( 77) లకు తూర్పు- కాలువ, పడమర-రోడ్డు, ఉత్తరం-కాలువ, దక్షణం-యనమల కామక్షమ్మ ఇల్లు, ఈనాల్గు హద్దులు మధ్యగల సెటిల్ మెంట్ (1)తూర్పు-పడమర ఉత్తరం వైపు -73 1/4 కు 23. 866 మీటర్లు,(2). తూర్పు -పడమర దక్షణం వైపు - 75 3/4 అడుగులు,కు, 12.103 మీటర్లు, (3) ఉత్తరం-దక్షణం తూర్పు వైపు-31 అడుగులు కు 9.455 మీటర్లు, ఉత్తరం-దక్షణం తూర్పు వైపు-31 1/2 అడుగులు కు 9.607 మీటర్లు మొత్తం 2406.25 చదరపు అడుగులు లేక 26736 చదరపు గజాలు పూర మార్కెట్ విలువ ప్రకారం 76,84000 లక్షలు రూపాయలకు తిరుపతి తుడా ఆఫీసు కు ఎదురుగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో విధి నిర్వ హణలో ఉన్న లక్ష్మీ దేవి అనే డివిజనల్ సబ్ రిజిస్ట్రార్ వద్ద దళారి అవతారం మెత్తిన డ్యాక్ మెంట్ రైటర్ కె.ఈశ్వరయ్య ద్వారా 2025 డిసెంబరు 3 వతేది బుధవారం రిజిస్టేషన్ చేసుకున్నారు. డ్యాక్ మెంట్ నెంబరు 6190 /2025 అయితే మీది కమర్షియల్ కాబట్టి స్టాంప్ డ్యూటీ 4 శాతం చెల్లించాల్సిఉందని మీరు ఒక లక్ష రూపాయలు డివిజనల్ సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీ దేవి కి ఇస్తే 2 శాతం మాత్రమే స్టాంపు డ్యూటీ చెల్లిచే వేసులు బాటు కల్పిస్తామని స్టాంపు డ్యూటీ 1,80,000 వేలు రూపాయలు కట్టించున్నారు మేము అంత డబ్బులు ఇవ్వలేమని బ్రతిమాలిన 50 వేలు రూపాయలు నగదును చేతికి తీసుకొని డివిజనల్ సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీ దేవి భర్త అకౌంట్ కీ 30 వేలురూపాయలు, లక్ష్మీ దేవి చేతికి 20,వేలు రూపాయలు మొత్తం 50 3వతేది బుధవారం రాత్రి పంపడం జరిగింది. మీ డ్యాక్ మెంట్ లు స్టాన్ చేయాలిని డివిజనల్ సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీ దేవి చెప్పుతున్నారు. కాబట్టి మీరు 2025 డిసెంబరు 4 వతేది గురువారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి డ్యాక్ మెంట్లు తీసుకోండి అన్నారు. గురువారం ఉదయం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి డ్యాక్ మెంట్లు అడిగితే దళారి అయిన డ్యాక్ మెంట్ రైటర్ కె. ఈశ్వరయ్య మిగిలిన 50 వేలు రూపాయలు ఇస్తేనే డ్యాక్ మెంట్లును డివిజనల్ సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీ దేవి చేప్పిందని డిమాండ్ చేశాడు. మిగిలిన 50 వేలు రూపాయ లు ఇచ్చే స్థోమతి లేదని ఆడుకున్నందుకు డ్యాక్ మెంట్లు గొడవ పెట్టుకొని ఇచ్చాడు. మిగిలిన50 వేలు రూపాయలు ఇవ్వలేదని మనసులో పెట్టుకున్న డివిజనల్ సబ్ రిజిస్ట్రేర్ లక్ష్మీ దేవి ,దళారి అవతారం మెత్తిన డ్యాక్ మెంట్ రైటర్ కె .ఈశ్వరయ్య లు కలసి డ్యాక్ మెంట్ ప్రకారం హౌస్ టాక్స్ (1)నీరిగట్టి కేశవయ్య (,2) తేనేపల్లి దేవిప్రియా పేర్లు మీద ఇవ్వాల్సిఉంది. అయితే హౌస్ టాక్స్ ధ్రువీకరణ పత్రం లో తేనె పల్లి దేవి ప్రియా అనే ఒకే పేరుమీద తిరకాస్ పెట్టి ఇచ్చారు. ఇంటికి వెళ్లి డ్యాక్ మెంట్లు పరిశీలించగా హౌస్ టాక్స్ డ్యాక్ మెంట్లో నీరగట్టి కేశవయ్య, తేనేపల్లి దేవి ప్రియా వంటి రెండు పేర్లు లేకుండా తేనేపల్లి దేవి ప్రియా పేరు మాత్రం ఉన్నది గమనించి 20 25 డిసెంబరు 4 వతేది గురువారం సాయంత్రం డివిజనల్ సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీ దేవి, దళారి అయిన డ్యాక్ మెంట్ రైటర్ కె ఈశ్వరయ్య లనుఅడిగితే తిరుపతి మ్యూనిపాల్టీ కమీషనర్ కార్యాలయంలో ముటేషన్ చేస్తారని చెప్పారు. మునిసిపాల్టీ కమీషనర్ కార్యాలయం లో సంప్రదించగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోనే చేస్తారు అని చెప్పారు. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దళారి అవతారం మెత్తిన డ్యాక్ మెంట్ రైటర్ కె ఈశ్వరయ్య ను సంప్రదించగా హౌస్ టాక్స్ డ్యాక్ మెంట్లో రెండు పేర్లు నమోదు చేయాలంటే 50 వేలు రూపాయలు ఖర్చు అవుతుందని లేదంటే మీకు దిక్కున్న చోట చెప్పుకోమని డివిజనల్ సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీ దేవి చెప్పిందని డిమాండ్ చేసినట్లు భాదితులు తేనేపల్లి దేవి ప్రియా, నీరిగట్టి కేశవయ్య,టి.రాజశేఖర్ లు మేజర్ న్యూస్ తో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తిరుపతి రిజిస్ట్రార్ కార్యాలయంలో డివిజనల్ సబ్ రిజిస్ట్రార్, లక్ష్మీ దేవి,తిరుపతి సబ్ రిజిస్ట్రార్ నీరాజా లతోపాటు ,దళారులు అవతారం మెత్తిన డ్యాక్ మెంట్ రైటర్లు పై కొందరు బాధితులు కేంద్ర అవినీతి నిరోధక శాఖ,విజిలెన్స్ కమీషనర్లు తోపాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పి జి ఆర్ ఎస్ కు ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిసింది. భాదితులు ఫిర్యాదులు మేరకు దళారులు గామరిన డ్యాక్ మెంట్ రైటర్లు,తోపాటు అవినీతికి అధికార్లు పై ఎలాంటి చర్యలు తీసుకొంటారన్నది వేసి చూడాల్సిఉంది.

## ముందు తరాలకు ఎన్టీఆర్
# సిద్ధాంతాలను వివరించే పుస్తకం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దుబాయ్లో నిర్వహించిన తెలుగు వారి ఆత్మీయ సమావేశంలో టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు, రాజకీయ కార్యదర్శి టి.డి. జనార్దన్ మరియు విక్రమ్ పూల రూపొందించిన 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకంతో పాటు దాని ఆడియో ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీడీ జనార్ధన్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ అపూర్వమైన వ్యక్తిత్వాన్ని స్మరిస్తూ, 1984 నాటి కీలక రాజకీయ పరిణామాలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, పోరాట పటిమతో జీవితంలో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగాల్లో చేసిన కృషిని, ఆయన నెలకొల్పిన ఉన్నత ప్రమాణాలను ప్రస్తావించారు. ఆంధ్రదేశానికి ఎంతోమంది ముఖ్యమంత్రులు పాలించిన అందరికి గుర్తుండిపోయేది ఒక్క ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. తెలుగునాట రాజకీయాల్లో ఎన్టీఆర్ ముందు ఎన్టీఆర్ తర్వాత అన్నట్టుగా పాలనా సాగిందని చెప్పారు. ట్రెజరర్ రాజా రవి కిరణ్ కోడి, సోషల్ మీడియా ఇన్చార్జ్ హరి కల్లూరి, మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్ దారపనేని, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్ బాషా షేక్, సింగయ్య రామినేని, ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని తాము ఎన్టీఆర్ సిద్ధాంతాలను, భావజాలాన్ని ముందుతరానికి, తర్వాత తరానికి తెలియజెప్పాలని ఉద్దేశ్యంతో కమిటీ ఏర్పాటు చేసామని అందరి సహకార సమన్వయంతో ఎన్టీఆర్ పై పలు పుస్తకాలు వెలువరిస్తున్నామని ప్రత్యేకంగా అన్న ఎన్టీఆర్ యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశామని భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని, ఎన్టీఆర్ పేరుని అజరామరం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రవాసాంధ్ర వ్యాపారవేత్తలు పి.వి. రమణ మూర్తి, నల్లూరి శేషయ్య, రవి గుత్తా, శ్రీనివాసరావు నార్ల విజయవంతంగా నిర్వహించారు.అలాగే ఎన్ఆర్ఐ టీడీపీ యూఏఈ కార్యవర్గానికి చెందిన అధ్యక్షులు విశ్వేశ్వరరావు మోతుకూరి, ఉపాధ్యక్షులు నిరంజన్ కాచర్ల, ప్రధాన కార్యదర్శి వాసు పొడిపి రెడ్డి, ట్రెజరర్ రాజా రవి కిరణ్ కోడి, సోషల్ మీడియా ఇన్చార్జ్ హరి కల్లూరి, మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్ దారపనేని, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్ బాషా షేక్, సింగయ్య రామినేని, సురేంద్ర బెజవాడ, మధుసూధన్ కల్లూరి, మోహన్ మురళి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.


AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

# AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

**"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఓల్ఫ్ ఏప్రిల్ 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది.** అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23250000002071, బట్టు వెంకట సత్యనారాయణ, బట్టు రమాదేవి | 18-Jul-24 Rs. 14,50,798/- 17-జూలై-24 నాటికి పద్నాలుగు లక్షల యాభై వేల ఏడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, పెనమలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పెనమలూరు గ్రామంలో, ఆర్.ఎస్. నెం.7లో గల 67.2 చదరపు గజాల స్థలంలో ఉన్న ఆర్‌సిసి భవనం యొక్క స్థిరాస్తి, దీనికి తూర్పున: లంక వెంకట నాగేశ్వరరావు గారి ఆస్తి, పడమరన: బానావత్ సైదా గారి ఆస్తి, ఉత్తరాన: ఇతరుల ఆస్తి, దక్షిణాన: ఇతరుల ఆస్తి మరియు 4.0 అడుగుల వెడల్పు గల ఉమ్మడి పంచాయతీ రహదారి సరిహద్దులుగా ఉన్నాయి. | | |
| (Loan A/C No.) 23660000044086, తాటి గోపీకృష్ణ, తాటి ప్రసన్న లక్ష్మీ | 21-Jan-25 Rs. 4,89,736/- 16-జనవరి-25 నాటికి నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 110.8333 చ.గజాల స్థలంలో ఉన్న స్థిరాస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్, సర్వే నెం.637-2A, బేరింగ్ డోర్ నెం.1-118లో పరిటాల రెవెన్యూ గ్రామం, పరిటాల గ్రామపంచాయతీ ప్రాంతం, పరిటాల గ్రామపంచాయతీ ప్రాంతం, కంచికచర్ల మండలం 1డాల్ G పరిటాల గ్రామం. రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా బీయింగ్ . తూర్పు: మార్గం, పడమర: తాటి గణపతి ఆస్తి, ఉత్తరం: మసాలా వెంకటేశ్వరరావు ఆస్తి, దక్షిణం: పాదిలి మైసూర్ ఆస్తి | | |
| (Loan A/C No.) 23630000006079, మద్దల స్వాతి, మద్దలి వెంకటేశ్వర రావు, మద్దలి రాజమణి | 31-Jan-25 Rs. 9,63,490/- 16-జనవరి-25 నాటికి తొమ్మిది లక్షల అరవై మూడు వేల నాలుగు వందల తొంభై రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నందిగామ గ్రామం మరియు నందిగామ నగరం, నందిగామ మండలం, నందిగామ సబ్ రిజిస్ట్రార్, ఎన్.టి.ఆర్ జిల్లాలోని ఆర్.ఎస్.నెం.666/2లో ఉన్న, 82 చదరపు గజాల విస్తీర్ణంలో అవిభక్త మరియు నిర్దిష్టపరచని 1.4 షేర్, అనగా 20.5 చదరపు గజాలు లేదా 17.14 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, RCC పైకప్పుతో కూడిన గ్రౌండ్, 'L' మరియు 201 నంబర్ గల 2M అంతస్తుల నిర్మాణాలు మరియు ACC పైకప్పుతో కూడిన 3వ అంతస్తు నివాస భవనంతో పాటు, అన్ని సుఖభోగపు హక్కులతో కూడిన ఆస్తి, దీనికి సరిహద్దులు: డోర్ నెం- 11-64. తూర్పు: డ్రైనేజీ, పడమర: రోడ్డు, ఉత్తరం: చెగోని శ్రీనివాస రావు గారి ఆస్తి, దక్షిణం: డ్రైనేజీ. | | |
| (Loan A/C No.) 24250000005604, రొక్కం చిట్టి బాబు, రొక్కం ఇందిర కుమారి | 07-Mar-25 Rs. 12,61,151/- 16-జనవరి-25 నాటికి తొమ్మిది లక్షల అరవై మూడు వేల నాలుగు వందల తొంభై రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** దాతకు ఉన్న అన్ని సులభతర హక్కులతో పాటు, 60.0 చదరపు గజాలు లేదా 50.16 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న నివాస స్థలం మరియు దానిపై ఉన్న ఆర్‌సిసి పైకప్పు గల నివాస భవనం, తలుపులు, తలుపుల ఫ్రేమ్‌లు, కిటికీలు మరియు విద్యుత్ సరఫరా సర్వీస్ కనెక్షన్‌తో సహా, ఆర్.ఎస్. నెం. 293-1, డోర్ నెం. 1-36-149, అసెస్‌మెంట్ నెం. 1187004769, కొండపల్లి గ్రామం, కొండపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఎన్టీఆర్ జిల్లాలో ఈ క్రింది సరిహద్దులతో ఉంది: తూర్పు: ఉమ్మడి దారి, పడమర: వేముల గోవిందరాజులు గారి ఆస్తి, ఉత్తరం: దేరంగూల దుర్గా రావు గారి ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు. | | |
| (Loan A/C No.) 23660000866429, ఎర్రంశెట్టి యేడుకొండలు, ఎర్రంశెట్టి వెంకటరమణ | 08-Jul-25 Rs. 6,64,939/- 08-జూలై-25 నాటికి ఆరు లక్షల అరవై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం. 119, అసెస్‌మెంట్ నెం. 74, డోర్ నెం. 1-74 వద్ద ఉన్న, 118.5185 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమిపై నిర్మించిన ఆర్‌సిసి భవనంతో కూడిన స్థిరాస్తి మొత్తం, కునికినపాడు గ్రామం, కునికిపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, కంచికచర్ల మండలం, కంచికచర్ల సబ్ రిజిస్ట్రీ, ఎన్.టి.ఆర్ జిల్లాలో ఉంది. దీనికి సరిహద్దులు: తూర్పు: పర్వతబోయిన పార్వతి గారి ఆస్తి, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: యరమశెట్టి రామారావు గారి ఆస్తి. | | |
| (Loan A/C No.) 24660000383935 షేక్ మౌలాలి, షేక్ నాని బీ | 08-Jul-25 Rs. 5,61,717/- 08-జూలై-25 నాటికి ఐదు లక్షల అరవై ఒక్కవేల ఏడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 30.1127 చదరపు గజాల నివాస గృహ స్థలం, 176.0 చదరపు అడుగుల ఇల్లుతో కూడినది. సర్వే నెం. 667-1 డి నెం. 21-27 లో కాకాని నగర్ 02 మున్సిపల్ ఏరియా నందిగామ టౌన్ కాకాని నగర్ 02 గ్రామ సచివాలయం సబ్ రిజిస్ట్రీ కాకాని నగర్ 02 ఎన్.టి.ఆర్ జిల్లా తూర్పు సరిహద్దు: గోనెల సామ్రాజ్యం, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: ఎస్.కె. హుస్సేన్, దక్షిణం: రోడ్డు | | |
| (Loan A/C No.) 23660000472830, కొండూరు సతీష్ కుమార్, అరుకుట్ల స్రవంతి | 29-Apr-25 Rs. 4,63,043/- 25-ఏప్రియల్-25 నాటికి నాలుగు లక్షల అరవై మూడు వేల నలభై మూడు రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఎన్టీఆర్ జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రీ, చందర్లపాడు మండలం, తుర్లపాడు గ్రామం, తుర్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్ఎస్ నెం. 323, అసెస్మెంట్ నెం. 654, డోర్ నెం. 4-124 వద్ద ఉన్న, 205.7 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమిపై ఉన్న ఆర్‌సిసి భవనం యొక్క ఆస్తి. దీనికి తూర్పున: వెల్పుల అప్పారావు మరియు ఇతరుల ఆస్తి, పడమరన: పోపూరి వెంకమ్మ మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరాన: దారి, దక్షిణాన: తోట్ల శ్రీను ఆస్తి సరిహద్దులుగా ఉన్నాయి. | | |
| (Loan A/C No.) 23660001478812 & 24660001339303, కొల్లి పూర్ణ చంద్రరావు, కొల్లి నాగ మల్లేశ్వరి | 08-May-25 Rs. 10,66,194/- 08-మే-25 నాటికి పది లక్షల అరవై ఆరు వేల నూట తొంభై నాలుగు రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** వెలదికొత్తపాలెం గ్రామం వెలదికొత్తపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం చందరాలపాడు మండలం నందిగామ సబ్ రిజిస్ట్రీ, N TR జిల్లా, తూర్పు బి. పి. జిల్లా, నందిగామ జిల్లా, పశ్చిమాన పశ్చిమాన వెలదికొత్తపాలెం గ్రామంలో నెలకొని ఉ న్న R S నెం 5/1A అసిస్ట్ 465 బేరింగ్ డోర్ నెం 3-15లో 217.8 చదరపు గజాల స్థలంలో భవనం. వెంకట కోటయ్య , ఉత్తరం: కొల్ పుల్లారావు ఆస్తి, దక్షిణం: మద్దుకూరి వెంకటేశ్వర్లు ఆస్తి | | |
| (Loan A/C No.) 23660001383970, చావల రవి, చావల సత్తెమ్మ | 08-May-25 Rs. 5,88,100/- 08-మే-25 నాటికి ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల వంద రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 145.2 చదరపు గజాల స్థలంలో Rcc భవనం యొక్క ఆస్తి, R.S నెం. 367/2లో, అసిస్ట్ నెం.45, బేరింగ్ డోర్ నెం.1-45 కొడవటికల్లు గ్రామం, కొడవటికల్లు గ్రామ పంచాయతీ ప్రాంతం, చందర్లప్హ మండలం, నందిగామ జిల్లా, చందర్లప్హ మండలం, నందిగామ సబ్. తూర్పు: చవల శ్రీనివాసరావు ఆస్తి, పశ్చిమం: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్, ఉత్తరం: M.P.U.P స్కూల్ ఆస్తి, దక్షిణం: చవల యేసుపాదం ఆస్తి | | |
| (Loan A/C No.) 23660002291175, జలసూత్రం రమణ, జలసూత్రం వెంకటేశ్వరరావు | 28-May-25 Rs. 10,45,393/- 27-మే-25 నాటికి పది లక్షల నలభై ఐదు వేల మూడు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 145-2 చ.కి. R S నెం. 201/3Aలోని గజాలు డోర్ నెం. 4-174A వద్ద ఉన్నాయి, వీరపనేని గూడెం గ్రామం వీరపనేని గూడెం పంచాయతీ గన్నవరం మండలం గన్నవరం సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా కింది తూర్పు: రోడ్డు, పశ్చిమం: గార్లపాటి సుబ్బయ్య ఆస్తి, ఉత్తరం: కొంత విస్తీర్ణంలో ఉన్న గార్లపాటి సుబ్బయ్య ఆస్తి, ఉత్తరం: కొంత విస్తీర్ణంలో ప్రభాకర రావు. యడవల్లి శ్రీనివాసరావు | | |
| (Loan A/C No.) 23660002290577, గుర్రం కృష్ణ,గుర్రం ధన లక్ష్మీ | 28-Nov-24 Rs. 6,62,086/- 13-నవంబర్-24 నాటికి ఆరు లక్షల అరవై రెండు వేల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 193-6 చ.కి. వీరపనేని గూడెం గ్రామం వీరపనేని గూడెం పంచాయతీ గన్నవరం మానడల్ గన్నవరం సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా కింది సరిహద్దులలో డోర్ నంబర్ 5-186 వద్ద ఉన్న R. S. నెం. 201/3Aలోని గజాలు. ఎగువ సరిహద్దుల లోపల మరియు 193-6 చదరపు గజాలు అన్ని సౌలభ్యం హక్కులతో యార్డ్‌లు. తూర్పు: మెట్లపల్లి దుర్గ ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: గండికోట రాధా రుక్మిణి ఆస్తి, దక్షిణం: ముద్రబోయిన వర లక్ష్మి ఆస్తి | | |
| (Loan A/C No.) 23660001479690, నూర్‌భాషా రంజాన్ బీ, నూర్‌భాషా అమీర్ వలి భాషా | 11-Jun-25 Rs. 5,01,399/- 04-జూన్-25 నాటికి ఐదు లక్షల ఒక వెయ్యి మూడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కృష్ణా జిల్లా, నూజివీడు ఎస్.ఆర్.ఓ, మునసూరు మండలం, గుల్లాపూడి గ్రామం మరియు పంచాయతీ, డోర్ నెం 5-23 వద్ద గల ఆర్ఎస్ నెం 304-2లో ఉన్న 222.2222 చదరపు గజాల విస్తీర్ణం, అన్ని సులభతర హక్కులతో సహా, ఈ క్రింది సరిహద్దుల లోపల: తూర్పు: పొలం, పడమర: రోడ్డు, ఉత్తరం: షరీఫ్, దక్షిణం: రోడ్డు. | | |
| (Loan A/C No.) 23660000672603, గుడ్డిటి ఇందిర బాబు, గుడ్డిటి సుమ | 08-Jul-25 Rs. 5,61,869/- 08-జూలై-25 నాటికి ఐదు లక్షల అరవై ఒక్క వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** రూ. 78/5Aలో 242.0 చదరపు గజాల విస్తీర్ణం ముక్కోల్లుపాడు గ్రామం ముక్కోల్లుపాడు పంచాయతీ నూజివీడు మండలం నూజివీడు సబ్ రిజిస్ట్రీ ఏలూరు జిల్లాపై కింది సరిహద్దుల్లో కింది సరిహద్దుల్లో ఉంది. 242.0 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని సౌలభ్యం హక్కులు తూర్పు: డొంక రోడ్డు, పశ్చిమం: డొంక భూమి పర్వతనేని నాగేశ్వరరావుకు చెందుతుంది, ఉత్తరం: గుడ్డేటి బాబూరావు స్థలం, దక్షిణం: గుడ్డేటి ముత్తయ్య స్థలం | | |
| (Loan A/C No.) 24660001451041, గుర్రం నాంచారయ్య, గుర్రం వెంకటమ్మ | 08-Jul-25 Rs. 6,22,127/- 08-జూలై-25 నాటికి ఆరు లక్షల ఇరవై రెండు వేల నూట ఇరవై ఏడు రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 242-0 చ.క. డోర్ నెం. 4-163 వీరపనేనిగూడెం గ్రామం వీరపనిగూడెం పంచాయతీ గన్నవరం మండలం గన్నవరం సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా మరియు సరిహద్దులో ఉన్న R S నెం. 190/1లో యార్డ్స్ Acc షీట్ ఇల్లు. తూర్పు: 3-0 చ. గజాల వెడల్పు జాయింట్ పాసేజ్, వెస్ట్: 3-0 చ. గజాల వెడల్పు ఉమ్మడి మార్గం, ఉత్తరం: గుర్రం కొండలు ఆస్తి, దక్షిణం: తాటిపర్తి నాగరాజు ఆస్తి | | |
| (Loan A/C No.) 23660001291953, జలసూత్రం రామాంజనేయులు, జలసూత్రం ధన లక్ష్మీ | 11-Jun-25 Rs. 6,76,938/- 08-జూలై-25 నాటికి ఆరు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R.S.No.201/3Aలో 242-0 చదరపు గజాల విస్తీర్ణంలో ఆస్తి లేదు, డోర్ నెం.6-5, వీరపనేని గూడెం గ్రామం, వీరపనేని గూడెం పంచాయతీ, గన్నవరం మండలం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, తూర్పు: పంచాయితీ రోడ్డు, పడమర: సొంటి నారాయణ ఆస్తి, ఉత్తరం: గండికోట నాగేశ్వరరావు ఆస్తి కొంత విస్తీర్ణం మరియు రాణిమేకల వేరుల్ల ఆస్తి కొంత, దక్షిణం: మెట్లపల్లి పోతురాజు ఆస్తి | | |
| (Loan A/C No.) 23660000420449, గుట్టి లక్ష్మీ, గుట్టి గణేష్ | 11-Jun-25 Rs. 6,66,731/- 04-జూన్-25 నాటికి ఆరు లక్షల అరవై ఆరు వేల ఏడు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఏలూరు జిల్లా, నూజివీడు ఎస్.ఆర్.ఓ, ముసునూరు మండలం, కత్రేనిపాడు పంచాయతీ, కత్రేనిపాడు గ్రామం, డోర్ నెం. 8-61లో ఉన్న అర్.ఎస్. నెం. 263లో గల 145.2 చదరపు గజాల విస్తీర్ణం, ఈ క్రింది సరిహద్దులతో, పైన పేర్కొన్న సరిహద్దులు మరియు 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని సులభతర హక్కులతో సహా: తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: ఆచి వెంకటేశ్వరరావు గారి ఇంటి స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: గండికోట శ్రీను గారి ఇంటి స్థలం. | | |
| (Loan A/C No.) 24660000504690, పల్లగాని సుబ్బారావు, పల్లగాని నాగేశ్వరమ్మ | 01-Jul-25 Rs. 7,32,836/- 25-జూన్-25 నాటికి ఏడు లక్షల ముప్పై రెండు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** అర్.ఎస్. నెం. 105-3A లో ఉన్న, 181.5 చదరపు గజాల విస్తీర్ణంలో గల స్థిరాస్తి మరియు దానిపై ఉన్న ఆర్‌సిసి డాబా భవనం యొక్క పూర్తి భాగం. ఇది డోర్ నెం. 7-191, అగిరిపల్లి గ్రామం, అమ్మవారి గూడెం పంచాయతీ, అగిరిపల్లి మండలం, నుజ్విడ్ సబ్-రిజిస్ట్రీ, ఏలూరు జిల్లాలో ఈ క్రింది సరిహద్దుల లోపల ఉంది: తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: పల్లాగని వెంకటేశ్వరరావు గారి స్థలం, ఉత్తరం: ఇల్లు, పల్లాగని వెంకటేశ్వరరావు గారి స్థలం, దక్షిణం: రోడ్డు | | |
| (Loan A/C No.) 23660000472910, గొల్ల గోపి, గొల్ల నాగార్జున, గొల్ల ఆదిలక్ష్మీ | 04-Apr-25 Rs. 7,60,702/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల అరవై వేల ఏడు వందల రెండు రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆర్.ఎస్. నెం. 89/4లో 193-5-0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి యొక్క పూర్తి భాగం, ఈ క్రింది సరిహద్దుల లోపల మరియు పైన పేర్కొన్న సరిహద్దులు మరియు 193-5-0 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: గొల్ల పద్మారావు గారి భూమి, పడమర: రహదారి, ఉత్తరం: రహదారి, దక్షిణం: రహదారి. | | |
| (Loan A/C No.) 23660001418116, బనావతు కుమార్ నాయక్, బనావతు లోకమ్మ, బనావతు సూర్యనాయక్ | 08-Jul-25 Rs. 10,25,868/- 08-జూలై-25 నాటికి పది లక్షల ఇరవై ఐదు వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 18-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** డోర్ నెం 6-16లో వీరపనేనిగూడెం గన్నవరం మండలం గన్నవరం సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా తూర్పు: ప్రభుత్వ భూమి, పశ్చిమం: Cc రోడ్, ఉత్తరం: దేశావతు మౌల్య నాయక్ ఆస్తి: దక్షిణం: డోర్ నెం. 6-16 వద్ద ఆర్ఎస్ నెం. 192-5లో 145.0556 చదరపు గజాల విస్తీర్ణం. | | |
| (Loan A/C No.) 23660002406812, ఇబిచర్ల పున్నయ్య, ఇబిచర్ల వెంకట లక్ష్మీ | 29-Mar-25 Rs. 10,61,590/- 26-మార్చి-25 నాటికి పది లక్షల అరవై ఒక్క వేల ఐదువందల తొంభై రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఏలూరు జిల్లా జగారెడ్డిగూడెం మండలం, జగారెడ్డిగూడెం సిబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో, అక్కంపేట గ్రామం, & పంచాయతీ, R.S. No.83 Rcc బిల్డింగ్ డోర్ నెం.2-34తో 165 చదరపు గజాల స్థలం, సరిహద్దుల లోపల R.C.C బిల్డింగ్ బేరింగ్ డోర్ నెం.2-34, అసెస్‌మెంట్ నెం.133 పాసేజ్ వే, డ్రినేంజ్ వే మరియు అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో 165 చదరపు గజాల స్థలం. తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: బండారి గంగరాజు భూమి, ఉత్తరం: గొల్లమొద్దుల శ్రీనివాసరావు ఇల్లు మరియు స్థలం, దక్షిణం: బండారి గంగరాజు భూమి | | |
| (Loan A/C No.) 24630000004231, పోకల సుబ్బారావు, పోకల వెంకటేశ్వరరావు, పోకల నాగమణి | 28-Nov-24 Rs. 8,54,550/- 13-నవంబర్-24 నాటికి ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఏలూరు జిల్లా, టి. నరసాపురం మండలం, చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని బండివారిగూడెం గ్రామం మరియు పంచాయతీ, సర్వే నెం. 439లో గల 121 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న డి. నెం. 3-4 గల ఆర్‌సిసి భవనం, దిగువ సరిహద్దులతో కూడినది. పైన పేర్కొన్న సరిహద్దులతో 121 చదరపు గజాల స్థలం మరియు డి. నెం. 3-4 గల ఆర్‌సిసి భవనం, అసెస్‌మెంట్ నెం. 217, దారి మార్గం, మురుగునీటి మార్గం మరియు అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో సహా. తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: దయ్యాల యేసురత్నం గారి ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: నల్లకూసల లక్ష్మి గారి ఇల్లు మరియు స్థలం, దక్షిణం: పిల్లి నాగమణి గారి ఇల్లు మరియు స్థలం. | | |
| (Loan A/C No.) 23630000026551, దమ్మిశెట్టి కృష్ణ, దమ్మిశెట్టి సైదమ్మ | 28-May-25 Rs. 8,94,885/- 27-మార్చి-24 నాటికి ఎనిమిది లక్షల తొంభై నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని శ్రీనివాసపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 138/2లో గల 150 చదరపు గజాల స్థలం, దానిలో నిర్మాణంలో ఉన్న ఆర్.సి.సి భవనం, డోర్ నెం. 3-69. పైన పేర్కొన్న సరిహద్దులలో ఉన్న 150 చదరపు గజాల స్థలం, దానిలో నిర్మాణంలో ఉన్న ఆర్.సి.సి భవనం, డోర్ నెం. 3-69, అసెస్‌మెంట్ నెం. 364, దారి హక్కు, మురుగునీటి పారుదల హక్కు మరియు అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో సహా. తూర్పు: రోడ్డు, పడమర: మాముడూరు బుల్లస్వామి స్థలం, ఉత్తరం: దమ్మిశెల్లి వెంకటేష్ స్థలం, దక్షిణం: మాముడూరు బుల్లస్వామి స్థలం. | | |
| (Loan A/C No.) 23250000023161, వనమల శ్రీను, వనమల స్వాతి, వనమల రామకృష్ణా రావు | 07-Mar-25 Rs. 16,88,073/- 24-ఫిబ్రవరి-25 నాటికి పదహారు లక్షల ఎనభై ఎనిమిది వేల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే | 17-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** షెడ్యూల్ 1బి ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ, జంగారెడ్డిగూడెం టౌన్, సర్వే నెం 90లో 725 చదరపు అడుగుల స్థలంలో 1/20వ అవిభక్త వాటా అయిన 35 చదరపు గజాల స్థలం. షెడ్యూల్ 2) గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్ నెం 4, 720 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, డోర్ నెం 19-2-117, అసెస్‌మెంట్ నెం గల దేవి నిలయంలో, సర్వే నెం 90లో ఉన్న 725 చదరపు అడుగుల స్థలంలో 35 చదరపు గజాల అవిభక్త భూ వాటాతో సహా, జగదిరెడ్డిగూడెం టౌన్, జగదిరెడ్డిగూడెం మున్సిపాలిటీ, జగదిరెడ్డిగూడెం మండలం, జగదిరెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు పైన పేర్కొన్న సరిహద్దులలో, దారి మార్గం, మురుగునీటి మార్గం మరియు అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో సహా ఉన్న ఆస్తి. తూర్పు: 1) 87 అడుగుల పంచాయతీ రోడ్డు 7 గజాల వెడల్పు 2) పంచాయతీ రోడ్డు, పడమర: 1) 87 అడుగుల పంచాయతీ రోడ్డు 7 గజాల వెడల్పు 2) మెట్ల మార్గం మరియు ఫ్లాట్ నెం 1, ఉత్తరం: 1) 75 అడుగుల పంచాయతీ రోడ్డు 7 గజాల వెడల్పు 2) ఫ్లాట్ నెం 5, దక్షిణం: 1) 75 అడుగుల దొడ్డి రాము స్థలం 2) దొడ్డి రాము స్థలం. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు." ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 20/12/2025
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి,AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 22 డిసెంబర్ 2025

suryaeditpage@gmail.com

# గోపికల దగ్గరకి ఉద్ధవుడిని పంపిన శ్రీకృష్ణుడు





వనం జ్వాలా నరసింహారావు

80081 37012

కంII చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

## శ్రీ మహాభాగవత కథ-65

కంసుడిని వధించిన అనంతరం, ఆయనతో పాటు చనిపోయినవారికి ఉత్తర క్రియజరిపించిన తరువాత, కృష్ణుడు, చెరనుండి విడిపించిన తల్లిదండ్రుదేవకీవసుదేవులకు నమస్కారం చేశాడు. దేవకీవసుదేవుకొడుకులను చూసి వారు సాక్షాత్తూ భగవంతుఅని అంతా సంశయిస్తున్నారని అన్నారు. అప్పుడు కృష్ణుడు తన మాయతో వారికి కలిగిన తత్త్వజ్ఞానాన్ని పోగొట్టాడు. తల్లిదండ్రులైన వారిద్దరూ కొడుకుల బాల్యాన్ని చూడలేదని, గారాబంగా పెంచే అదృష్టాన్ని పొందలేదని, అలాగే వారి లాలనను పొందే అదృష్టం తమకు కూడా లభించలేదని కృష్ణుడు వారితో అన్నాడు. ఇన్ని రోజువారిని చెరనుండి విడిపించలేక పోయినందుకు మన్నించమని అడిగాడు. ఆ తరువాత తాతగారైన ఉగ్రసేనుడిని పలకరించి, కొడుకు మరణానికి దుఃఖిస్తున్న అతడిని ఓదార్చి, మథురా నగరానికి రాజును చేశాడు.

కంసుడికి భయపడి అన్య దేశాలకు వలసపోయిన వారందరినీ రప్పించాడు. మథురలో వున్న బంధువులందరికీ సుఖాన్ని కలగచేసి వ్రేపల్లెకు వస్తామని తనను పెంచిన తండ్రైన నందుడికి చెప్పాడు. అలా చెప్పి నందాదులను వ్రేపల్లెకు సాగనంపాడు. అనంతరం వసుదేవుడు తన కొడుకులకు గర్గుడు మొదలైన బ్రాహ్మణులతో శాస్త్రప్రకారం ఉపనయనాన్ని చేయించాడు. దాంతో వారు ద్విజరాజత్వాన్ని పొందారు. ఆతరువాత వారిద్దరూ బ్రహ్మచారులై ఆచార్యుడిని అన్వేషిస్తూ బయల్దేరారు. కాశీ పట్టణానికి చేరుకున్నారు. అక్కడ నివసిస్తున్న సాందీపుడు అనే విద్వాంసుడిని గురువుగా చేసుకున్నారు. ఆయన దగ్గర నాగు వేదా, ఆరు వేదాంగా, ధనుర్విద్య, సిద్ధాంత విషయమైన గ్రంథా, మన్వాది శాస్త్రా, నీతి శాస్త్రం, తర్క శాస్త్రం, రాజనీతి మొదలైన సకల విద్యఅభ్యసించారు. అరవైనాగు రోజుల్లో అరవైనాగు విద్యలను నేర్చుకున్నారు.

విద్యాభ్యాసం పూర్తైన తరువాత గురుదక్షిణగా, సముద్ర స్నానం చేస్తూ నీట మునిగిన, తన కుమారుడిని తెచ్చి ఇవ్వమని అడిగాడు సాందీపుడు. వెంటనే వారు సముద్ర సమీపానికి పోయి నీట మునిగిన గురువుగారి కుమారుడిని ఇవ్వమని సముద్రుడిని శాసించారు. బాడు స్నానం చేస్తున్నప్పుడు పంచజనుడు అనే రాక్షసుడు మింగాడని చెప్పాడు సముద్రుడు. వెంటనే సముద్రంలో ప్రవేశించి పంచజనుడి పొట్ట చీల్చాడు కృష్ణుడు. అయినా ఆ బాడు కనపడలేదు. ఆ రాక్షసుడి దేహంలో పుట్టిన పాంచజన్యం అనే శంఖాన్ని తీసుకున్నాడు. అక్కడి నుండి రథం ఎక్కి బలరాముడితో కలిసి యముడి పట్టణానికి పోయాడు. వచ్చినవాడు సాక్షాత్తు శ్రీమహావిష్ణువే అని గ్రహించిన యముడు కృష్ణుడు కోరినట్లే గురుపుత్రుడిని ఆయనకు అప్పగించాడు. ఇచ్చిన మాట ప్రకారం గురుపుత్రుడిని ఆయన తండ్రి సాందీపుడికి గురుదక్షింగా అప్పచెప్పారు. ఆ తరువాత ఆయన దగ్గర సెలవు తీసుకుని మథురకు వచ్చారు బలరామకృష్ణు.

ఒకనాడు కృష్ణుడికి గోపికగుర్తుకు వచ్చారు. బృహస్పతిని పోలిన ఉద్ధవుడిని పిలిచి వ్రేపల్లెకు వెళ్లమన్నాడు. తన ఎడబాటు వల్ల దుఃఖిస్తున్న గోపికలను పలకరించి, తాను వారిని విడవనని, త్వరలోనే బృందావనం వస్తానని తన సందేశంగా వాళ్లకు చెప్పమన్నాడు. సూర్యాస్తమయ సమయానికల్లా ఉద్ధవుడు వ్రేపల్లె చేరి నందుడిని కలిశాడు. అతడినే కృష్ణుడిగా భావించిన నందుడు కుశల ప్రశ్నవేశాడు. మథురలో వున్న వారందరి క్షేమ సమాచారం అడిగాడు. కృష్ణుడు ఎప్పుడొస్తాడని అడిగాడు. యశోదాదేవి కూడా కృష్ణుడి గురించి అడిగి కళ్లనీళ్లు పెట్టుకుంది. త్వరలోనో వస్తాడు కృష్ణుడని చెప్పాడు ఉద్ధవుడు.

ఆ రాత్రి హరి మహిమచెప్పుకుంటూ గడిపారు. మర్నాడు నిద్ర లేచి, ఉద్ధవుడు అనుష్టానాది కార్యక్రమాపూర్తి చేసుకుని ఒక ఏకాంత ప్రదేశంలో వున్నప్పుడు, గోపికలక్కడికి వచ్చారు. వారంతా ఉద్ధవుడిని చూసి, కృష్ణుడిలాగానే ప్రకాశిస్తున్నాడని అనుకున్నారు. తమ క్షేమ సమాచారం కనుక్కునేందుకు కృష్ణుడు ఆయన్ను పంపారని తెుకుని సంతోషించారు. వచ్చిన వారిలో ఒక గోపిక కృష్ణ చరణ ధ్యానంలో పరవశురాలయింది. ఆమె ఒక తుమ్మెదను చూసింది అక్కడ. దాన్ని, కృష్ణుడు పంపిన దూతగా కల్పించుకుని, ఉద్ధవుడికి అన్యాపదేశంగా తెలిసేట్లుగా ఆ గోపిక కృష్ణుడి లీలావతారాలను గురించి మాట్లాడ సాగింది. ఆమెతో పాటు అంతా గొంతు కలిపి భ్రమర గీతాపాడారు, మాట్లాడారు. వారిని చూసి, వారి మాటవిని, ఉద్ధవుడు, ప్రియమైన మాటలతో వారిని ఊరడించాడు. కృష్ణుడు గోపికలకు చెప్పమని చెప్పిన మాటలన్నీ చెప్పాడు.

కృష్ణుడి మాటగా, 'మీరు చేసే నిరంతర ధ్యానం వల్ల నేను మీలోనే వున్నాను. మీరు ఎప్పుడూ నన్ను తలుస్తూ వుండాలనే కోరిక వల్ల నేను ఈ విధంగా మీకు దూరంగా వున్నాను. కాబట్టి మీరు ఎడతెగని ధ్యానం ద్వారా నన్ను పొందగలరు' అని ఉద్ధవుడు చెప్పాడు. గోపికకృష్ణుడిని గురించి పరిపరి విధాగా అడిగారు. తాము పడే అవస్థను తమ ప్రాణ నాయకుడైన కృష్ణుడికి చెప్పమని ఉద్ధవుడిని ప్రార్థించారు. ఆయన రావడం ఆలశ్యం చేస్తే శ్రీకృష్ణుడిని ఎడబాసిన తమ దేహాభూమ్మీద నిలవవవి చెప్పమన్నారు. అసశ్రీకృష్ణుడు ఎప్పటికైనా వ్రేపల్లెకు వస్తాడా అన్న సందేహం కూడా వెలిబుచ్చారు.

ఆ తరువాత కృష్ణుడు చెప్పి పంపిన మరి కొన్ని మాటఉద్ధవుడు చెప్పగా, గోపికల మనస్సుకుదుట పడ్డాయి. ఆయన్ను పూజించారు. ఇలా కృష్ణ లీలా వర్ణనచేస్తూ వ్రేపల్లెలో మరికొన్ని నెలవుండి, నందాదుల దగ్గర సెలవు తీసుకుని మథురకు బయల్దేరాడు ఉద్ధవుడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## ప్రపంచం అంతా నిద్రలో



ప్రొద్దు వాలిపోతోంది
భానుడు తన ప్రతాపం చాలించి
పడమటి కొండలో క్రుంగిపోతున్నాడు
పక్షులు గూళ్ళు చేరుకుంటున్నాయి
ఆకాశం తన రంగు మార్చుకుంటోంది
చిరు చీకట్లు అలుముకున్నాయి
నెమ్మదిగా చిక్కటి చీకటి అలుముకుంటోంది
భూమి నిద్రలోకి జారుకుంది
ఆకాశం కూడా నిద్రలోకి జారుకుంది
ప్రపంచం అంతా నిద్రలో కూరుకుంది
ప్రయాణం కొనసాగుతూనే ఉంది
ప్రతి మలుపు
ప్రతి మజిలీ
నిద్రపోతోంది
ఇల్లు పరివారం ఉన్నవారు
నిశ్చింతగా నిద్రపోతున్నారు
ఇల్లు వాకిలి లేని ఒంటరిగాళ్లు
దారి దిక్కులేక గాలితోపాటుగా
ప్రయాణం చేస్తూనే ఉన్నారు
మౌనవ్రతం దాల్చకు
ఏదో ఒక కథ చెపుతూఉండు
సమయం అనే రథం కదలాలి కదా
ప్రయాణం ఒకచోట ప్రారంభం
అంతం ఎక్కడో తెలియదు
అంతరంగం నిండా దిగులు మేఘాలు
ప్రేమలో మునిగి తేలిన క్షణాలు
ఎటో దొర్లిపోయాయి
మనం ఓటమి పాలయ్యాము
మనపై ప్రపంచం గెలిచింది
ఇక కనుచూపు మేరలో
కేవలం అంధకారం నెలకొంది

**అరుణ డేనియల్**
**9000606889**

## చలనం



ఒక్క రాత్రి విశ్రమిస్తేనే
కళ్ళలో పుసి పళ్ళపై పాచి
ఎంచక్కా పేరుకుంటాయి
కదలక పడియున్న బండరాయిపై
నాచు మొలుస్తుంది
వ్యాయామం లేని కాయంలో
కొవ్వు చేరుకుంటుంది
మెదడుకు మేత లేకుంటే
అది కాస్తా మొద్దుబారుతుంది
గుండె ప్రతి క్షణం కొట్టుకోకుంటే
ఊపిరి ఆగిపోతుంది
అవని చలించడం ఆగితే
మనిషి మనుగడే ఆఖరు
చలనమే చైతన్యానికి మూలం
కదలిక నిత్య జీవన మార్గం!

**పెరికల యేసుదాసు 9490249099**

## మహిలాభ్యుదయం

మాకిచ్చిన జన్మకు జన్మ జన్మల రుణం
సరిపోదు
నీ ఉన్నతికి కోటి దండాల హారం సరికాదు
నీ సహనానికి కొండంత ప్రేమ సరితూగదు
నీ మమకారానికి మాటల ప్రశంస తక్కువే
ఓ స్త్రీ నీదే కదా ఈ జన్మ సాఫల్యత
నీదే కదా ఈ ఎదుగుదలకు యోగ్యత
సంద్రమంత కష్టం అలలై ఎగిరి పడుతున్నా
వెనకడుగు వేయని ధీరత్వమే నీ ఆశయం
బతుకు దారి ఒడిదుడుకుల గమ్యం కోసం
బాటసారిగా సాగుతూనే పయనించావు
పుట్టినింటి ఆహ్లాదాన్ని దూరం చేసుకుంటూనే
మెట్టినంట బాధ్యతలో మునిగితేలినావు
బొమ్మ బొరుసులాంటి నీ జీవన గమనంలో
ముళ్ళకంపలనైనా అవలీలగా దాటుతున్నావు
సుఖ దుఃఖాలను చెరొక పిడికిల్లో బంధిస్తూ
సమపాళ్ళుగా జీవితాన్ని నెట్టుకొస్తున్నావు
బేధ భావాలు పడగలై బుసలు కొడుతున్నా
తూకంగా మనుగడ సాగిస్తూ నడుస్తున్నావు
ఉరిమే కామపు మబ్బుల ఉప్పెన మధ్యలో
మెరుపు రేఖవై ధైర్యంగా మనగలుగుతున్నావు
కోరల్లాంటి కనుచూపుల మధ్య నుంచి
తప్పుకుంటూ కాలానికి ఎదురేగుతున్నావు
వంటింటి మధ్యలో యంత్రంలా కదులుతూనే
కడుపు నింపే మాతగా మా దైవమై నిలిచావు
నవమాసాలు మోసే మాతృమూర్తిగా
జన్మనిచ్చిన బ్రహ్మ స్వరూపమై నిలిచావు
కార్యేషు దాసిగా కర్ణేషు మంత్రిగా
భోజ్యేషుమాతగా నట్టింట నడయాడుతూనే
మహాలక్ష్మిగా కొలువున్న దేవతవైనావు
ఓ స్త్రీ నీవు లేని ఈ జన్మ సాఫల్యత కాదు
మాత

**నరెద్దుల రాజారెడ్డి**
**9666016636**

## పుస్తకాల తోటలో (69)

**డా: అమ్మిన @ 77298 83223**



తెలుగు నేల నలు దిశలా బాల సాహిత్య వికాసం దినదిన ప్రవర్ధమానమై వ్యాపిస్తుంది అనడానికి చక్కని ఉదాహరణ రాయలసీమ ప్రాంతానికి చెందిన చాగలమర్రి మండలం పెద్ద బోధనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన కథా సంకలనం "నీతి పరిమళ పుష్పాలు" పాఠశాల తెలుగు అధ్యాపకురాలు మారంరెడ్డి నాగేశ్వరమ్మ నేతృత్వంలో 8 మంది విద్యార్థులు 17 కథలు వ్రాశారు, వీరంతా 7, 8, 9, 10, తరగతులు చదువుతున్న చిన్నారులు.

"మాయా పుస్తకం" మొదలు "స్నేహం" వరకు సాగిన ఈ కథలు అన్నీ నేటితరం పిల్లల ఆలోచన పరిమకు అద్దం పడుతున్నాయి,

కష్టం విలువను దాని ద్వారా కలిగే ఫలితాన్ని "కష్టేఫలి" కథలో వివరించాడు యశ్వంత్, కష్టాన్ని నమ్ముకున్న రాముడు ఎలా ప్రయోజకుడు అయ్యాడు.. చూపిస్తూనే సోమరిపోతయిన భీముడు చివరికి ఎలా నష్టపోయింది కళ్ళకు కట్టినట్టు ఈ కథలో వివరించాడు,

అనుభవం యొక్క విలువను చెబుతూ ఐకమత్యం ద్వారా కలిగే ప్రయోజనాన్ని వివరించిన చక్కని కథ "వృద్ధుని సలహా", పొందిన సాయం మరవకుండా కృతజ్ఞతతో ఉండటం వల్ల కలిగే లాభం తెలిపిన "ముంగిస" కథ, అదే కోవకు చెందిన పావురం - గ్రద్ద ,కథ పిల్లల్లో కృతజ్ఞతా భావం పెంచడానికి ఎంతగానో దోహదపడతాయి,

అధిక ఆశతో కష్టపడకుండా ఒకేసారి ధనవంతులు అయిపోవాలి అనుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో కళ్ళకు కట్టినట్టు చెప్పిన హర్షవర్ధన్ వ్రాసినకథ "అత్యాశ" నేటి కాలం పిల్లల్లో కొందరు ఇలాంటి ఆలోచనలతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, అలాంటి వారికి ఈకథ చక్కని కనువిప్పులా ఉంది,

మానవ జీవితం అంటేనే కష్టాలమయం వాటిని ఎదుర్కొని ముందుకు సాగినప్పుడే ఎవరైనా ఉన్నత స్థానం చేరుకోగలరు, ఆత్మస్థైర్యంను మించిన ఆయుధం మరొకటి లేదు అనే స్ఫూర్తిని తెలిపిన చక్కని కథ "సింధు"

చిన్న వయసులోనే తల్లిని కోల్పోయిన సింధు గురువులు అందించిన సహకారంతో ఉన్నత ఉద్యోగిగా ఎదగడం, కొద్ది కాలానికి పాప కలిగాక దురదృష్టంగా భర్తను కోల్పోయి ఒంటరి అయిన సింధు ,అధైర్య పడకుండా రాణించి తన పాపను మంచిగా చదివించి జాతీయస్థాయి క్రీడాకారిణిగా తీర్చిదిద్దడం సింధు కథలో మన గమనించవచ్చు, పదో తరగతి విద్యార్థిని పి.వి. చంద్రకళ వ్రాసిన ఈ కథ నేటితరం పిల్లలకు మంచి ఆత్మస్థైర్యం అందిస్తుంది,

అందం యొక్క అసలు రహస్యం చెబుతూ 'మంచి మనసే మనిషికి అసలైన అందం' అని నిరూపించిన చక్కని కథ "అందం", జన్మతః మనకు వచ్చిన రూపానికి బాధపడకుండా అనుకున్న లక్ష్యం వైపు సాగడమే మన కర్తవ్యం అని ఈ కథ నిరూపిస్తుంది, రాజేశ్వరి మొదట తన నలుపు రంగు వల్ల బాధపడ్డ స్వామీజీ ఇచ్చిన మాయ అర్థం సాయంగా తనలో ఎలాంటి పరివర్తన వచ్చిందో తెలుసుకోవాలి అంటే "అందం" కథ చదివి తీరాల్సిందే!!

సాయం చేయడంలోని సంతృప్తిని తెలిపిన "పావురం - గద్ద" కథ, ఎవరు ఏది చెబితే అది నమ్మి మోసపోకూడదని మంచి చెడుల విచక్షత తెలుసుకొని మసులుకోవాలి అనే మంచి కథను "జింకపిల్ల" పేరుతో అందించిన నందకిషోర్ అభినందనీయుడు,

ఉచితంగా వచ్చిన సొమ్ము ఊరకనే పోతుంది అన్నట్టు కష్టపడ్డ సొమ్ముకే విలువ ఉంటుందని చాటిన మరో మంచి కథ "మాయ పుస్తకం" ఇలా ఇందులోని ప్రతి కథ చిన్నారుల సృజనాత్మక శక్తులకు అద్దం పడుతూ సాగుతాయి, ఇవి అన్ని చిన్నారుల తొలి కథలే అయినా.. మంచి పరిపక్కొత్త నిండి ఉన్నాయి చిన్నారి విష్ణు శిరీష గీసిన కథా చిత్రాలు కథలకు అర్థవంతగా అమిరాయి, చిన్నారుల సృజనాత్మకతలను అక్షర బద్ధం చేసిన నాగేశ్వరమ్మ గారు అభినందనీయులు.

నీతి పరిమళ పుష్పాలు (కథా సంకలనం) పేజీలు: 36, వెల: 10/- రూ, ప్రతులకు: మారం రెడ్డి నాగేశ్వరమ్మ. సెల్: 81799 50667.

## కొండమెట్లు ఇదీ (ఒక విజేత) ఆత్మకథ




సి ఆర్ నాయుడు గారి ఆత్మకథ ఇది. వ్రాసింది తానే అయినా రాయడానికి
పురికొల్పింది- వారి శ్రీమతి శశికళ. అలా రాస్తే మన పిల్లవాళ్ళ పిల్లరాబోయే తరాల వాళ్ళు- వెనుక తరాలను చూసుకొని ఆనందపడతారు కదా! అన్న మాటలే కారణం. అయితే రచయిత ఎంచుకొని ఎరుకపరచిన విషయాకేవలం తమ వ్యక్తిగత కుటుంబ విషయామాత్రమే కాదు ప్రస్ఫుటంగా కనబడే ఇతరులకూ ఉపయోగపడేవే. చేరెడ్డి రామచంద్ర నాయుడు అనే పల్లెటూరు పిలగాడు స్వయంకృషితో ఎలా చదువుకుని ఉద్యోగం సంపాదించుకొని దానిని ఎలా నిర్వహించారో, ఇంకా రెండేళ్ల సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ తీసుకొని మందుల పరిశ్రమలోకి ఎందుకు, ఎలా ప్రవేశించారో, స్టాక్ మార్కెట్లోకి దిగి నాగు రాళ్లు వెనకేసుకున్న తీరు, పల్లె జీవితం నుంచి తాను మహానగరంలో నిలదొక్కుకున్న తీరును రాసుకుంటూ పోతే.. అది కొండ మెట్లు ఆత్మకథ అయింది. జీవితం అందరికీ వడ్డించిన విస్తరి కాదు. దైవ దర్శనం కావాలంటే ఏడుకొండల మెట్లు ఎక్కి వెళితే అది భక్తి యాత్ర. నిజ జీవిత సోపానం మీద విజేతగా మెట్టు మెట్టును అధిగమిస్తూ పోతే అప్పుడు అందరి దృష్టిని ఆ విజేత జీవన యానం ఆకర్షిస్తుంది. ప్రచార ఆర్భాటం లేకుండా, పారదర్శకంగా నిజాయితీగా ఉద్యోగ జీవితంలోనూ నిజజీవితంలోనూ పాటించిన వి.. ఇతరులకూ ఆదర్శప్రాయం అవుతుంది. అలా తామూ తమ జీవితంలో విజేతకావడానికి మార్గదర్శకం అవుతుంది ఈ పుస్తకం.

లికొండమెట్లు ఆత్మ కథలో తన బాల్యాన్ని, విద్యార్థి దశలో చదువు, అప్పుడే రాజకీయ కార్యక్రమా, తనపై గురువుల ప్రభావం, అదే క్రమంలో ఆయన మీద వారి అమ్మానాన్నల ప్రభావమే కాదు తన జీవితంలో రెండవ మపు ఐన వివాహం, ఉద్యోగం ఆ తరువాత వ్యాపార నిర్వహణ చివరగా వర్తమానంలో తన జీవన కార్యకలాపాల గురించి సాగిన కథనం ఇది. చదువుకున్న మహిళ చరిత్రను తిరగరాస్తుందంటారు. అలా శ్రీమతి శశికళ తన భర్త పురోగమంలో నీడలా ఉంటూ కుటుంబ జీవనంలో గృహిణిగా తన బాధ్యతసక్రమంగా నిర్వహిస్తూనే ఆమె కూడా పిల్లల చదువుశ్రీవారి జీవితంలో అడుగడుగునా తన వంతు సహకారాన్ని అందిస్తూ, ఒక దశలో వ్యాపారంగంలోకి కూడా దిగి కుటుంబ జీవనాన్ని వంటావార్పుకే పరిమితం చేయకుండా శ్రీవారు చేసే మంచి పనులకు కొంత సహాయం చేయడం, కొత్త కొత్త దేశా, ప్రదేశాతిరుగుతూ లైఫ్ ని సెలబ్రేట్ చేసుకోవడంలో సమన్వయ, సమతూకాన్ని ఎలా పాటించారో కూడా చెప్పకుండా చెప్పినట్లు మనకు అర్థమవుతుంది. ఈ ఆత్మకథ రాయడంలో కూడా ఆమె పరోక్ష పాత్ర ఎలాంటిదంటే, ఎప్పటికప్పుడు న్యూస్ రిపోర్టుఫోటోకట్ చేసి ఫైల్ చేస్తూ రావడం వల్ల ఇందులో ఎన్నో గడిచిపోయిన విషయాలలోని వాస్తవాచోటుచేసుకుని పాఠకులను ఆసక్తితో చదివిస్తాయి. మరీ ముఖ్యంగా చెప్పుకోవాల్సింది- రచయిత భాష, వ్యక్తీకరణ శైలి. ప్రధానంగా ఆయన రచయిత కాకపోయినా సెల్ఫ్ ఎడిటింగ్ తో సగటు వ్యక్తులకు సాధ్యం కాని, సాంకేతిక విషయాలను పారిభాషిక పదాలను, సంక్షిప్త (యాక్రనిమ్స్)పదాల వివరణ, సరళంగా.. ఏ విషయాన్ని అయినా శుబోధకంగా ఆసక్తికరంగా చదవడానికి ఎంతగానో దోహదపడింది.

లికొండ మెట్లు ఆత్మకథలో చదువు పరిశ్రమ కుటుంబం స్టాక్ మార్కెట్ విశ్రాంతి అన్న మెట్లు, అధ్యాయాగా ఉన్నాయి. ఎక్కడా అచ్చుతప్పులేని 195 పేజీలలో అందమైన ముద్రణ, కొన్ని ముఖ్య ఘట్టాలను మనకు దృశ్యమానం చేసే దాచిపెట్టిన వర్ణచిత్రాల కూర్పుతో రచయితగా కూడా తన ఆత్మ కథను మరో మెట్టు ఎక్కించారు సిఆర్ నాయుడు గారు.(వెల₹150. ఈ పుస్తకం ప్రగతి ప్రింటర్స్ అచ్చువేయగా నవోదయ బుక్ హౌస్ హైదరాబాదులో దొరుకుతుంది) రచయిత ఈ పుస్తకాన్ని మా ఃడైమండ్ శశికళకిః అంటూ అంకితం చేశారు.

రచయిత 9వ తరగతి చదువుతుండగా తన తల్లిని చికిత్స కోసం చిత్తూరు జిల్లా దామల్ చెరువు సమీపంలోని తమ, కొమ్మేపల్లి గ్రామం నుండి రాయవెల్లూరుకు తీసుకు వెళ్లడంతో ప్రారంభమవుతుంది. చదువురాని తండ్రి, ఆడ దిక్కులేని కుటుంబాన్ని, అక్క మేనమామ, కృష్ణాపురం తీసుకెళ్లిపోతారు. విద్యార్థి నాయకుడిగా ఃసినయ్యవారుః గా తరగతి గదిలోనూ,స్కూలోనూ పేరు పడ్డారు. భారతంలోని ఆదిపర్వం పుస్తకం చదివి టీకా తాత్పర్యాచెబుతుంటే దగ్గర బంధువుకూడా చేరి వినడానికి కూర్చున్నవారే. నాగలి పట్టి కొండ్ర వేయడంలోనూ, చెరుకు
గానుగాడించి బెల్లం తయారు చేయడంలోనూ, తాళ్ళ పగ్గాపేనడంలోనూ నేర్పరి. బాల్యంలోనే సూక్ష్మ ఏకసంథాగ్రహి కావడం వల్ల,ఒక ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో రాసిన వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో నిలపగా ఆ తెంపు తెగువ తన జీవితాంతం అండగా నిలబడ్డాయి అంటారు రచయిత. చంగల్ రాయుడు అనే టీచర్ ఃనీకు ఆ కెపాసిటీ ఉంది, సివిల్స్ రాయమని ఆ దశలోనే టార్గెట్ పెట్టడంతో తనకు గురి కుదిరిందిః అని రాస్తారు.

మొదటినుండి విద్యార్థి నాయకుడిగా విద్యార్థి రాజకీయాల్లో పాల్గొన్న నాయుడు గారు, పాఠ్య గ్రంథాలనే కాకుండా రిఫరెన్స్ పుస్తకాచదవడం వల్ల అవి తన విశ్లేషణ సామర్థ్యా పెంచాయని చెబుతారు. అందుకు గ్రంథాలయంలో ఎక్కువ సమయం అంటిపెట్టుకొని ఉండటం వల్ల అదే ఆయన క్యాంపస్ లో కేరాఫ్ అడ్రస్ గా మారింది. అప్పట్లో ఎస్వీయూ లోనే డిగ్రీ కోర్సుఉండడం చేత బి.ఎ చదువుతూ ఉండగానే ఫైనల్ ఇయర్ లో సివిల్స్ రాస్తే, ఇంటర్వ్యూ దాకా వెళ్లారు. అప్పటికి ఆయనే క్యాంపస్లో అలాంటి విజయం సాధించిన మొదటి వ్యక్తి. 1975లో రెండవసారి కూడా ఇంటర్వ్యూలో ఫెయిల్ కావడంతో లెక్చరర్ కావాలని సోషియాలజీ లో యం.ఏ. చదివిన ఆయన రెసిడెంట్ ట్యూటర్ గా ఉద్యోగం చేశారు. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు తనకు ఒక సంవత్సరం జూనియర్. అప్పుడే గ్రూప్ వన్ ప్రకటన రావడం, అందులో డీఎస్పి గా ఎంపిక కావడంతో ఈ అధ్యాయం ముగుస్తుంది. ఉద్యోగపర్వంలో పోలీసు శిక్షణ, అది పూర్తయ్యాక గుంటూరు రూరల్ డిఎస్పీగా జాయిన్ అయినప్పుడు, అది వారి పెళ్లయి ఏడవ రోజు.వివిధ పోలీస్ విభాగాల్లో పనిచేస్తున్న సందర్భంలో టైగర్ నాగేశ్వరరావు ఎన్కౌంటర్, తొలినాళ్ల తెగుదేశం, చంద్రబాబు తిరుగుబాటు మొదలైన ముఖ్య ఘట్టాలతో పాటు నాయుడు గారి పెట్ ప్రాజెక్ట్ పోలీస్ కళ్యాణమండపం, పోలిస్ ఆసుపత్రి నిర్మాణం పను, 1990లో ఐపీఎస్ కు ప్రమోషన్, కోబాన్(ఖుదీూచీ) అనే పోలీసు విధానం, జుూ (చైల్డ్ అండ్ పోలీస్ ప్రాజెక్టు)ూూ (పోలీస్ అండ్ పబ్లిక్ అసోసియేషన్) హోమ్స్, ఇండియన్ పోలీస్ మెడల్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా అందుకోవడం, ూజుూ (స్టూడెంట్ ట్రాఫిక్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం), జిల్లా స్థాయిలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్, డి- అడిక్షన్ సెంటర్స్ నడపడం, ఐజీగా ఉన్నప్పుడు అఖిలభారత పోలీస్ బ్యాండ్ పోటీలను మొదటిసారిగా రాష్ట్రంలో నిర్వహించడం, ప్రివెంటివ్ డిటెన్షన్ మీద పుస్తకం రాస్తే అది ఏ.పీ పోలీస్ అకాడమీ ప్రచురించడం మొదలైనవి సర్వీస్ ముఖ్య ఘట్టాఈ అధ్యాయంలో ఉన్నాయి. చివరిగా జాయింట్ డైరెక్టర్ జనరల్ గా చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థకు బదిలీ కావడం, ఆ తర్వాత 2007లో 27 నెలల సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ తీసుకోవడంతో ముగుస్తుంది .లిపరిశ్రమ అన్న అధ్యాయంలో తాను ఆర్థికంగా ఎదగడం.. రిచ్ డాడ్-పూర్ డాడ్ పుస్తకం చదివాకే ఉద్యోగం వదిలి వ్యాపార రంగంలోకి వచ్చి త్రికరణశుద్ధిగా తాను అధ్యయనం చేసిన పుస్తకాల సారాన్ని ప్రాక్టికల్ గా ఆచరణలో పెట్టడం ద్వారా లక్ష రూపాయజీతం వచ్చే ఉద్యోగాన్ని వదుకొని ఐదు లక్షల జీతం పొందే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగిన క్రమం ఉంది. పరిశ్రమరియల్ ఎస్టేట్ రంగంలో కన్సల్టెన్సీ సర్వీసుమ్యాన్ పవర్ మేనేజ్మెంట్ మొదలైన రంగాలలో ఆయన ఆరితేరిన విధానం.. చదువుతూ మధ్యలో పక్కన పెట్టగలిగే సాహసం పాఠకులెవరూ చేయలేరు. ఇలాంటి ఃగోల్డెన్ రూల్స్ః రహస్యారిపోర్టుల అధ్యయనం సంబంధిత ప్రముఖమైన పుస్తకాలను చదవడం, వ్యాపారంగంలో నగురితో నారాయణ అనేలా ఉండడం వెనుక రహస్యాఆయనకూ, మనకు అర్థం అవుతాయి.

లికుటుంబం అనే అధ్యాయంలో తమ ఇద్దరు కుమారువిదేశీ ఉన్నత విద్యను అభ్యసించి తిరిగి ఇండియాకు వచ్చి స్వరాష్ట్రం అంటే అప్పటి హైదరాబాదులోనే వ్యాపార, స్టాక్ మార్కెట్ రంగంలో అనుభవజ్ఞుగా రూపాంతరం చెందినవిధం, ఇద్దరు కోడళ్ళు కూడా ఉద్యోగాల్లో కాకుండా వ్యాపార రంగంలోనే తమ నైపుణ్యాలను సాధించిన వారు కావడం.. అలా కుటుంబం మొత్తం ఒక ఃబంగారు కుటుంబంః అని మనకు అనిపిస్తుంది.అటుతర్వాత శ్రీమతి అండ్ శ్రీ నాయుడు గార్లది స్టాక్ మార్కెట్ పై అందె వేసిన చేయి కావడం మొదలైన విషయాఉన్నాయి. స్టాక్ మార్కెట్లో నిలదొక్కుకొని లాభాకళ్ల చూడాలంటే ఏ విదేశీ పుస్తకాలనో కాకుండా తెగు వాళ్ళు, ఈ అధ్యాయాన్ని చదివితే చా, అందులో కీలకమైన వజ్రాలలాంటి అనుభవ పూర్వకమైన మాట.. ముఖ్యంగా మన దేశ కాలమాన పరిస్థితులకు అనువైనవి- ఏ బిజినెస్ స్కూల్ కు వెళ్లకుండా. వ్యాపార మనస్తత్వం కలవాళ్లకు పెద్దబాలశిక్ష లాంటి అధ్యాయం ఇది.

కుటుంబ సభ్యులందరూ కూడా జీవితానికి, వ్యాపార సామర్థ్యాలను పెంచుకునే పుస్తకాచదివిన వాళ్లే,. ఇచ్చుపుచ్చుకొని మరీ. అలాంటి వాటిలో-ఇంటలిజెంట్ ఇన్వెస్టర్, థింకింగ్ ఫాస్ట్ అండ్ స్లో, బెస్ట్ వర్డ్స్ ఇన్ బెస్ట్ ఆర్డర్ మొదలైనవి ఉన్నాయి. లిస్టాక్ మార్కెట్ అనే అధ్యాయంలో కూడా ఆ రంగంలోని ఎగుడు దిగుళ్ల ఎందులో ఎప్పుడు ఎంత ఇన్వెస్ట్ చేయాలో అర్థం అయ్యేలా తమ అనుభవం ద్వారా రచయిత చెప్పారు. ఇందులో కూడా కొన్ని మంచి పుస్తకాగురించి వన్ అప్ ఆన్ వాల్ స్ట్రీట్ లాంటివి ఉన్నాయి.అలాగే ట్రిబుల్ సి- జ జ జ, ూాచీజ్ ఖీూజుూ ణ×ూామీాచీణ వీఖణ ూజుూూాచీ జ=ూౌచీ అనే సంక్షిప్త నామాల పూర్తి వివరణ చదివి స్టాక్ మార్కెట్ పై అవగాహన ఈ ఆత్మ కథ పుస్తకం ద్వారా పొందడం మనకు ఊహించని బహుమతి. చివరగా విశ్రాంతి అన్న అధ్యాయంలో తను వీఆర్ఎస్ తీసుకున్నది ఇంట్లో ఖాళీగా కూర్చోవడానికి కాదు, వచ్చిన పనిని నచ్చిన వారితో చేయడంః ప్రపంచంలోని వింతవినోదాచూడటం, కుటుంబానికి సమాజానికి వీలైనంత మేచేయడానికి, దర్జాగా బతకడానికని కుండబద్దకొట్టి చెబుతూ ఃనిత్యం ఖాళీగా ఉంటూనే అనునిత్యం బిజీగా ఉండద్చుకొన్నానని చెప్పారు. నిత్య విద్యార్థికి నిత్యము గెపే! అని చెప్పడానికి ఉదాహరణ ఃగోల్ఫ్ మై వే ఃఅన్న పుస్తకాన్ని ఆ ఆటలో తాను పరిణతి సాధించడానికి ఉపయోగపడిందని చెబుతూ తన దిన చర్య ఃపక్షుల ఆహ్లాదకర సంగీతాలాపనలతో మొదలై, నిద్రపోయే ముందు ఒక పుస్తకం చదవడం లేక హరిప్రసాద్ చౌరసియ ఫ్లూట్ సంగీతాన్ని వింటూ నిద్రలోకి జారిపోవడంః తన అలవాటుగా చెబుతారు. డబ్బుకి నిద్రకూ పొంతన కుదరదని మనం వింటుంటాం. కానీ అది అబద్ధమని, అదెలాగో ఒక్కొక్క మెట్టు ఎక్కి శిఖరారోహణము శిఖర దర్శనము, స్వామి దర్శనము చేసుకున్న వారిని విజయము, విజయలక్ష్మి ఎలా వరిస్తుందో, అలాగే తృప్తితో కూడిన జీవితాన్ని అనుభవించే వారికి నిద్ర దేవత కూడా ఇలా పిలిస్తే అ కళ్ళపై వచ్చి వాతుందని మనకు అర్థమవుతుంది.

**మల్లేశ్వరరావు ఆకుల**
**79818 72655**

# మంచిని పెంచే చేదు మాత్ర




బాలచదువులో చురుగ్గా ఉండాలంటే, ఆటపాటల్లో ముందుండాలి. సాహిత్యం, కళల పట్ల అభిరుచి కలిగి ఉండాలి. అప్పుడే సృజనాత్మకత వెల్లివిరుస్తుంది. బాలఆత్మవిశ్వాసంతో, వ్యక్తిత్వ వికాసం తో భవిష్యత్తుకు వాళ్లే బాటవేసుకోగగుతారు. సాహిత్య పఠనం ద్వారా పిల్లమానవీయ విల గురించి తెుకోగగుతారు. పిల్లల మానసిక వికాసానికి దోహదపడేలా, పిల్లల సంపూర్ణ మూర్తిమత్వానికి మద్దతు పలికేలా ఉన్న మంచి పుస్తకం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత దాసరి వెంకటరమణ గారి కలం నుండి జారిన చేదు మాత్ర.

అమరావతి పబ్లికేషన్ వారు ప్రచురించిన పుస్తకం చిన్నదే అయినా వైనది. ఉన్నది పది కథలే అయినా బుద్ధికి పదును పెడతాయి. పిల్లల మనసులను చెడు దారి నుండి సక్రమమైన మార్గానికి మళ్ళిస్తాయి. సమాజ పోకడలను వివరిస్తాయి. ఃచేదు మాత్రః అనే కథలో భవానిభట్టు తన శిష్యుడితో వస్తుండగా ఒక స్త్రీ తన ఆరేళ్ల కొడుక్కు పాము కరిచిందని, కాపాడమని వేడుకుంటుంది. భవానిభట్టు అప్పటికప్పుడు మంత్రం వేసి మందుల కోసం ఇంటికి రమ్మంటాడు. శిష్యుడు ఃమత్రం వేశారు కదాః అనగా ఃమంత్రం మనస్సుకు, మందు శరీరానికిః అంటాడు గురువు. ఃఈ మంత్రం మనసులోని భయాన్ని మాత్రమే పోగొడుతుంది. మందు విషానికి విరుగుడుగా పనిచేస్తుందనిః చెబుతాడు గురువుగారు. ఈ విషయం అందరికీ తెలియ చేయాలంటే అందరూ చదువుకోవడమే పరిష్కార మార్గం అంటాడు గురువు. పాములన్నీ విషం కాదని కొన్ని పాముమాత్రమే ప్రమాదకరమైనవని పిల్లతెుకుంటారు.

ఃఅసంతృప్తిః అనే కథ సున్నితమైన విషయంతో, జమీందారు విశాల హృదయానికి కేశవుడి మనసు పడిన సంఘర్షణతో కథను మలచడం చాలా బాగుంది. కేశవుడు పని కోసం జమీందారు దగ్గరకు వెళితే, ఎంత జీతం కావాలో అడగమనడం, 200 రూపాయకేశవుడు అడగడం, ఆయన ఒప్పుకోవడం జరుగుతుంది. ఇంటికి వచ్చి కేశవుడు ఎంత అడిగినా అంత ఇచ్చేవాడు కదా! చాలా తక్కువ అడిగానేమోనని చాలా మదనపడడం, మరుసటి రోజు పనిలోకి వెళితే జమిందారు వద్దనడం, కేశవుడు చాలా సంతోషపడడం, జమీందారుకు కేశవుడు ఃఇకపై ఉద్యోగంలో చేరే వారికి పనిని బట్టి మీరే జీతం నిర్ణయించండిః. అని సలహా ఇవ్వడం, ఇలాంటి సున్నిత మనస్కుపని దొంగకారని గ్రహించి 500 జీతంతో జమీందారు పనిలో పెట్టుకోవడం ఇలా ఃఅసంతృప్తిః కథను చదివితే సంతృప్తి కగుతుంది.

ఃమారిన మనసుః కథలో శంకరం, భార్యకు తెలియకుండా దొంగతనాచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. మార్గ మధ్యలో గుడి ముందు భార్యాభర్తకూర్చుని ఉండగా జమీందారు భార్య నగను దొంగ ఎత్తుకెళుతూ కనిపిస్తాడు. శంకరం ఆ నగను చూసి వాడి దగ్గర నుండి లాక్కోవాలని వెంబడించి వాన్ని దొరకబుచ్చుకుంటాడు. అంతలో అక్కడికి భటువచ్చి దొంగను పట్టుకుంటారు. శంకరాన్ని అభినందిస్తాడు జమీందారు. దొరికిన దొంగ స్థానంలో తను ఉంటే భార్య ముందు దొంగగా ముద్రపడే వాడిని కదా! అనుకొని మనసు మార్చుకుంటాడు. జమీందారు మెచ్చుకొని హారాన్ని ఇవ్వబోగా, వద్దని వారించి పని కల్పించమని కోరుతాడు. జమీందారు ఒప్పుకుంటాడు. బలమైన కారణం మనిషిని క్షణాల్లో మార్చివేస్తుందని తెలియజేస్తుందీ కథ.సునిశిత హాస్యం కలగలిసిన కథ ఃనిజమే చెప్పాడుః. వరదయ్య బీదా,బిక్కికి అవసరానికి అప్పుఇచ్చి అధిక వడ్డీ వసూచేసి బాగా సంపాదించాడు. భార్య కోరిక మేరకు ఆవును కొనడానికి సంతకు వెళతాడు. అక్కడ ఒక ఆవును అధిక ధర చెబుతాడు వ్యాపారి. అధిక ధర ఎందుకనగా ఃదాన్ని ఎవరికి అమ్మినా తిరిగి తన దగ్గరికే వస్తుందని. దీనిపై ఇలా చాలా సంపాదించాను.సంపాదించింది చా. నేను దూర ప్రాంతానికి వెళుతున్నాను. ఈ ఆవును అమ్ముకుంటూ ధనం సంపాదించుకోవచ్చు. అందుకే అధిక ధర అన్నాడు. వరదయ్యకు ఆశ పుట్టింది. కొని ఇంటికి తెచ్చాడు. భార్యాభర్త దండిగా సంపాదించుకోవచ్చు అని రాత్రంతా లెక్కవేసుకున్నారు. తెల్లవారి చూస్తే ఆవు కనిపించలేదు. ఇరుగుపొరుగు ఃఇంకెందుకు బాధపడడం వాడు నిజమే చెప్పి అమ్మాడు కదాః అన్నారు. దురాశపడిన వరదయ్యకు తర్వాత ఎక్కడ వెతికినా ఆవు కనిపించలేదు.

ఇలా నిజాయితీని తెలిపే ఃపరీక్షః కథ. అంకిత భావం తెలిపే ఃదృక్పథంః కథ. సోమరి తెలివిని ప్రదర్శించే ఃసోమరి తెలివిః. ఃతెలివైన తీర్పుఃని చెప్పే రాజు కథ. తెలివిగా ఃబాకీ వసూః చేసే రామరాజు కథ. వ్యాపార రహస్యాతెలిపే ఃబుద్ధికి పదునుః కథలను పుస్తకంలో చదివి ఆనందించండి.,

రచయిత : దాసరి వెంకటరమణ వెల : రూ 50 ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్ బ్రాంచీ, నవచేతన బుక్ హౌస్ బ్రాంచీ

**సమీక్షకు: ఆవుల చక్రపాణి యాదవ్ 9963350973**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## హైదరాబాద్‌లో అత్తాపూర్‌లో మలబార్ గోల్డ్ షోరూమ్



మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ హైదరాబాద్‌లో అత్తాపూర్‌లో కొత్త షోరూమ్ ప్రారంభించిందని ప్రకటించింది. ఇది హైదరాబాద్‌లో 17వ, తెలంగాణలో 25వ షోరూమ్ అవడం ప్రత్యేకంగా గుర్తింపు పొందింది. ఈ విస్తరణ ప్రధానంగా నగరంలోని పెరుగుతున్న నివాస ప్రాంతాలు, ఆర్థిక అభివృద్ధి మరియు సాంప్రదాయ వధూవరల ఆభరణాలపై ఉన్న ఆసక్తిని దృష్టిలో ఉంచి చేయబడింది.

షోరూమ్ ప్రారంభోత్సవంలో దక్షిణ భారత సినిమా నటిది శ్రీమతి శ్రీనిధి షెట్టి, ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్ శ్రీమతి ఎం. సాంగీత తదితరులు పాల్గొన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఉన్నత స్థాయి ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ప్రారంభోత్సవంలో పెద్ద ఎత్తున మాధ్యమ, అతిథులు మరియు మంచి అభినందనలు వ్యక్తం చేసిన వారంతా పాల్గొన్నారు.

ఈ షోరూమ్ 5000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి, కస్టమర్లకు సౌకర్యవంతమైన ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందించడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. షోరూమ్‌లో బంగారం, వజ్రం, ప్లాటినం మరియు రత్న ఆభరణాలు అందుబాటులో ఉంటాయి. వివాహ, పండుగల, రోజువారీ మరియు ఆధునిక శైలికి అనుగుణంగా డిజైన్లు ఎంపిక చేయబడ్డాయి. మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎం. పి. అహమ్మద్ పేర్కొన్నారు, హైదరాబాద్ మార్కెట్ సంస్థకు అత్యంత స్ఫూర్తిదాయకంగా ఉందని. అత్తాపూర్ షోరూమ్ ద్వారా కస్టమర్లకు మరింత సౌలభ్యంగా, విశ్వసనీయమైన సేవలు అందిస్తామని తెలిపారు. షోరూమ్‌లో నాణ్యత, పారదర్శక ధరలు, జీవితకాల నిర్వహణ, బిఐఎస్ హాల్మార్క్ బంగారం, సర్టిఫైడ్ వజ్రాలు వంటి హామీలు ఇవ్వబడతాయి.

## భారతదేశం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో అగ్రగామి అవ్వాలి




భారతదేశం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ఒక కీలక మలుపు ఎదుర్కొంటోంది. వేగంగా పెరుగుతున్న ఏఐ మార్కెట్, స్టార్టప్ నెట్‌వర్క్ మరియు దేశీయ ప్రతిభలను కలిగి ఉండటం వలన భారత్ గ్లోబల్ ఏఐ నాయకత్వానికి అవకాశాలు కలిగి ఉంది.

కానీ, ఆడాప్షన్ ఉన్నప్పటికీ, వ్యూహాత్మక ఆవిష్కరణల లోతు మరియు వాస్తవ ఆర్థిక విలువను పొందడంలో దేశం కొంత వెనుకబడింది. బిసిజిఎక్స్-ఫిక్కీ రిపోర్ట్ 'భారతదేశం యొక్క ట్రిపుల్ ఏఐ ఆవశ్యకత' ప్రకారం, కౌరుపరచడంలో, ఏఐ ఆవిష్కరణలో, మరియు చివరి దశలో ఏఐ అందుబాటులో ఉంచడంలో సమన్వయ ప్రయత్నాలు అవసరం.ప్రస్తుత పరిస్థితి ప్రకారం, 44% ఎగ్జిక్యూటివ్లు తమ సాంకేతిక బడ్జెట్‌లో 10%కంటే తక్కువను ఏఐలో పెట్టుబడి పెట్టుతున్నారు.

ఎక్కువమంది సంస్థలు చిన్న సమస్యలను పరిష్కరించేందుకు ఏఐని పరిమితం చేస్తాయి, కానీ ఫంక్షనల్ రీతిలో మార్పులు తీసుకురావడం లేదు. నిజమైన విలువ పొందే సంస్థలు ఏఐని మొత్తం వ్యాపార శ్రేణిలో పొందుపరుస్తాయి, ఆపరేటింగ్ మోడల్, ప్రాసెస్ మరియు ప్రతిభను మళ్లీ అమర్చుతాయి.

2026 లో, ఏఐ-ఫస్ట్ వ్యాపారాలు సాధారణ కార్యకలాపాలలో 70-80% మరియు తర్కాత్మక పనులలో 30-50% పనులను ఏఐ ద్వారా నిర్వహిస్తాయి. భారతదేశానికి ఏఐ నాయకత్వానికి కావలసిన మిశ్రమం ఉంది: పెద్ద స్కేల్, ప్రతిభ, సంస్థల సంకల్పం మరియు అతి వేగంగా పెరుగుతున్న ఉత్సాహం. అయితే, దేశం గ్లోబల్ ఏఐ పేటెంట్లలో 1%కంటే తక్కువను మాత్రమే కలిగింది. స్టార్టప్‌లు అధిక అప్లికేషన్ రిచ్ అయినప్పటికీ, ఆవిష్కరణ లోతు పెంపు అవసరం. అందుబాటులో లెక్కలు, సొంత హై-ఎండ్ జిపియులు, 570+ ఏఐ ? డేటా ల్యాబ్‌లు, మరియు ఎంఎస్ఎంఈ కస్టమర్‌ల కోసం చివరి దశ ఏఐ ప్రాధాన్యతల ద్వారా విస్తరణకు దారితీస్తాయి.

ఎంఎస్ఎంఈలు, భారత్‌లో 64 మిలియన్ చిన్న వ్యాపారాలు, ఏఐని అవలంబించడం ద్వారా 500 బిలియన్ ఆర్థిక విలువను సాధించవచ్చు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఏఐ అవగాహన మరియు నైపుణ్య ప్రతిభ లోపాలు అవరోధంగా ఉన్నప్పటికీ, పాలసీ మేకర్లు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు కలసి ఈ చివరి దశలో ఏఐ స్వీకరణను వేగవంతం చేయవచ్చు. ప్రత్యేక ఏఐ అడ్డాప్షన్ ల్యాబ్‌లు, క్లస్టర్-ప్రత్యేక పరిష్కారాలు మరియు ప్రథమ-సారవంతమైన ఏఐ వినియోగదారుల కోసం ప్రేరణలు ద్వారా పూర్తి స్థాయి లాభాలను పొందవచ్చు.

## హైదరాబాద్‌లో ఆసియన్ థేలసీమియా కన్వేవ్ 2026




హైదరాబాద్ 2026 జనవరి 10, 11 తేదీల్లో ఆసియన్ థేలసీమియా కన్వేవ్ (ఏటీసీ)ని ఆతిథ్యం వహిస్తుంది. భారతదేశం మరియు ఆసియా నుండి ప్రముఖ డాక్టర్లు, పాలసీ మేకర్లు, పరిశోధకులు, ఎన్జీఓలు, రోగి సమూహాలు సమావేశమై థేలసీమియాకు సమన్వయ సమాధానాలను చర్చిస్తారు. ఈ రెండు రోజుల కన్వేవ్ థేలసీమియా మరియు సికిల్ సెల్ సొసైటీ (టిఎస్‌సిఎస్), హైదరాబాద్ ద్వారా నిర్వహించబడుతుంది, ఇది 20 సంవత్సరాలుగా థేలసీమియా రోగుల సంరక్షణ, నివారణ, అవగాహనపై కృషి చేస్తోంది. టిఎస్‌సిఎస్ 27 సంవత్సరాలుగా రోగి సంరక్షణ, రక్త ప్రసరణ మద్దతు, కౌన్సెలింగ్ మరియు అవగాహన కార్యక్రమాలలో విశేషంగా కృషి చేసింది. తెలంగాణలో మహబూబ్‌నగర్ జిల్లాలో 100% ప్రసవానికి ముందుగానే గర్భిణీ మహిళల థేలసీమియా స్క్రీనింగ్ సాధించడం టిఎస్‌సిఎస్ యొక్క ప్రధాన ప్రతిష్టాత్మక కృషిలో ఒకటి. కన్వేవ్ లక్ష్యం స్పష్టంగా: 2035 నాటికి భారతదేశాన్ని థేలసీమియా-రహిత దేశంగా మార్చడం. కంక్లేవ్‌లో ప్రధాన చర్చల అంశాలు: వివాహం ముందు మరియు గర్భధారణ సమయంలో స్క్రీనింగ్, జన్యు కౌన్సెలింగ్ సేవలను మరింత శక్తివంతం చేయడం, తల్లిదండ్రుల మరియు పిల్లల ఆరోగ్య కార్యక్రమాలలో థేలసీమియా స్క్రీనింగ్‌ను చేర్చడం. అలాగే, రక్తం దాన వ్యవస్థను బలోపేతం చేసి, రక్తం సరఫరా సురక్షిత, తగినంత మరియు విశ్వసనీయంగా ఉండేలా చేయడం.

సమానమైన వైద్య సేవలకు ప్రాప్తి, దీర్ఘకాల సంరక్షణ, గ్రామీణ ప్రాంతాల లోపాలు, క్లినికల్ నిపుణ్యతను పాలసీతో కలిపి సుస్థిర మార్గదర్శకాలు రూపొందించడం ముఖ్యంగా చర్చకు వస్తాయి. రోగుల అనుభవాలను వినడం ద్వారా, ఆవిర్భావక చట్టాలు, ప్రజా ఆరోగ్య విధానాలు ప్రాక్టికల్ మరియు సహానుభూతితో రూపకల్పన చేయబడతాయి. ఈ కన్వేవ్ భారతదేశం అంతటా నివారణకు ఆధారపడిన జాతీయ చర్యలకు పునరుద్ధరణగా ఉంటుంది.

## భారత కాపిటల్ మార్కెట్లు గ్లోబల్ అగ్రగామి



భారత కాపిటల్ మార్కెట్లు గత 10 సంవత్సరాలలో ప్రపంచంలోని అత్యధిక షేర్‌హోల్డర్ రిటర్న్ (టిఎస్ఆర్)ను అందించాయి, సగటు వార్షిక రిటర్న్ 15.2%, యుఎస్, జపాన్, చైనా మరియు సింగపూర్‌ను మించి ఉంది. బీసీజీ 2025 "ఇండియా వాల్యూ క్రియేటర్స్"" రిపోర్ట్ ప్రకారం, భారత కంపెనీల టిఎస్ఆర్ పెరుగుదల మాత్రమే కాకుండా, మార్జిన్ విస్తరణ మరియు వాల్యుయేషన్ మల్టిపుల్ విస్తరణ ద్వారా స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన గ్లోబల్ ప్రదర్శనను చూపించాయి.

మార్కెట్‌లో కీలక మార్పులు మూడు ముఖ్యమైన అంశాలను చూపుతున్నాయి: (1) ట్రెడిషనల్ కన్సంప్షన్ మరియు ఫైనాన్షియల్ సెక్టార్ల నుండి ఇండస్ట్రియల్స్, గ్రీన్ ఎనర్జీ, మెటల్స్ ? మైనింగ్ మరియు టెక్నాలజీ వంటి క్యాపిటల్-ఇంటెన్సివ్, ఇన్నోవేషన్ ఆధారిత సెక్టార్లకు వాల్యూ క్రియేషన్ మారింది; (2) ఫ్యామిలీ-ఓనర్డ్ కంపెనీలు సగటున 20.7% టిఎస్ఆర్తో అత్యధిక ప్రదర్శన; (3)ఐపీఓ మార్కెట్ కేవలం లిక్విడిటీ కోసం కాకుండా సుస్థిరమైన విలువ సృష్టికి మారింది.

విశ్లేషణలో 550+ పబ్లిక్ కంపెనీలను కవర్ చేసి టాప్ 50 లార్జ్-క్యాప్ విలువ సృష్టికర్తలను గుర్తించింది. వీరి విజయానికి మూలం వ్యాపార, ఫైనాన్షియల్ మరియు ఇన్వెస్టర్ వ్యూహాలలో సమగ్ర సమన్వయం. విలీనాలు మరియు సముపార్జనలు, ఐపీఓలు, స్ట్రాటజిక్ అలయన్సు వంటి చర్యలు మాధ్యమిక 30-రోజుల ఎక్సెస్ రిటర్న్ 2.2% ఇచ్చాయి. టాప్-క్వార్టైల్ టిఎస్ఆర్ కంపెనీలలో 75% ఆదాయ వృద్ధి మరియు మార్జిన్ విస్తరణను సాధించాయి, కాబట్టి క్యాపిటల్-ఎఫిషియంట్, లాభదాయక వృద్ధి ప్రాముఖ్యతను చూపిస్తాయి.

భవిష్యత్తులో, ఏఐ మరియు డిజిటల్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేయగల కంపెనీలు తదుపరి 10 సంవత్సరాల కాపిటల్ మార్కెట్ లీడర్స్‌గా నిలుస్తాయి. ఈ రిపోర్ట్ భారత్ మార్కెట్ల స్థిరమైన, సమగ్ర టిఎస్ఆర్ వృద్ధిని మరియు భవిష్యత్తులో మరింత హెచ్చరికలను నిర్ధారిస్తుంది.

## తెలంగాణలో టీవీఎస్ ఆర్బిటర్ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్



టీవీఎస్ మోటార్ కంపెనీ తెలంగాణలో తన కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్, టీవీఎస్ ఆర్బిటర్‌ను ప్రారంభించింది. 3.1 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీతో, ఇది 158 కిమీ ఐడిసి రేంజ్, క్రూయిజ్ కంట్రోల్, హిల్ హోల్డ్ అసిస్టు, 34-లీటర్ల బూట్ స్థలం వంటి సెక్టార్-ఫస్ట్ ఫీచర్లను అందిస్తుంది. ఈ స్కూటర్ 14" ఫ్రంట్ వీల్ తో ఉన్న పరిశ్రమలో కొత్త నమూనా, ఇది రైడ్ స్థిరత్వం మరియు కంఫర్ట్ ను పెంచుతుంది.

ఆర్బిటర్ లో ఆధునిక, సౌందర్యంతో కూడిన డిజైన్ ఉంది. 845 మిమీ లాంగ్ ఫ్లాట్‌ఫారం సీటు, 290 మిమీ స్ట్రైట్-లైన్ ఫుట్‌బోర్డ్, విస్తృత హ్యాండిల్‌బార్ వంటి ఫీచర్లు, ఎర్గానామిక్ కంఫర్ట్ మరియు స్థిరమైన రైడ్ అందిస్తాయి. 34-లీటర్ల అండర్-సీట్ స్టోరేజ్‌లో రెండు హెల్మెట్లు సులభంగా నిల్వ చేయవచ్చు.

స్కూటర్‌లో కనెక్టెడ్ ఫీచర్లు ఉన్నాయి: జియో-ఫెన్సింగ్, టైం-ఫెన్సింగ్, క్రాష్ / ఫాల్ అలర్ట్స్, టోయింగ్ అలర్ట్, హిల్ హోల్డ్ అసిస్టు, క్రూయిజ్ కంట్రోల్, ఓటీఏ అప్‌డేట్లు మరియు డ్యూయల్ మోడ్ ఎకో/పవర్. మొబైల్ యాప్ ద్వారా బ్యాటరీ స్థితి, ఓడోమీటర్, నావిగేషన్ మరియు వ్యక్తిగత అలర్ట్స్ ను చూడవచ్చు, రైడర్ కోసం భద్రత మరియు కంట్రోల్ పెరుగుతుంది.

ఆర్బిటర్ 169 మిమీ గ్రౌండ్ క్లియరెన్స్, ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, ఎడ్జ్-టు-ఎడ్జ్ కంబినేషన్ లైట్స్, యుఎస్బి ఛార్జింగ్ పోర్ట్ మరియు బలమైన బాడీ స్టేబిలిటీతో భద్రతను పున నిర్వచిస్తుంది. విభిన్న రంగులలో లభిస్తుంది: నీయాన్ సన్‌బర్స్ట్, స్ట్రాటోస్ బ్లూ, లూనార్ గ్రే, స్టెల్లర్ సిల్వర్, కోస్మిక్ టిటానియం, మార్షియన్ కాపర్. టీవీఎస్ ఆర్బిటర్ ఎలక్ట్రిక్ అర్బన్ కమీటింగ్‌కి సౌకర్యం, సురక్షిత మరియు స్థిరమైన అనుభవాన్ని అందిస్తుంది.

## టాటా మోటార్స్ గ్రామీణ రైతులను స్వయం ఆధారితంగా మార్చి



మహారాష్ట్రలోని జవహర్ గ్రామంలోని ఆదివాసీ రైతు చంద్రకాంత్ సోన్య అంథర్, రెండు ఎకరాల వర్షనీరు ఆధారిత భూమితో, ఒప్పందం లేని వంపాతం మరియు నీటి కొరత కారణంగా కుటుంబానికి తగిన ఆదాయం అందించలేక పోయేవాడు. మిగిలిన భూమి పండించడం అసాధ్యం కావడంతో, బరువైన మాన్యువల్ పని కోసం సమీప నగరాలకు వసంతపు కాలంలో వలస వెళ్లాల్సి వచ్చేది.

టాటా మోటార్స్ యొక్క ఇంటిగ్రేటెడ్ విలేజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఐవిడిపి) చంద్రకాంత్ జీవితం మరియు గ్రామానికి సమగ్ర అభివృద్ధి మార్గాన్ని అందించింది. ప్రభుత్వ పథకాలను వినియోగించి, గ్రామంలో నీటి నిల్వకు ఫార్మ్ పాండ్, డ్రిప్ ఇరిగేషన్, బయోగ్యాస్ యూనిట్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయబడినవి. అదనంగా, అగ్రో-ఫారెస్ట్రీ, చేపల వ్యవసాయం, సోలార్ ప్యానెల్, బాంబూ సాగు, హై-వాల్యూ ఫలితాల కోసం నర్సరీ ఏర్పాటు ద్వారా పంట మరియు ఆదాయ విభిన్నీకరణకు సహాయం అందించబడింది.

ఈ మార్పులు చంద్రకాంత్ జీవన స్థాయిని పూర్తిగా మార్చాయి. పంట ఉత్పత్తి పెరిగి, కుటుంబ అవసరాలు సులభంగా పూర్వం, అధిక పంటను విక్రయించి, వార్షిక ఆదాయం రెండింతలవేసరికి పెరిగింది. ఆయన తన పిల్లల విద్య, ఆరోగ్య సంరక్షణ, అదనపు ఇంటి నిర్మాణం వంటి అవసరాలకు పెట్టుబడి పెట్టాడు, దీని ద్వారా "లక్షపతి కిసాన్"గా మారాడు.

చంద్రకాంత్ విజయాన్ని చూడటం ద్వారా ఇతర రైతులు కూడా కొత్త పద్ధతుల్లో వ్యవసాయం ప్రారంభించి వలస సమస్యను తగ్గించడానికి ప్రేరణ పొందారు. టాటా మోటార్స్ సిఎస్ఆర్ హెడ్స్ వినోద్ కుల్కర్ణి ప్రకారం, ఈ మార్పు సామాజిక పునరుద్ధరణలో గ్రామాభిముఖ అభివృద్ధి విధానం శక్తిని చూపిస్తుంది మరియు ప్రభుత్వ పథకాల వినియోగంతో దీన్ని ఇతర ప్రాంతాల్లో కూడా విస్తరించవచ్చని సూచించారు.

చంద్రకాంత్ విజయ గాథ గ్రామీణ సమాజంలో ప్రేరణాత్మక ఉదాహరణగా మారింది. ఆయన విజయాన్ని చూసి అనేక రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అంగీకరించి, పంటల ఉత్పత్తి, ఆదాయ విభిన్నీకరణ, సుస్థిర నీటి వినియోగం వంటి మార్గాలను అనుసరిస్తున్నారు. దీని ఫలితంగా, వలస కార్మిక సమస్య తగ్గుతుంది, కుటుంబాల ఆర్థిక భద్రత పెరుగుతుంది మరియు గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. టాటా మోటార్స్ ఐవిడిపి వంటి సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు సామాజిక మార్పును స్థిరపరచడంలో కీలకంగా ఉంటాయి.

ఐవిడిపి ద్వారా చంద్రకాంత్ మరియు ఇతర రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని, వ్యవసాయ నైపుణ్యాలను సులభంగా అందుకునే అవకాశం పొందారు. డ్రిప్ ఇరిగేషన్, ఫార్మ్ పాండ్, సోలార్ ప్యానెల్ వంటి ఆధునిక సౌకర్యాలు, పంట ఉత్పత్తిని మెరుగుపరిచి నీటి వినియోగాన్ని సమర్థవంతంగా మార్చాయి. అలాగే బయో-గ్యాస్ యూనిట్, అగ్రో-ఫారెస్ట్రీ, చేపల వ్యవసాయం వంటి పద్ధతులు ఆదాయ విభిన్నీకరణకు దారితీసాయి, రైతుల ఆర్థిక స్వావలంబనకు సహాయపడ్డాయి. సామాజిక ప్రభావం కూడా విశేషం. రైతుల సంప్రదాయ చింతన, ఆర్థిక ఒత్తిడి తగ్గడంతో కుటుంబాల ఆత్మవిశ్వాసం పెరిగింది, పిల్లలకు విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి అవకాశాలు విస్తరించాయి. ఐవిడిపి ద్వారా గ్రామీణ సమూహాలు ఒక సమగ్ర మోడల్ ద్వారా అభివృద్ధి చెందుతున్నాయి, ఇది ఇతర గ్రామీణ ప్రాంతాల్లో కూడా పునరావృతం చేయదగిన ఒక ఆదర్శప్రాయమైన మార్గదర్శకం అవుతుంది.

## జాతీయ భారత్ మౌలిక సవాళ్లకు విద్యార్థుల ఆహ్వానం

NICMAR
Pune | Hyderabad | Delhi-NCR | Mumbai

భారతదేశ నిర్మాణ మౌలిక రంగంలో ఉన్న వాస్తవ సమస్యలకు వినూత్న పరిష్కారాలు కనుగొనే లక్ష్యంతో నిక్మార్ సంస్థ భారత్ నవ నిర్మాణ సవాలను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా సివిల్ ఇంజినీరింగ్, వాస్తుశిల్పం, ప్రణాళిక తదితర విభాగాల్లో చదువుతున్న తుది మరియు ఉప తుది సంవత్సర విద్యార్థులకు ఈ పోటీ అవకాశం కల్పిస్తుంది. ఉచిత నమోదు ద్వారా మూడు మంది విద్యార్థులతో బృందాలుగా పాల్గొని మౌలిక వసతుల సమస్యపై తమ ఆలోచనలను సమర్పించవచ్చు. కళాశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పలు దశల్లో జరిగే ఈ సవాలలో విజేతలకు రూపాయల ముప్పై లక్షల విలువైన బహుమతులు, దుబాయ్ పర్యటన, ల్యాప్‌టాప్‌లు తదితర ప్రోత్సాహకాలు లభిస్తాయి. పోటీ కాలమంతా నిపుణుల మార్గదర్శకం, కార్యశాలలు అందించబడుతూ దేశ అభివృద్ధికి తోడ్పడే ఆలోచనలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

## భవిష్యత్ నైపుణ్య వ్యవస్థలో ఫ్లిప్‌కార్ట్ భాగస్వామ్యం



భారతదేశ ఈ-వాణిజ్య మరియు లాజిస్టిక్స్ రంగాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఫ్లిప్‌కార్ట్ జాతీయ వృత్తి విద్యా శిక్షణ మండలితో కలిసి పనిచేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ, మూల్యాంకనం మరియు ధృవీకరణ వ్యవస్థలను బలోపేతం చేసి స్కిల్ ఇండియా కార్యక్రమానికి తోడ్పడనుంది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నైపుణ్య మార్గాలను రూపొందించడం, ఉపాధి అవకాశాలను పెంచడం, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల యువతకు ప్రయోజనం కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. ఈ సహకారంతో ఉద్యోగానికి సిద్ధమైన నైపుణ్య వంతులైన యువతను తయారు చేసి భారతదేశాన్ని భవిష్యత్‌కు సిద్ధమైన గ్లోబల్ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో సహాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## సమాజ బంధాల పండుగగా ఏఎస్బిఎల్ కుటుంబ దినోత్సవం



హైదరాబాద్‌లో నిర్వహించిన ఏఎస్బిఎల్ కుటుంబ దినోత్సవం ద్వారా గృహ యజమానులు మరియు వారి కుటుంబాలతో కలిసి విశ్వాసం, అనుబంధం, భాగస్వామ్య అభివృద్ధిని సంస్థ ఘనంగా జరుపుకుంది. సాంస్కృతిక ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు, వినోదాత్మక కార్యకలాపాలతో ఈ వేడుక సమాజ భావనను బలపరిచింది. సంస్థ వ్యవస్థాపకుడు ప్రజలే కేంద్రంగా ఉన్న పట్టణ రూపకల్పన, దీర్ఘకాలిక సమాజ నిర్మాణం తమ లక్ష్యమని వివరించారు. ఈ సందర్భంగా మానవ కేంద్రిత రూపకల్పనపై కొత్త విభాగం, ఆర్థిక పారదర్శకతకు చర్యలు, భవిష్యత్తులో ప్రజా లిస్టింగ్ లక్ష్యాలు, అలాగే కుటుంబాల మధ్య నిరంతర అనుసంధానానికి కొత్త సమాజ వేదికను ప్రకటిస్తూ, ఇళ్లు మాత్రమే కాదు శాశ్వతమైన సమాజాలను నిర్మించడమే తమ దృష్టి అని ఏఎస్బిఎల్ మరోసారి స్పష్టం చేసింది.

## ఒకే నిధిలో భారత రంగ నాయకుల పెట్టుబడి అవకాశం

ICICI PRUDENTIAL
LIFE INSURANCE

భారత ఆర్థిక వ్యవస్థలోని అనేక కీలక రంగాల్లో ముందంజలో ఉన్న సంస్థల్లో పెట్టుబడి కల్పించేందుకు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ జీవ బీమా సంస్థ కొత్త రంగ నాయకుల సూచిక నిధిని ప్రారంభించింది. ఈ నిధి దీర్ఘకాలిక సంపద సృష్టిని లక్ష్యంగా పెట్టుకున్న పెట్టుబడిదారులకు నియమావళి ఆధారిత, సరళమైన ఈక్విటీ పెట్టుబడి మార్గాన్ని అందిస్తుంది. విస్తృత రంగ వైవిధ్యంతో పాటు స్థిరమైన విధానాన్ని అనుసరించే ఈ నిష్క్రియ నిర్వహణ నిధి, మార్కెట్ ఒడిదుడుకుల మధ్య క్రమశిక్షణతో పెట్టుబడి కొనసాగించేందుకు సహాయపడుతుంది. యూనిట్ అనుసంధానిత బీమా పథకాలలో భాగంగా అందుబాటులో ఉన్న ఈ నిధి, పదవీ విరమణ, పిల్లల విద్య వంటి దీర్ఘకాలిక జీవన లక్ష్యాలను ఖర్చు మరియు పన్ను పరంగా సమర్థవంతంగా సాధించేందుకు తోడ్పడుతుంది.

## సాంకేతికతతో భారత క్రీడల్లో సమాన అవకాశాల సృష్టి

SAMSUNG

సామ్‌సంగ్ నిర్వహించిన సాల్వ్ ఫర్ టుమారో కార్యక్రమం ద్వారా భారత క్రీడల్లో ప్రాప్యత, సమావేశం మరియు సామాజిక మార్పు కోసం యువత వినూత్న సాంకేతిక పరిష్కారాలను ప్రతిపాదించింది. క్రీడా శిక్షణ, ప్రతిభ గుర్తింపు, దివ్యాంగులు మరియు ప్రత్యేక అవసరాలున్న పిల్లల భాగస్వామ్యాన్ని పెంపొందించే కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులు ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దేశవ్యాప్తంగా యువ ఆవిష్కర్తలు క్రీడలను అవకాశాల వేదికగా మార్చే ఆలోచనలతో ముందుకొచ్చి, పరిశోధన, మార్గదర్శకం మరియు ఆర్థిక సహాయంతో తమ ఆలోచనలను వాస్తవ రూపంలోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం గ్రామీణ మరియు చిన్న పట్టణాల యువతకు సైతం క్రీడా సాంకేతిక రంగంలో భాగస్వామ్యాన్ని కల్పిస్తూ, సమానత్వం మరియు సామాజిక బాధ్యతతో కూడిన భవిష్యత్ క్రీడా వ్యవస్థకు పునాది వేసింది.

## ద్రవ్యోల్బణ పతనంతో భారత షేర్లకు చారిత్రక గరిష్ఠాలు

PL Capital
PRABHUDAS LILLADHER
ASSET MANAGEMENT

ద్రవ్యోల్బణం చరిత్రలో కనిష్ఠ స్థాయికి చేరుకోవడం, దేశీయ ఆర్థిక వృద్ధిపై స్పష్టత పెరగడం, విలువలు సమతుల్యంగా మారడం కారణంగా భారత షేర్ మార్కెట్లు కొత్త గరిష్ఠాలను నమోదు చేశాయని ఆస్తి నిర్వహణ సంస్థ పేర్కొంది. వినియోగ ధరల పెరుగుదల గణనీయంగా తగ్గడంతో వడ్డీ రాయితీలపై అంచనాలు బలపడగా, దేశీయ వినియోగం, పన్ను వసూళ్లు మరియు తయారీ రంగ కార్యకలాపాలు ఆర్థిక బలాన్ని చూపించాయి. ప్రపంచ మార్కెట్లు అనిశ్చితిలో ఉన్నప్పటికీ భారత మార్కెట్ స్థిరత్వం, విధాన పరమైన విశ్వసనీయత మరియు దేశీయ పెట్టుబడి ప్రవాహాలు మెరుగ్గా నిలిచాయి. అయితే మొత్తం సూచీలు బలంగా పెరిగినప్పటికీ, విస్తృత మార్కెట్‌లో అన్ని షేర్ల భాగస్వామ్యం పరిమితంగానే ఉందని నివేదిక హెచ్చరిస్తూ, ముందున్న దశలో విస్తృత పునరుజ్జీవనానికి అవకాశాలు ఉన్నాయని సూచించింది.ప్రధాన సూచికలలో బలమైన ర్యాలీ ఉన్నప్పటికీ, పిఎల్ అసెట్ మేనేజ్‌మెంట్ మార్కెట్ భాగస్వామ్యం ఇరుకైనదిగా ఉందని హెచ్చరిస్తుంది, ఇది దాని పరిమాణాత్మక సూచికలలో హైలైట్ చేయబడిన ముఖ్యమైన అంశం. 12 నెలల ప్రాతిపదికన 22% స్టాకులు మాత్రమే నిఫ్టీ 50 కంటే మెరుగ్గా పనిచేస్తున్నాయి, అయితే 28% స్టాకులు మాత్రమే వాటి 50-రోజుల ఎక్స్‌పోనెన్షియల్ మూవింగ్ యావరేజ్ కంటే ఎక్కువగా ట్రేడవుతున్నాయి - రెండు మెట్రిక్‌లు చారిత్రాత్మకంగా క్షీణించిన స్థాయిలకు దగ్గరగా ఉన్నాయి. అదనంగా, దీర్ఘకాలిక సగటు 46%తో పోలిస్తే 23% స్టాకులు మాత్రమే సానుకూల రోలింగ్ ఆల్ఫాను ఉత్పత్తి చేస్తున్నాయి.

## డిజిటల్ మార్పుతో బ్యాంకింగ్ అనుభవం మెరుగుపరిచే భాగస్వామ్యం

asn bank | HCLTech

నెదర్లాండ్స్‌లోని ప్రముఖ రిటైల్ బ్యాంక్ ఏఎస్ఎన్ బ్యాంక్ తన డిజిటల్ మార్పును వేగవంతం చేయడానికి మరియు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి సాంకేతిక సంస్థ హెచ్‌సీఎల్‌టెక్‌తో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా సమాచార సాంకేతిక వ్యవస్థలను ఆధునీకరించడం, సేవలను సరళీకృతం చేయడం, ప్రక్రియలను స్వయంచాలకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. పరిశ్రమ అనుభవం కలిగిన సాంకేతిక పరిష్కారాల సహాయంతో బ్యాంక్ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా మారి, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన వ్యవస్థను నిర్మించనుంది. ఈ ఒప్పందం ద్వారా వినియోగదారులకు మెరుగైన, సులభమైన మరియు విశ్వసనీయమైన బ్యాంకింగ్ సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశ్యం.

## భారత మహిళల బ్లైండ్ క్రికెట్ సన్మానం




ఇండస్‌ఇండ్ బ్యాంక్ భారత మహిళల బ్లైండ్ క్రికెట్ జట్టును వారి మొదటి మహిళల టి20 బ్లైండ్ వరల్డ్ కప్ విజయానికి సన్మానించింది. బ్యాంక్, సమర్థనమ్ ట్రస్ట్ ఫర్ ద డిసేబుల్డ్ ఆధ్వర్యంలోని క్రికెట్ అసోసియేషన్ ఫర్ ద బ్లైండ్ ఇన్ ఇండియా తో కలిసి, జట్టుకు నాణ్యమైన శిక్షణ, ఆహార, కౌన్సెలింగ్, సరంజాములు మరియు ఆర్థిక మద్దతును అందిస్తూ, దృశ్య లోపంతో ఉన్న క్రీడాకారులకు మద్దతు ఇచ్చింది. సన్మాన కార్యక్రమంలో బ్యాంక్ ఎండి %ండ% సీఈఓ శ్రీ రాజీవ్ ఆనంద్ జట్టుకు నగదు బహుమతి సమర్పించి, వారి చరిత్రాత్మక విజయాన్ని ప్రశంసించారు. ఈ ప్రయత్నాలు భారత దృశ్య లోప క్రీడాకారుల అంతర్జాతీయ విజయాన్ని సాధించడంలో కీలకంగా నిలిచాయి.

## ఎన్ఎస్ఈ అకాలెమీ-హెచ్‌ఎల్‌టెక్ భాగస్వామ్యం




ఎన్ఎస్ఈ అకాడమీ మరియు హెచ్‌ఎల్‌టెక్ సంయుక్తంగా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ కోసం భవిష్యత్తు సిద్ధమైన ఉద్యోగ శక్తిని తయారు చేయడానికి సర్టిఫికేట్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ భాగస్వామ్యం ఫైనాన్స్, ఫిన్టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్‌సెక్యూరిటీ, డేటా ఇంజనీరింగ్ మరియు బిఎఫ్ఎస్ఐ రంగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా విద్యార్థులు మరియు వృత్తిపరులని భవిష్యత్తుకు తగిన సకిల్‌సెట్ తో తయారు చేస్తుంది. యూనివర్సిటీలు, కార్పొరేట్లు ఈ కార్యక్రమాలను తమ విద్యా మరియు అభ్యాస క్రమాలలో చేర్చుకోవచ్చు, తద్వారా భారతదేశం మరియు మేసా ప్రాంతంలో డిజిటల్ ఫైనాన్స్ విద్యకు మోడల్ సృష్టించబడుతుంది.

## వాతావరణ కాలుష్యం: భారతానికి ప్రజా ఆరోగ్య ప్రమాదం




హైదరాబాద్‌లోని "ఇలినెస్ టు వెల్‌నెస్" కాన్ఫరెన్స్‌లో నిపుణులు హెచ్చరిస్తూ, వాయు కాలుష్యం ఇప్పుడు కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాకుండా, భారతదేశ ఆర్థిక వృద్ధిని తగ్గించే, స్ట్రోక్, హృద్రోగాలు, శ్వాస సంబంధిత వ్యాధులు, న్యూరాలజికల్ సమస్యలు పెంచే ప్రజా ఆరోగ్య సవాలు అని పేర్కొన్నారు. దీర్ఘకాలిక కాలుష్యానికి గురైనవారు ప్రాడక్టివ్ జీవితం తగ్గిపోతుంది, వికలాంగతలు పెరుగుతాయి, ఆరోగ్య వ్యవస్థపై భారం పెరుగుతుంది. ప్రత్యేకంగా మేధో సంబంధిత వ్యాధులు, స్ట్రోక్, అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి న్యూరాలజికల్ సమస్యలు కూడా కాలుష్యంతో సంబంధం కలిగి ఉన్నట్లు సూచనలున్నాయి. నిపుణులు ఎన్‌సిఏపి, వాహన ఉత్సర్గ నియంత్రణ, విద్యుత్తు వాహనాలు, పర్యావరణ హరిత విస్తరణ వంటి చర్యలపై దృష్టి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక పరిష్కారం సాధ్యమని సూచించారు.

## స్వయంకృషి పారిశ్రామికవేత్తల శక్తిని చాటిన తాజా జాబితా

FIRST Private
Private Banking by IDFC FIRST Bank

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ ప్రైవేట్ బ్యాంకింగ్ మరియు హురున్ ఇండియా కలిసి ఈ శతాబ్దంలో స్థాపితమైన భారతదేశంలోని అత్యంత విలువైన రెండువందల స్వయంకృషి సంస్థల జాబితాను విడుదల చేశాయి. ఈ జాబితాలోని సంస్థల సమిష్టి విలువ అనేక లక్షల కోట్ల రూపాయలకు చేరుకొని దేశ ఆర్థికాభివృద్ధిలో కొత్త తరం పారిశ్రామికవేత్తల పాత్రను స్పష్టంగా చూపుతోంది. బెంగళూరు, ముంబై, న్యూఢిల్లీ వంటి నగరాలు ప్రధాన కేంద్రాలుగా నిలవగా, ఆర్థిక సేవలు, సాఫ్ట్‌వేర్, ఆరోగ్య సంరక్షణ, రిటైల్ రంగాలు ముందంజలో ఉన్నాయి. తక్కువ కాలంలోనే భారీ సంస్థలను నిర్మించిన ఈ ఉత్సాహంమకర్తలు ఉపాధి సృష్టి, ఆవిష్కరణలు, దేశ నిర్మాణంలో కీలకంగా మారారని నివేదిక వెల్లడిస్తూ, భారత పారిశ్రామిక వ్యవస్థ భవిష్యత్తుపై విశ్వాసాన్ని మరింత బలపరిచింది.

## భారత వ్యవసాయం భవిష్యత్తు కిసాన్ దివస్




కిసాన్ దివస్ 2025 సందర్భంగా ఫైఫా వేడుకలో, భారత రైతులు దేశపు ఆహార భద్రతకు కీలక పాత్ర వహిస్తున్నారని హైలైట్ చేసింది. 2050 నాటికి 1.6 బిలియన్ల ప్రజలకు ఆహారం అందించాలంటే 70% పెరుగుదల అవసరం. ఫైఫా వైట్ పేపర్ ప్రకారం, రైతుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి నాలుగు ప్రధాన స్తంభాలు సూచించబడ్డాయి: (1) పర్మాకల్చర్ వ్యవసాయాన్ని 5 మిలియన్ హెక్టర్లలో విస్తరించడం, (2) 50 అగ్రి-ఎక్స్పోర్ట్ జోన్లతో ఎగుమతులను యుఎస్డి 100 బిలియన్‌కు పెంపొందించడం, (3) దేశీయ విత్తన వర్గాలను విస్తరించి 100 క్లైమేట్-రెసిలియెంట్ నాన్-జిఎంఓ పంటలను అభివృద్ధి చేయడం, మరియు (4) ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవసాయ రుణాలను 50 మిలియన్ చిన్న మరియు సుదూర రైతులకు అందించడం. ఈ వ్యూహం భారత వ్యవసాయాన్ని ఆధునిక, స్థిరమైన, గ్లోబల్ ప్రాతిపదికన లాభదాయక వ్యవస్థగా మారుస్తుంది, రైతులను సాధికారత చేస్తుంది మరియు భవిష్యత్తులో ఆహార భద్రతను భరోసా చేస్తుంది.

## చైనీస్ వోక్ శీతాకాల సందడి ఆఫర్




చైనీస్ వోక్ డిష్‌లను రూ. 149 మాత్రమే ధరలో అందించే "వోక్ వింటర్ ఫీస్ట్" ను డిసెంబర్ 1921, 2025 నాటికి భారతదేశంలోని అన్ని అవుట్లెట్స్‌లో ప్రారంభించింది. ఈ మూడు రోజుల ప్రత్యేక ఆఫర్‌లో డైన్-ఇన్ మరియు టేక్‌వే కోసం పూర్తి మెనూ యాక్సెస్ అందిస్తుంది. శీతాకాలంలో కుటుంబ సంతోషం, మిత్రులతో భోజనం మరియు స్పైసీ ఫుడ్స్‌కు ప్రాధాన్యతను పరిగణలోకి తీసుకొని, ఈ క్యాంపెయిన్ కొత్త కస్టమర్లను ఆకర్షించడమే కాక, అన్ని వయసుల వారికీ చైనీస్ వోక్ ఫేవరిట్స్‌ను సరసమైన ధరలో అందించే విధంగా రూపొందించబడింది. ప్రచారానికి అనుసరణగా, ఈ వింటర్ ఫీస్ట్ డిసెంబరులో బ్రాండ్ ఇమేజ్ మరియు వినియోగదారుల రంజన్‌ను మరింత పెంచుతుంది.

# అక్రమ వలసలకు కాంగ్రెస్ సాయం




● బంగ్లాదేశీయులు భారత్‌లోకి వచ్చేందుకు సహాయం ● కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేడన్న ప్రధాని ● రూ.10,601 కోట్లతో నిర్మించనున్న యూరియా ప్లాంట్‌కు మోడీ శంకుస్థాపన ● ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ కాంగ్రెస్ పట్టించుకోలేదని ధ్వజం

న్యూఢిల్లీ : దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లా దేశీయులు భారత్లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగఢ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్ 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు.అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్ చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి.

--నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి : ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్తిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది. అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోంది. అని నరేంద్ర మోదీ అన్నారు. అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అంతకుముందు అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. పశ్చిమ బొరగావ్‌లో స్వాహిద్ స్మారకాన్ని సందర్శించిన మోదీ, అసోం ఉద్యమంలో అమరులైన 860 మందికి నివాళులు అర్పించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అమరుల వివరాలను ప్రధానికి వివరించారు.

# పరీక్ష పే చర్చా కోసం 1.27 కోట్ల రిజిస్ట్రేషన్లు




న్యూఢిల్లీ: విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడిని తగ్గించి.. వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమం 'పరీక్షా పే చర్చ'.. దీనికి సంబంధించిన తొమ్మిదో ఎడిషన్ నిర్వహణకు రంగం సిద్ధమైంది. 2026 జనవరిలో జరగనున్న ఈ ముఖాముఖి కార్యక్రమం కోసం దేశవ్యాప్తంగా భారీ స్పందన లభిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం.. ఇప్పటివరకు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రికార్డు స్థాయిలో మొత్తం 1,27,38,536 మంది రిజిస్టర్ చేసుకున్నారు.ఈ ఏడాది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అత్యంత వేగంగా సాగుతోంది. మొత్తం దరఖాస్తుదారుల్లో విద్యార్థుల సంఖ్యే అధికంగా ఉంది. సుమారు 1,18,22,663 మంది విద్యార్థులు, 8,04,094 మంది ఉపాధ్యాయులు, 1,11,779 మంది తల్లిదండ్రులు ఇప్పటివరకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. జనవరి 2026లో జరగనున్న ఈ ప్రధాన కార్యక్రమంలో ప్రధాని మోదీ విద్యార్థులతో నేరుగా మాట్లాడి.. పరీక్షల భయాన్ని ఎలా అధిగమించాలో సూచనలు చేయనున్నారు.6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, అలాగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హులు అవుతారు. ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 11, 2026 లోపు అధికారిక వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులు నేరుగా తమ వివరాలతో లేదా తమ ఉపాధ్యాయుల లాగిన్ ద్వారా పేరు, ఫోన్ నంబర్ ఉపయోగించి రిజిస్టర్ చేసుకోవచ్చు. నమోదు చేసుకున్న అభ్యర్థులందరికీ ప్రభుత్వం నుంచి పార్టిసిపేషన్ సర్టిఫికేట్ అందజేయనున్నారు.ఈ కార్యక్రమం కోసం పార్టిసిపెంట్లను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం ఒక మల్టిపుల్ ఛాయిస్ క్వశ్చన్ పోటీని నిర్వహిస్తోంది. మై గావ్ పోర్టల్ వేదికగా ఈ పోటీ జనవరి 11 వరకు కొనసాగుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ వేదిక ద్వారా ప్రధానిని అడగాలనుకునే ప్రశ్నలను సమర్పించవచ్చు. ఎంపిక చేసిన ప్రశ్నలను ప్రధాన కార్యక్రమం రోజున ప్రధాని మోదీకి అడిగే అవకాశం కల్పిస్తారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఈ పరీక్షా పే చర్చను ఏటా నిర్వహిస్తున్నారు. దీని మొదటి ఎడిషన్ 2018 ఫిబ్రవరిలో ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో ప్రారంభమైంది. అప్పటి నుండి ప్రతి ఏడూ బోర్డు పరీక్షలకు ముందు ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. విద్యార్థుల సందేహాలను తీరుస్తూనే.. చదువును ఒక పండుగలా ఎలా జరుపుకోవాలో మోదీ ఈ వేదిక ద్వారా చక్కగా వివరిస్తారు.

# దక్షిణాఫ్రికాలో రెండో సామూహిక కాల్పుల ఘటన



### బార్లో ఉన్న వ్యక్తులపై 12మంది దుండగులు కాల్పులు

ఘటనలో 9 మంది మృతి లం సృష్టించాయి. జోహన్నెస్బర్గ్లో ఓ సాయుధుడు జరిపిన కాల్పుల్లో 9మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది గాయపడ్డారు. కాల్పుల చప్పుడుతో భయాందోళనకు గురైన ప్రజలు పరుగులు తీశారు. ప్రస్తుతం నిందితులు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, జొహన్నెస్బర్గ్ శివారులోని బెకర్స్డాల్ టౌన్షిప్లో ఈ ఘటన జరిగింది. నగరానికి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోల్డ్ మైనింగ్ ఏరియా బెక్కర్స్డాల్లో ఆదివారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో ఈ దారుణం జరిగింది. సుమారు 12 మంది దుండగులు రెండు వాహనాల్లో వచ్చి బార్లో ఉన్న వ్యక్తులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. తొలుత మృతుల సంఖ్యను వెల్లడించలేదు కానీ, తర్వాత 9 మంది మృతి చెందగా, 10 మంది తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మృతుల్లో బార్ వెలుపల వేచి ఉన్న ఓ క్యాబర్ డ్రైవర్ ఉన్నట్లు ప్రావిన్షియల్ పోలీసు కమిషనర్ మేజర్ జనరల్ పేర్కొన్నారు.అయితే కాల్పులు జరిపి పారిపోతున్న సమయంలోనూ దుండగులు రోడ్డుపై ఉన్న వారిపై కూడా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. కాల్పుల చప్పుడుతో భయాందోళనకు గురైన ప్రజలు పరుగులు తీశారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడించారు. కాల్పులకు కచ్చితమైన కారణం తెలియరాలేదన్నారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తాజా కాల్పుల నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు.

**హాస్టల్లోకి చొరబడి కాల్పులు :** ఈ నెలలో కాల్పులు ఘటన ఇది రెండోసారి. డిసెంబర్ 6న జొహన్నెస్బర్గ్లోని పిట్రోరియా సమీంలో కూడా కాల్పులు జరిగాయి. తెల్లవారుజామున 4 గంటల సమయంలో ముగ్గురు దుండగులు ఓ హాస్టల్లోకి ప్రవేశించి విచక్షణరహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రును ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో మూడేళ్ల చిన్నారి ఉంది. అక్రమంగా మద్యం విక్రయించే ప్రాంతాల్లో ఈ కాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు.ఇక పోలీసుల గణంకాల ప్రకారం, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో దక్షిణాఫ్రికాలో రోజూ సగటున 63 మంది హత్యకు గురయ్యారు. చిన్న చిన్న గొడవలు, దొంగతనాలు, హింసలే ఈ మరణాలకు కారణమయ్యాయి. 2024 సెప్టెంబర్లో తూర్పు కేప్ ప్రావిన్స్లోని ఒకే కుటుంబానికి చెందిన 18 మంది కాల్చి చంపారు. అదే ఇటీవల జరిగిన అత్యంత ఘోరమైన ఘటనల్లో ఒకటి. అయితే కఠినమైన చట్టాలు ఉన్నప్పటికీ పెద్ద సంఖ్యలో అక్రమ తుపాకులు చెలామణిలో ఉండటమే ఈ ఘటనకు ప్రధాన కారణమని అంటున్నారు.

**బోండీ బీచ్లో కాల్పులు :** ఇటీవల సిడ్నీలోని బోండీ బీచ్లో హనుక్కా వేడుకలు జరుపుకుంటున్నవారిపై ఉగ్రవాదులు కాల్పులు ఘటన జరిగింది. ఈ క్రమంలోనే హనూకా ప్రారంభానికి సూచికగా బోండీ బీచ్లో 'చానుకా బై ద సీ' కార్యక్రమాన్ని నిర్వహించగా, దీనికి పెద్ద సంఖ్యలో యూదులు హాజరయ్యారు. వారు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో నల్లటి ముసుగులు ధరించిన ఇద్దరు దుండగులు బోండీ పెవిలియన్ పక్కన ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకుని కాల్పులు జరిపారు.

ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. కాల్పులు జరిపిన సాజిద్ అక్రమ్, నవీద్ అక్రమ్లు తండ్రీకొడుకులని పోలీసులు గుర్తించారు. సాజిద్ స్థానికంగా పండ్ల దుకాణం నడుపుతుండగా, నవీద్ రెండు నెలల కిందటే ఉద్యోగం కోల్పోయినట్లు వెల్లడించారు. చేపల వేటకు వెళ్తున్నామని వీరిద్దరూ కుటుంబసభ్యులకు చెప్పినట్లు దర్యాప్తులో తేలింది. పోలీసులు జరిపిన కాల్పుల్లో సాజిద్ చావగా, నవీద్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పాకిస్తాన్‌కు ప్రపంచ బ్యాంకు సాయం




●700 మిలియన్ డాలర్ల సహాయం అందజేత ●పాకిస్తాన్ సమగ్ర అభివృద్ధికి భారీ రుణాలు మంజూరు ●రుణాలు సమర్థవంతంగా, పారదర్శకంగా వాడాలని సూచన

లాహోర్: ప్రపంచ బ్యాంక్ శనివారం (డిసెంబర్ 20న) పాకిస్తాన్కు గుడ్ న్యూస్ చెప్పింది. పాక్లో ఆర్థిక స్థిరత్వానికి మద్దతు ఇవ్వడానికి, ప్రజా సేవల సరఫరాను మెరుగుపరచడానికి ఉద్దేశించిన కార్యక్రమం కింద 700 మిలియన్ అమెరికన్ డాలర్ల (సుమారు 70 కోట్ల డాలర్లు) ఆర్థిక సహాయాన్ని వరల్డ్ బ్యాంక్ ఆమోదించింది.పాకిస్తాన్ వార్తాపత్రిక డాన్ నివేదిక ప్రకారం, ప్రపంచ బ్యాంక్ అందించిన ఆర్థిక సహాయం పబ్లిక్ రిసోర్సెస్ ఫర్ ఇంక్లూజివ్ డెవలప్మెంట్-మల్టీఫేజ్ ప్రోగ్రామాటిక్ అప్రోచ్ కింద విడుదల చేసింది. ఇది మొత్తం 1.35 బిలియన్ అమెరికన్ డాలర్ల వరకు నిధులను అందించగల ఒక ఫ్రేమ్వర్క్.

**ఈ డబ్బును పాకిస్తాన్ ఎక్కడ ఉపయోగిస్తుంది?**

నివేదిక ప్రకారం, ప్రపంచ బ్యాంక్ ఆమోదించిన 700 మిలియన్ డాలర్లలో, 600 మిలియన్ డాలర్లు ఫెడరల్ స్థాయి పథకాలకు వాడతారు. మిగిలిన 100 మిలియన్ డాలర్లు సింధ్ ప్రావిన్షియల్ కార్యక్రమానికి కేటాయించనున్నారు. ఆగస్టులో పంజాబ్లో ప్రాథమిక విద్యను మెరుగుపరచడానికి ప్రపంచ బ్యాంక్ ఇచ్చిన 47.9 మిలియన్ డాలర్ల గ్రాంట్ తర్వాత ఈ ఆమోదం లభించింది

**ప్రపంచ బ్యాంక్ విడుదల చేసిన ప్రకటనలో ఏముంది?**

ప్రపంచ బ్యాంక్ విడుదల చేసిన ఒక ప్రత్యేక ప్రకటనలో పాకిస్తాన్ కోసం బ్యాంక్ కంట్రీ డైరెక్టర్ బోలోర్మా అమగబజార్ మాట్లాడుతూ, "పాకిస్తాన్ సమగ్ర, స్థిరమైన అభివృద్ధి మార్గానికి దేశీయ వనరులను ఎక్కువగా సమీకరించడం.. వాటిని సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజలకు ఫలితాలను ఇచ్చేలా ఉపయోగించడం చాలా ముఖ్యం" అని అన్నారు. బోలోర్మా అమగబజార్ మాట్లాడుతూ "ఎంపిఏ ద్వారా, బ్యాంక్ ఫెడరల్ ప్రభుత్వం, సింధ్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోంది. తద్వారా పాఠశాలలు, క్లినిక్లకు మరింత ఊహించదగిన నిధులు, మరింత న్యాయమైన పన్ను వ్యవస్థ మరియు నిర్ణయం తీసుకోవడానికి బలమైన డేటా వంటి స్పష్టమైన ఫలితాలు వస్తాయి. దీనితో పాటు ప్రాథమిక, సామాజిక, వాతావరణ పెట్టుబడులను రక్షించడంతో పాటు ప్రజా విశ్వాసాన్ని బలోపేతం చేయడం జరుగుతుంది"

**రాజకీయ జోక్యం వల్ల పెట్టుబడులు ప్రభావితం**

పాకిస్తాన్ కోసం ప్రపంచ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ టోబియాస్ అఖ్తర్ హక్ మాట్లాడుతూ, పాకిస్తాన్ ఆర్థిక పునాదిని బలోపేతం చేయడం విస్తృత ఆర్థిక స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, ఫలితాలను అందించడానికి, సంస్థలను బలోపేతం చేయడానికి అవసరమని అన్నారు. ఆయన మాట్లాడుతూ "%ా=×ణ-వీూా% ద్వారా మేము ఒక స్థిరమైన, జాతీయ స్థాయి విధానాన్ని ప్రారంభిస్తున్నాం. ఇది ఆర్థిక పరిధిని విస్తరించడానికి, మానవ మూలధనం, వాతావరణ స్థితిస్థాపకతలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి మద్దతు ఇస్తుంది. ఆదాయ పరిపాలన, బడ్జెట్ అమలు, గణాంక వ్యవస్థలను బలోపేతం చేయడంలో సంస్కరణలకు ఊతమిస్తోంది. ఈ సంస్కరణలు వనరులు నేరుగా క్షేత్రస్థాయికి చేరేలా, పాకిస్తాన్ అంతటా ప్రజలకు మరింత సామర్థ్యం, బాధ్యతతో మెరుగైన ఫలితాలను అందించేలా చూస్తాయి" అన్నారు.

## 26 నుంచి రైల్వే ఛార్జీల పెంపు




న్యూఢిల్లీ : టికెట్ ధరలను పెంచుతూ భారతీయ రైల్వేశాఖ ప్రకటన చేసింది . ఇవి డిసెంబరు 26 నుంచి అమల్లోకి రానున్నాయి. పెరుగుతున్న ఖర్చులను బ్యాలెన్స్ చేస్తూనే.. ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.తాజా మార్పుల ప్రకారం.. లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఆర్డినరీ క్లాస్లో 215 కి.మీల కంటే తక్కువ దూరం ప్రయాణికులకు ఎలాంటి ఛార్జీలు పెంచలేదు. అంతకంటే ఎక్కువ దూరం వెళ్లే.. ఆర్డినరీ క్లాస్ రైలు టికెట్ ధర కిలోమీటరకు 1 పైసా చొప్పన పెంచింది. మెయిల్/ఎక్స్ప్రెస్ ఏసీ, నాన్-ఏసీ రైళ్లలో కిలోమీటరకు 2 పైసలు చొప్పున ఛార్జీలు పెంచింది. ఇక నాన్-ఏసీ ట్రైన్లో 500 కి.మీ దూరం ప్రయాణించే వారు అదనంగా రూ.10 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 26 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి.

## కరీబియన్ తీరంలో ఉద్రిక్తతలు



● వెనెజువెలా రెండో ఆయిల్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్న అమెరికా ● మదురో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంలో అమెరికా దూకుడు ● రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు

వాషింగ్టన్ : అమెరికా, వెనెజువెలా దేశాల మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్నాయి. నికోలస్ మదురో ప్రభుత్వాన్ని ఆర్థికంగా దెబ్బతీసేందుకు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన టోటల్ బ్లాకేడ్ అమెరికా వేగంగా అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. తాజాగా వెనెజువెలా రెండో చమురు ట్యాంకర్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంది. ఇది తమ కోస్ట్ గార్డ్ పనే అని అమెరికా సైతం ధ్రువీకరించింది. ఈ ట్యాంకర్‌ను 'కన్సెంటెడ్ బోర్డింగ్' విధానంలో స్వాధీనం చేసుకున్నట్లు అమెరికా అధికారులు తెలిపారు. ట్యాంకర్ స్వచ్ఛందంగా ఆగి, అమెరికా బలగాలు నౌకపైకి ఎక్కేందుకు అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఆపరేషన్ జరిగిన కచ్చితమైన ప్రాంతాన్ని మాత్రం అధికారులు వెల్లడించలేదు. ఈ చర్యకు కోస్ట్ గార్డ్ నేతృత్వం వహించిందని తెలిపారు.గత పది రోజుల్లోనే రెండో చమురు నౌకను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడంతో కరేబియన్ సముద్ర తీరంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. వెనెజువెలాకు వెళ్లే, అక్కడి నుంచి బయలుదేరే ఆయిల్ ట్యాంకర్లన్నిటిపై 'బ్లాకేడ్ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల విధించిన విషయం తెలిసిందే. వెనెజువెలా అధ్యక్షుడు నికోలాస్ మదురో ప్రభుత్వం నార్కో-టెర్రరిజానికి పాల్పడుతోందన్న ఆరోపణలతో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా చెబుతోంది.రెండో ఆయిల్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకోవడంపై అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయమ్ ఎక్స్ వేదికగా స్పందించారు. హెలికాప్టర్ ద్వారా నౌకపై బలగాలు దిగుతున్న వీడియోను ఎక్స్ వేదికగా విడుదల చేశారు. "నార్కో టెర్రరిజానికి నిధులు సమకూర్చే అక్రమ చమురు రవాణాను అడ్డుకునేందుకు అమెరికా తన చర్యలను కొనసాగిస్తుంది" అని క్రిస్టీ నోయమ్ తెలిపారు.

**వెనెజువెలా చమురు ఎగుమతులపై తీవ్ర ప్రభావం**

గతవారం స్కిప్పర్ అనే భారీ నౌకను అమెరికా కమాండోలు స్వాధీనం చేసుకున్నారు. అందులో దాదాపు 20 లక్షల బ్యారెళ్ల ముడి చమురు ఉన్నట్లు సమాచారం. తాజాగా అదే స్థాయిలో చమురు ఉన్న సెంచరీస్ అనే భారీ చమురు ట్యాంకర్‌ను అదుపులోకి తీసుకుంది. ఈ క్రమంలో అమెరికా చర్యలు వెనెజువెలా చమురు ఎగుమతులపై తీవ్ర ప్రభావం.




వీబీ-జీ రామ్ జీ' బిల్లుకు

# రాష్ట్రపతి ఆమోదం

● ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ స్థానంలో కొత్త పథకం తెచ్చిన కేంద్రం ● హడావుడిగా బిల్లులకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమన్న విపక్షాలు ●శీతా కాల పార్లమెంటు సమావేశాలలో నిరసనల హోరు




డిల్లీ: 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైనవారికి ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. గతంలో 100 రోజుల పని హామీ కల్పించిన మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో దీనిని తీసుకొచ్చారు.ఇటీవల జరిగిన శీతాకాల సమావేశాల్లో విపక్షాల నిరసనల నడుమే ఈ బిల్లు ఉభయసభల ఆమోదం పొందింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావుడిగా బిల్లులకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమంటూ విపక్షాలు ఉభయసభల్లోనూ నిరసన తెలిపాయి. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' (ఎంజీనరేగా) చట్టాన్ని రద్దుచేయడం సరికాదంటూ ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి బిల్లు ప్రతుల్ని చించి విసిరేశాయి. రూ.10-11 లక్షల కోట్లను కేవలం కూలీలకిచ్చే వేతనాలపై ఖర్చుపెట్టడం కాకుండా శాశ్వత ఆస్తుల్ని సమకూర్చాలనే ఉద్దేశంతో, ఎంతో లోతుగా చర్చించాకే బిల్లు తయారుచేశామని కేంద్ర మంత్రి చౌహాన్ విపక్షాలకు వివరణ ఇచ్చారు.

భర్త తన భార్యను ఖర్చుల

# లెక్కలడగటం క్రూరత్వం కాదు

● హైదరాబాద్‌కు చెందిన భార్యాభర్తల వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు ● ఎఫ్ ఐఆర్ కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం



ఢిల్లీ : భర్త తాను ఇచ్చిన నగదుకు సంబంధించి భార్యను లెక్కలడగడం క్రూరత్వం కిందికి రాదని సుప్రీంకోర్టు వెల్లడించింది. అమెరికాలో సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్న భర్త, ఆయన కుటుంబ సభ్యులపై హైదరాబాద్‌లో ఉంటున్న ఓ మహిళ 2022 సంవత్సరంలో సరూర్‌నగర్ ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేస్తూ ఇచ్చిన తీర్పులో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు అభిప్రాయం వ్యక్తం చేసింది.

**ప్రతి పైసాకూ లెక్క అడుగుతారు :** సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు అయిన వీరిద్దరికీ 2016లో వివాహం అయింది. అమెరికాలో 2019 వరకు కలిసి ఉన్నారు. అక్కడే ఓ బాబు జన్మించాడు. ఆ తరువాత ఇద్దరి మధ్య గొడవ తలెత్తడంతో ఆమె కుమారుడిని తీసుకొని హైదరాబాద్‌లోని పుట్టింటికి వచ్చారు. దాంపత్య హక్కుల పునరుద్ధరణ కోరుతూ 2022లో ఆమెను అమెరికాకు తిరిగి రావాలని భర్త నోటీసు పంపారు. ఆ వెంటనే భార్య అతనితో పాటు, అతని కుటుంబ సభ్యులపై గృహ హింస, వరకట్న వేధింపుల నిరోధక చట్టం కింద సరూర్‌నగర్ స్టేషన్‌లో కంప్లైంట్ చేశారు. తాను భారత్‌కు తిరిగి వచ్చిన తరువాత భర్త తనకు, తన బిడ్డకు ఆర్థికంగా సాయం చేయడం లేదు. కుటుంబ అవసరాల కోసం ఎప్పుడు డబ్బు అడిగినా ప్రతి పైసాకూ లెక్క అడుగుతారు. భారత్లో ఉన్న తన తల్లిదండ్రులకు మాత్రం రూ.లక్షలు పంపుతారు అని అందులో పేర్కొన్నారు.

**ఎఫ్‌ఆర్ కొట్టివేత :** దీని తరువాత పోలీసులు అతనికి వ్యతిరేకంగా లుకౌట్ నోటీసుల జారీతో పాటు, అతను, అతని కుటుంబసభ్యులకు వ్యతిరేకంగా ఛార్జిషీట్ దాఖలు చేశారు. భర్త రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా అక్కడా చుక్కెదురైంది. దాంతో అతను సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీనిపై విచారించిన కోర్టు ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడంతో పాటు సెక్షన్ 498ఏ కింద ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలో స్పష్టం చేసింది.

**ఎఫ్‌ఆర్‌లో భార్య చేసిన "ఆరోపణలు నిర్ాధారంగా ఉన్నాయి :** మహిళను ఆత్మహత్యకు ఉసిగొల్పేలా వ్యవహరించడమో, ప్రాణానికో, ఆరోగ్యానికో (మానసికంగా, భౌతికంగా) తీవ్ర హాని తలపెట్టడమో, నగదు, ఆస్తుల కోసం మహిళను వ్యక్తిగతంగానో, లేదంటే ఆమె సంబంధీకులను వేధించడమో మాత్రమే ఐపీసీ సెక్షన్ 498 ఏ ప్రకారం క్రూరత్వం కిందికి వస్తుంది. వరకట్న నిషేధ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం కట్నం పుచ్చుకోవడం, ఇవ్వడం నేరం. అందుకు కారకులైన వారికి కనీసం 5 సంవత్సరాల జైలు, రూ.15,000 కానీ, లేదంటే కట్నం విలువంత కానీ జరిమానా విధించడానికి వీలుంది. పరోక్షంగా, ప్రత్యక్షంగా కట్నం డిమాండ్ చేసిన వారికి 6 నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు జైలు, రూ.10,000 వరకు జరిమానా విధించడానికి ఇదే చట్టంలోని సెక్షన్ 4 వీలు కల్పిస్తోంది.అందువల్ల వరకట్న వేధింపులకు, గృహ హింసకు సంబంధించిన కంప్లైంట్ పరిశీలించేటప్పుడు కోర్టులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ఈ కేసులో భర్తపై మహిళ చేసిన ఆరోపణలు రోజు వారీ సంసారంలో జరిగే కీచులాటల్లాగానే కనిపిస్తున్నాయి. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్రూరత్వం కింద పరిగణించడానికి వీలులేదు. అమెరికాలో ఉంటున్న భర్త తన కుటుంబ సభ్యులకు నగదు పంపడాన్ని అపార్థం చేసుకోవడానికి వీలులేదు. భర్త లెక్కలడగడం క్రూరత్వ నిర్వచన పరిధిలోకి రాదు. తాను గర్భవతిగా ఉన్నప్పుడు భర్త సరిగా చూసుకోలేదని, కాన్పు అయిన తరువాత లావు తగ్గమని వేధించాడని భార్య ఆరోపిస్తున్నారు. ఒకవేళ వాస్తవమే అనుకున్నా, అది సదరు వ్యక్తి గుణాన్ని ప్రతిబింబిస్తుంది తప్పితే క్రూరత్వం కిందికి రాదు. ఎఫ్ఐఆర్‌లో భార్య చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయి అని సుప్రీంకోర్టు పేర్కొంది.

## మహారాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం

ముంబై: మహారాష్ట్ర లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. బీజేపీ సారథ్యంలోని మహాయుతి విపక్ష మహావికాస్ అఘాడి ఈ ఎన్నికల్లో పోటీ పడగా, మహాయుతి కూటమి ముఖ్యంగా బీజేపీ తిరుగులేని అధిక్యత చాటుతోంది. మొత్తం 288 స్థానిక సంస్థలకు (246 మున్సిపల్ కౌన్సిళ్లు, 42 నగర పంచాయతీలు) రెండు దశలుగా డిసెంబర్ 2, డిసెంబర్ 20న పోలింగ్ జరుగగా, ఆదివారం ఉదయం 10 గంటలకు కౌంటింగ్ మొదలైంది.మధ్యాహ్నం 3 గంటల వరకూ వెలువడిన ఫలితాల సరళి ప్రకారం, మహాయుతి కూటమి 214 స్థానాల్లో గెలుపును ఖాయం చేసుకోగా, బీజేపీ 118 స్థానాల్లో ఆధిక్యత కొనసాగిస్తోంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 59 స్థానాల్లో, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 37 స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నాయి. విపక్ష మహాకుటమి 49 స్థానాల్లో ఆధిక్యతలో ఉంది. కూటమిలోని కాంగ్రెస్ 32 స్థానాల్లో అధిక్యత సాగిస్తోంది.కాగా, ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే జనవరి 15న జరిగే బీఎంసీ సహా 29 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని.



# మహాలక్ష్మితో లాభాల్లోకి ఆర్టీసీ

● మహాలక్ష్మల ప్రయాణానికి ప్రత్యేక కార్డులు ● పీఎం ఈ -డ్రైవ్ కింద నిజామాబాద్, వరంగల్ పట్టణాలకు 100 ఎలక్ట్రిక్ బస్సులు ● విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు బుక్స్, యూనిఫామ్స్, షూస్ ● రజక, నాయి బ్రాహ్మణ కులవృత్తుల ఉచిత విద్యుత్ బిల్లుల విడుదల : ఉప ఉఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అదే విధంగా ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ హాస్టళ్లలోని నిరుపేద విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కాస్మోటిక్, మెస్ చార్జీల బిల్లులను చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆదివారం నాడు ప్రజాభవన్ లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఇతర జాయింట్ ట్రాన్స్ పోర్ట్ అధికారులు, ఎంజెపి కార్యదర్శి సైదులు, బీసీ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసి బలోపేతం చేసేందుకు, కార్మికులను ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి కీలకమైన చర్యలను తీసుకుంటోందని అన్నారు. ముఖ్యంగా ఆడబిడ్డలకు బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లభాల్లోకి వచ్చిందని అన్నారు. అంతేగాక మహిళా సంఘాల నుంచి రుణాలు తీసుకోవడంతో పాటుగా, ప్రభుత్వం అందించిన సహాకారంతో సంస్థకు కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. అంతేకాక బస్ డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ ల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం సహకారం అందిస్తోందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటుగా సంస్థ స్వతహాగా నూతనంగా ఆదాయా మార్గాలను అన్వేషించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఆర్టీసీ లో మహాలక్ష్మీ పథకం కింద ఇప్పటి వరకు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు జరగాయి. మహాలక్ష్మీ పథకం వల్ల మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీలో పీఎఫ్ బకాయిలు రూ. 1400 కోట్లు ఉండగా.. ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ. 660 కోట్లకు తగ్గించినట్లు ఆయన చెప్పారు. అలాగే సీసీఎస్ బకాయిలు గతంలో రూ.600 కోట్లు ఉండగా ప్రజాప్రభుత్వం వచ్చాక.. రూ.373 కోట్లకు తగ్గించినట్లు తెలిపారు. ఆర్టీసీ లో మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కోసం సెంట్రల్ ఫర్ గుడ్ గుడ్ గవర్నెన్ తో ఒప్పందం చేసుకొని ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని అధికారులను బట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ కార్డులు తెలంగాణలోని ప్రతి మహిళకు చేరాలని అధికారులకు ఆయన సూచించారు.ఆర్టీసీలో పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ లో 2800 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని వీటికి చార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పీఎం ఈ -డ్రైవ్ కింద నిజామాబాద్ వరంగల్ పట్టణాలకు 100 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫామ్స్, బుక్స్, షూస్ పంపిణీ చేయాలని అందుకు సంబధించిన నిధులు విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ సుల్తానియా ను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశించారు. నాయి బ్రాహ్మణ, రజకకుల సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్తుకు సంబంధించిన బకాయిలు లేకుండా చూస్తూ నెల వారిగా ఎప్పటికప్పుడు విడుదల చేయాలని అధికారులు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజాప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఒకేసారి వంద ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసిందని చెప్పారు. గతంలో ఎంజేపిలో 327 గురుకులాలకు కేవలం 26 గురుకులాలకు మాత్రమే సొంత భవనాలున్నాయని చెప్పారు. ప్రజాప్రభుత్వం వంద ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు కార్పొరేట్ తరహాలో భవనాలను నిర్మిస్తోందని అన్నారు. గురుకులాల స్కూల్ అద్దె కోసం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల కోసం రూ.152 కోట్లు విడుదల చేశారని చెప్పారు. గీత



వృత్తిదారుల రక్షణకు ఇప్పటి వరకు 30 వేల కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టుల నియామకాలకు అనుమతి ఆర్థిక శాఖ నుంచి అనుమతి ఇవ్వాలన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా మార్చ్ 2026 వరకు 3233 కండక్టర్ పోస్టులు అవసరం ఉండగా తాత్కాలికంగా నియామకాలు జరపడంతో పాటు 50 శాతం రెగ్యులర్ నియామకాలకు అనుమతి ఇవ్వాలని కోరారు. వాటితో పాటు చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పోస్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు. అంతేకాక డ్రైవింగ్ లైసెన్స్ ల జారిలో ఉన్న ఇబ్బందులు తేలెత్తకుండా యూజర్ ఛార్జీలకు అనుమతి ఇవ్వాలని కోరారు. రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ పెంచడానికి కొత్త వాహనాలకు అనుమతి ఇవ్వాలని ,టాక్స్ కలెక్షన్ కోసం ట్యాబ్ లు మంజూరు చేయాలని కోరారు.

### విద్యతోటే అభివృద్ధి

# పవిత్ర వృత్తి ఉపాధ్యాయ వృత్తి

● తల్లి దండ్రుల తరువాత గురువే కీలకం ● మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు బోధన అందించాలి ● అప్పుడే రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుంది ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రవిత్ర వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, తల్లి దండ్రుల తరువాత గురువే కీలకం అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం నాగోల్ లో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాల అభ్యుదయోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన టిఆర్టిఎఫ్ సంఘం ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తల్లిదండ్రుల తరువాత పవిత్ర వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఆచార్య దేవోభవ. 80 వసంతాల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు. మీ ఆశీర్వాదం తో వచ్చిన ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక విద్య సంస్కరణలు చేస్తుంది. మీలో ఉన్న అసహనాన్ని తొలగించడానికి చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఒకేసారి ప్రమోషన్ లు ,ట్రాన్స్ఫర్ లు చేపట్టింది..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టు గతంలో పేదలకు భూములు డబ్బులు పంచడానికి ఉండేది ఇప్పుడు ప్రభుత్వం అందించగలిగేది విద్య మాత్రమే. అందుకు నూతన నియామకాలు , ప్రమోషన్ లు ,రిటైర్డ్ అయిన తర్వాత పెండింగ్ బకాయిలు మీ సమస్యలు తొలగిస్తున్నాం. ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మీరు కీలక పాత్ర పోషించాలి.

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు బోధన అందించాలి.. అప్పుడే రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుంది. మీ సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి సంఘం.. మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మీ సంఘ నాయకులు సఫలీకృతం అవుతున్నారు. విద్య లో విద్యార్థి అధ్యాపక బంధం జీవితాంతం ఉంటుంది. మీ దగ్గర విద్యా నేర్చుకున్న విద్యార్థి భవిష్యత్తు లో మరింత ఉపయోగపడాలి. విద్యార్థి దశలో హాస్టల్ లో వేస్తే రేపు తల్లిదండ్రులుగా మనల్ని హాస్టల్ లో వేస్తున్నారు. నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి అప్పుడే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. మీరు నిర్మిస్తేనే భవిష్యత్తు సమాజం నిర్మాణం అవుతుంది. మనం చదువుకున్నప్పుడు ఇంత మౌలిక సదుపాయాలు లేవు..అనేక పోటీ పరీక్షలు రాసి మీరు ఉపాధ్యాయులు అయ్యారు. మీ పక్షాన నేను ప్రభుత్వంలో ఉన్న విద్యార్థి నాయకుడిగా మీ గొంతు వినిపిస్త. మీ సంస్థ మరింత ముందుకు పోవాలి.. భవిషత్ తరాన్ని తయారుచేయడంలో భాగస్వామ్యం కావాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.




# తెలంగాణలోనే తదుపరి ఎస్ఐఆర్

● దేశమంతటికి మార్గదర్శకంగా నిలుస్తున్నాం ● భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్

హైదరాబాద్ : భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్ ఆదివారం మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్) విషయంలో తెలంగాణ త్వరలోనే దేశమంతటికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఈ విషయంలో ఇటీవల బీహార్‌లో విజయవంతంగా పూర్తయిన ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రమాణంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులను (బీఎల్‌ఓలు) ఉద్దేశించి మాట్లాడుతూ, భారత ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌ఓలే వెన్నెముక అని, వారి నిబద్ధత, కృషిపైనే ఓటర్ల జాబితా శుద్ధి విజయం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రపంచం మొత్తం భారతదేశం ఎన్నికలను ఎలా నిర్వహిస్తుందో తెలుసుకోవాలనే ఆసక్తితో గమనిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. బీహార్‌ను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, అక్కడ నిర్వహించిన భారీ ఎస్ఐఆర్ ప్రక్రియ ఎలాంటి లోపాలు లేకుండా పూర్తయిందని సీఈసీ తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 7.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఈ మొత్తం ప్రక్రియలో ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాకపోవడం, రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం లేకపోవడం విశేషమని చెప్పారు. ఈ విజయానికి కారణమైన బీహార్ బీఎల్‌ఓలను ఆయన అభినందించారు. తెలంగాణ విస్తీర్ణం కెనడాకంటే పెద్దదని పేర్కొన్న గ్యానేశ్ కుమార్, సమగ్ర ఓటర్ల జాబితా శుద్ధి పూర్తయిన తర్వాత రాష్ట్రంలో ఎన్నికల పరిపాలన ఒక కొత్త యుగంలోకి అడుగుపెడుతుందని అన్నారు. బీఎల్‌ఓలతో జరిగిన పరస్పర చర్చలో పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉండటానికి పట్టణ ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని ఆయన తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూల్లో నిలబడి ఓటు హక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారని వ్యాఖ్యానించారు. భారతదేశంలో ఎన్నికలు పూర్తిగా దేశ చట్టాల ప్రకారమే నిర్వహించబడుతున్నాయని, ఎన్నికల చట్టాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని సీఈసీ స్పష్టం చేశారు. అలాగే 1995లో సభ్యదేశంగా చేరిన ఇంటర్నేషనల్ ఐడియాకు దాదాపు మూడు దశాబ్దాల తర్వాత భారత్‌కు ఛైర్మన్‌షిప్ లభించిందని గ్యానేశ్ కుమార్ తెలిపారు. ఇది భారత ఎన్నికల సంఘం ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయమైన, వినూత్న ఎన్నికల నిర్వహణ సంస్థగా గుర్తింపు పొందినదానికి నిదర్శనమని అన్నారు. భారత ప్రజాస్వామ్య విస్తృతిని ప్రస్తావిస్తూ, దేశంలో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కలిపి 90 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశానికి ముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తన పరిచయ ప్రసంగంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కీలక గణాంకాలను వివరించారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య, జిల్లాలు, ఎమ్మెల్యే నియోజకవర్గాలు, ఎంపీ నియోజకవర్గాలు తదితర వివరాలను ఆయన ప్రస్తావించారు.

**ఈ సమావేశంలో అదనపు.**

ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నన్ను దూషించడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది

● పంచాయతీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టమయ్యింది ● పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలైతే బీఆర్ఎస్ సత్తా తెలిసేది ● పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు ● గర్వంతో ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెప్పారు ● ఒకప్పుడు యూరియా ఇంటికి, చేను వద్దకు వచ్చేది ● ఇప్పుడు యూరియా కోసం కుటుంబమంతా లైన్లో నిలబడే పరిస్థితి వచ్చింది ● బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో గులాబీ బాస్ మాట్లాడారు. తనను తిట్టడం.. అవమానించడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని ఎద్దేవా చేశారు. తాను చనిపోవాలని శాపాలు పెట్టడమే సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వ విధానమా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పంచాయతీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామని చెప్పుకొచ్చారు. పార్టీ గుర్తుతో జరిగే ఎన్నికలైతే మన సత్తా తెలిసేదని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని తెలిపారు.

గర్వంతో ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారని కేసీఆర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అహంకార వైఖరి ప్రదర్శించలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి ఒక్క కొత్త పాలసీ కూడా తీసుకురాలేదని విమర్శించారు.

ఉన్న పథకాలను కూడా ఆపేశారని ధ్వజమెత్తారు. తాము తీసుకువచ్చిన పాలసీ రియల్ ఎస్టేట్ కోసమేనని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిందని అన్నారు. ఒకప్పుడు యురియా ఇంటికి, చేను దగ్గరకు వచ్చేదని వివరించారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్లో యూరియా కోసం కుటుంబమంతా లైన్లో ఉండే పరిస్థితి వచ్చిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

### నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

# అందుకే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా

కడియం శ్రీహరి క్లారిటీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ మంత్రి కేటీఆర్ పై స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో కేటీఆర్పై విరుచుకుపడ్డారు. కేటీఆర్కు అహంభావం ఎక్కువ అని విమర్శలు చేశారు. కేటీఆర్ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన తన గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ కంటే తాను వయసులో రెండేళ్లు పెద్దవాడినని ప్రస్తావించారు. కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా చేస్తే... తాను 14ఏళ్లు మంత్రిగా పనిచేశానని గుర్తుచేశారు. ఘన్పూర్ ప్రజలను అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబం అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుందని ఆరోపణలు చేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక సర్పంచులను గెలుచుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 1,25,000 ఓట్లు వచ్చాయని వివరించారు. గతంలో కంటే ఎక్కువ బలపడ్డామని అన్నారు. ఎవరికీ అధికారం శాశ్వతం కాదని.. అవకాశం వచ్చినప్పుడు నిజాయితీగా పని చేస్తే ప్రజలు గుర్తు పెట్టుకుంటారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున మన సర్పంచులు సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. తాను మాట ఇచ్చిన మాట ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులకు ప్రతీ గ్రామానికి రూ.10 లక్షల నిధులు ఇస్తానని స్పష్టం చేశారు. మీరు నిజాయితీగా, నీతిగా, ఎక్కడ అవినీతి లేకుండా పని చేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్కు గ్రామాల్లో ఉనికి లేకుండా పోయిందని విమర్శించారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. తాను నియోజకవర్గంలో గెలిచినా కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను బీఆర్ఎస్ తరపున గెలిచినా కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని స్పష్టం చేశారు. అనేక సంవత్సరాలుగా పార్టీ ఫిరాయింపులు జరుగుతున్న ఎంతమందిపై అనర్హత వేటు పడిందని ప్రశ్నించారు. కేటీఆర్ సిగ్గు లేని మాటలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. నియోజకవర్గ అభివృద్ధికి రూ.1400 కోట్ల నిధులు తీసుకువచ్చానని గుర్తుచేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ప్రతీ గ్రామానికి సాగు నీరు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నానని వివరించారు. కేటీఆర్ అవినీతిలో కూరుకుపోయి ఈరోజు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ఆయనకు ముఖ్యమంత్రి కావాలనే ఆశ ఉన్నట్లుందని చెప్పుకొచ్చారు. కొందరు తన బొమ్మను అడ్డం పెట్టుకుని ఊరేగుతున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గం తనకు దేవాలయం లాంటిదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తన నిర్ణయం ఉంటుందని తేల్చిచెప్పారు. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు సరిగా పని చేయలేదని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్రెడ్డితో, కాంగ్రెస్తో కలిసి పని చేస్తున్నానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు.




# మేడారం మహా జాతరకు రండి

● రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించిన రాష్ట్ర మంత్రులు
● బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతికి ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ ను రాష్ట్ర మంత్రు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన మేడారం మహా జాతరకు సంబంధించిన అధికారిక ఆహ్వాన పత్రికను రాష్ట్రపతికి అందజేసి, జాతరకు హాజరుకావాలని సాదరంగా ఆహ్వానించారు. మేడారం మహా జాతర సంప్రదాయాలకు అనుగుణంగా, సమ్మక్క తల్లి చీర, కంకణం, కందువ బంగారాన్ని రాష్ట్రపతికి అందచేశారు. అనంతరం మంత్రి సీతక్క మేడారం జాతర ఘనత, ఆదివాసీ సంస్కృతిలో దాని అపూర్వ స్థానం, సమ్మక్క సారలమ్మ తల్లుల పోరాట చరిత్ర, వారి త్యాగం, ప్రజల విశ్వాసం, భక్తి, మేడారం అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్రపతి వివరించారు. మేడారం జాతర విశేషాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ గారు అత్యంత ఆసక్తితో విని, ఈ మహా జాతరకు హాజరయ్యేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తానని తెలిపారు. మేడారం మహా జాతరకు ఆహ్వాన పత్రికను అందజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రులకు ఆప్యాయంగా నూతన వస్త్రాలను బహూకరించి, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని రాష్ట్రపతి అభినందించారు.

# ఫ్రీ బస్‌కు ప్రత్యేక కార్డు

● తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం
● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటన



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా ప్రయాణికులకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం ప్రజా భవన్లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సంక్షేమ పథకాల అమలుపై కీలక సూచనలు చేశారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.255 కోట్ల ట్రిప్స్ పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. పీఎం ఈ- డ్రైవ్ కింద హైదరాబాద్కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, నిజామాబాద్, వరంగల్కు 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామని తెలిపారు. ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్ల నుంచి రూ.660 కోట్లకు తగ్గించామని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం తొలి రోజునే పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ పంపిణీకి చర్యలు చేపట్టామని తెలిపారు. నాయీ బ్రాహ్మణ, రజక సంఘాలకు ఉచిత విద్యుత్ బిల్లుల నెలవారీ విడుదల చేస్తున్నామని అన్నారు. 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఒకేసారి అనుమతి ఇచ్చామని.. ఇందుకోసం కార్పొరేట్ స్థాయి భవనాల నిర్మాణం చేస్తున్నామని వివరించారు. గురుకులాల కోసం రూ.152 కోట్లు విడుదల చేశామని తెలిపారు. 30 వేల కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేసీఆర్, హరీష్ రావు చేసిన తప్పిదాల వల్లే తెలంగాణ రాష్ట్రంలో నదీజలాల సమస్యలు ఉత్పన్నమైనాయని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. వృథా ప్రాజెక్టుల కోసం కేసీఆర్ అనవసరపు ఖర్చు చేశారని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమేనన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఆయన కుమార్తె కల్వకుంట్ల కవిత గురించి కేసీఆర్ ఏం వివరణ ఇస్తారో చూద్దామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో గతంలో చేసిన అప్పులపై కేసీఆర్ ఏం సంజాయిషీ ఇస్తారో వేచి చూద్దామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో తాము 70 శాతం గెలిచామని పేర్కొన్నారు. ఇక బీఆర్ఎస్ ఎక్కడుంది? అంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై నిప్పులు చెరిగారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి తెలంగాణకి తెచ్చింది ఏమైనా ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మీ12 ఏళ్ల పాలనపై.. తెలంగాణలో తమ రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. రాష్ట్ర అభివృద్ధికి కిషన్ రెడ్డి మోకాలు అడ్డు పెడుతున్నారంటూ మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకున్నారని విమర్శించారు. సోనియా గాంధీ ఇచ్చిన హామీల్లో మెజార్టీ అంశాలను ఇప్పటికే తాము నెరవేర్చామని ఆయన స్పష్టం చేశారు.

## హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో పబ్లికేషన్స్ డివిజన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్



హైదరాబాద్ : భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పబ్లికేషన్స్ డివిజన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ భూపేంద్ర కైంతోలా ఈరోజు ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 38వ నేషనల్ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీ కైంతోలా పబ్లికేషన్స్ డివిజన్ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ఇతర స్టార్స్ వివిధ పుస్తకాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. అనంతరం పుస్తక ప్రియులు, విద్యార్థులు మరియు ఇతర స్టాల్ నిర్వాహకులతో ముచ్చటించి, ఈ ఏడాది పుస్తక ప్రదర్శనపై వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ కైంతోలా మాట్లాడుతూ, పుస్తక ప్రదర్శనకు వచ్చిన సందర్శకుల ఉత్సాహాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. ముద్రిత పుస్తకాలకు ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గలేదనడానికి ఇదే నిదర్శనమని ఆయన అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న ఈ 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ డిసెంబర్ 29, 2025 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. పుస్తక ప్రియులందరూ పబ్లికేషన్స్ డివిజన్ స్టాల్‌ను సందర్శించి తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు.



# భగ్గుమంటున్న బంగ్లాదేశ్

## భారత వ్యతిరేకి షరీఫ్ ఉస్మాన్ హాది హత్య

## భారత హై కమిషన్ పై ఆందోళన కారుల దాడులు

## నిరసనకారుల నినాదాలతో దద్దరిల్లుతున్న ఢాకా

**బంగ్లాదేశ్‌లో మరోసారి ఉద్రిక్తత చోటుచేసుకుంది. భారత్ వ్యతిరేక వ్యాఖ్యలు చేసే నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాది(32) మరణ వార్త బంగ్లాదేశ్‌లో అగ్గి రాజేసింది. డిసెంబర్ 12న ఢాకాలో గుర్తుతెలియు వ్యక్తులు హాది తలపై కాల్పులు జరపడంతో సింగపూర్ తరలించి చికిత్స పొందుతూ హాది మరణించాడు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ ధృవీకరించింది. ఈ నేపథ్యంలో నిరసనకారులు ఢాకాలో రెచ్చిపోయారు. ఆస్తులను ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....**

2024 బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు నాయకుడైన షరీఫ్ ఉస్మాన్ హాది మరణం కారణంగా వేలాది మంది నిరసనకారులు ఢాకా, షాబాగ్ ప్రాంతంలో గుమిగూడారు. వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్ మరోసారి భగ్గమంటోంది.తీవ్రవాద భావజాలం, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకు నిరసనలకు దిగారు. అధికారుల వైఫల్యమే హాది మృతికి కారణము ఆరోపిస్తూ ఆగ్రహంతో ఊగిపోయారు. ఈ క్రమంలో నిరసనలు ఉద్రిక్తతలకు దారి తీశాయి. ఫిబ్రవరిలో జాతీయ ఎ్నికలు జరగనున్న వేళ బంగ్లాదేశ్ మళ్లీ అల్లకల్లోలంగా మారింది. ఉగ్రవాద సంస్థలు మళ్లీ చురుగ్గా మారాయి.

**షరీఫ్ ఉస్మాన్ హైది సింగపూర్‌లో మృతి :**ఇంక్విలాబ్ మంచ్ ప్రతిధి షరీఫ్ ఉస్మాన్ హైది సింగపూర్‌లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. గత శుక్రవారం ఎ్నికల ప్రచారంలో పాల్గన్న ఆయనపై గుర్తు తెలియు వ్యక్తులు కాల్పుల జరిపారు. తీవ్రంగా గాయపడిన హైది మెరుగైన చికిత్స కోసం సింగపూర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ మరణవార్త విన్న అనంతరం ఢాకాలో పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. హైది ఇటీవల భారతదేశ మ్యాప్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈక్రమంలో ఆయన మృతితో బంగ్లాదేశ్‌లో గురువారం అర్ధరాత్రి నుంచి భారత వ్యతిరేక ఆందోళనలు మొదలయ్యాయి. జులైలో అవామీలీగ్ నేత, ప్రధాని షేక్ హసీనాకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో హైది కీలక పాత్ర పోషించాడు. కొన్నాళ్ల క్రితం భారత్ వ్యతిరేక వ్యాఖ్యలు చేశాడు. శాంతి పాటించాలు యూనస్ విజ్ఞప్తిమరోవైపు ఈ ఉద్రిక్త పరిస్థితుల మధ్య బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధానమంత్రి మహ్మద్ యూనస్ శాంతి పాటించాలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జాతీయ సంతాప దినంగా ప్రకటించి, దేశవ్యాప్తంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తాము తెలిపారు. హైది మరణాకి కారణమైన వారికి వదిలపెట్టబోము హెచ్చరించారు.

**భారత ఉప హైకమిషనర్ నివాసం వద్ద సైతం**

బంగ్లాదేశ్ అంతటా భారత వ్యతిరేక ఆందోళన మళ్లీ వ్యాపించింది. అందరి కోపం భారతదేశం వైపు మళ్లింది. బంగ్లాదేశ్‌లో భారత దౌత్యవేత్తల నివాసాలను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నందున ఖుల్నా, రాజ్‌షాహిలో భారత వీసా దరఖాస్తు కేంద్రాలను మూసివేయడం జరిగింది. హాది మరణ వార్త వెలువడిన తర్వాత చిట్టగాంగ్‌లో భారత ఉప హైకమిషనర్ నివాసం వద్ద సైతం నిరసనకారులు చెలరేగాయి. భారత రాయబార కార్యాలయంపైకి నిరసనకారులు రాళ్లు విసిరారు. గురువారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఖుల్షీ ప్రాంతాకి చేరుకున్న నిరసనకారులు హాదు హత్య చేశారంటూ.. అవామీ లీగ్, భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే, అవామీ లీగ్ ఆఫీసుకు నిప్పంటించారు. దీంతో, పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీకి సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. ఆస్తులను ధ్వంసం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఆందోళనకారులు రాజ్‌షాహిలో భారత అసిస్టెంట్ హైకమిషన్‌ను లక్ష్యంగా చేసుకు ప్రదర్శన నిర్వహించారు. రాజ్‌షాహిలో భద్ర మోర్ నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శనను కొంత దూరం వెళ్లిన తర్వాత పోలీసులు ఆపారు. పోలీసులు దాదాపు 100 మీటర్ల దూరంలో ప్రదర్శనను నిలిపివేశారు. నిరసనకారులు అక్కడ ధర్నా నిర్వహించారు. ఖుల్నాలో కూడా ఇలాంటి నిరసనలు ప్రారంభమయ్యాయి. అయితే ఢాకాలో గుల్షన్‌లో భారత హైకమిషన్‌ను లక్ష్యంగా చేసుకు నిరసనకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు ముందు భారత దౌత్యవేత్తలకు బెదిరింపులు వచ్చాయి. దీ తర్వాత, ఢిల్లీలో బంగ్లాదేశ్ హైకమిషనర్ రియాజ్ హమీదుల్లాతో కేంద్రం మాట్లాడింది. ఢాకాలో భారత హైకమిషన్ భద్రతాపై, ఉగ్రవాదుల కార్యకలాపాలపై భారతదేశ ఆందోళనను వ్యక్తం చేసింది. దీతో పాటు, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో, బంగ్లాదేశ్‌లో ఇటీవలి ఘటనలకు సంబంధించి ఉగ్రవాదుల తప్పుడు ప్రచార్నా భారతదేశం తిరస్కరిస్తుంది. ఇది చాలా దురదృష్టకరం ఎందుకంటే బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తి దర్యాప్తు ప్రారంభించలేదు. దీకి సంబంధించిన ఎటువంటి ఆధారాలను **భారతదేశంతో బంగ్లాదేశ్ పంచుకోలేదు.**

బంగ్లాదేశ్‌లో కోట వ్యతిరేక ఉద్యమంలో ప్రధాన వ్యక్తుల్లో ఒకరైన షరీఫ్ ఉస్మాన్ బిన్ హాది మరణ వార్త తర్వాత, దేశంలో విస్తృత నిరసన వ్యక్తమైంది. ఇంకిలాబ్ మంచ్ ఫేస్‌బుక్ పేజీలో ప్రచురించిన ఒక ప్రకటనలో, ఉస్మాన్ బిన్ హాది భారత ఆధిపత్యాకి వ్యతిరేకంగా పోరాటంలో అమరవీరుడు అయ్యాడు ఆ పోస్టు సారాంశం. భారత వ్యతిరేక ఆధిపత్య పోరాటం పేరుతో, భారతదేశంపై ద్వేష్నా నూరుపోస్తున్నారు. వచ్చే ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎ్నికలు జరగనున్న నేపథ్యంలో, యూనస్ దేశంలో ఇలాంటి ఘటనలు తీవ్ర ఉద్రిక్తతను సృష్టిస్తున్నాయి. రాజకీయ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, ఎ్నికలకు ముందు కావాలనే బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు రేపుతున్నారు.

**బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు..**

భారతీయులకు అడ్వైజరీఎ్నికల ప్రచారంలో ఉండగా..గతేడాది విద్యార్థుల తిరుగుబాటులో కీలకంగా వ్యవహరించినప్పటికీ.. యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఇంక్విలాబ్ మంచ్‌ను రాజకీయ పార్టీగా గుర్తించలేదు. ఈ పార్టీ వచ్చే ఏడాది జరిగే జాతీయ ఎ్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించింది. దీంతో ఉస్మాన్ హాదీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధమయ్యాడు. ఢాకా-8 నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన హాదీ.. డిసెంబరు 12న ఎ్నికల ప్రచారంలో ఉండగా అతడిపై దాడి జరిగింది. హాదీ ఆటోలో వెళ్తుండగా గుర్తుతెలియు వ్యక్తులు బైక్‌పై వచ్చి అతి సమీపం నుంచి అతుపై కాల్పులు జరిపారు . ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన హాడీకి ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన హాదీ ఢాకా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం సింగపూర్ తరలించారు. ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాడిన అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. సింగ్‌పూర్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హాడీ మరణ్నా ధ్రువీకరిం చింది. తూటా గాయం కారణంగా హాదీ మెదడుకు తీవ్ర గాయమైందు వైద్యులు వెల్లడించారు హాడీ మృతదేహ్నా స్వదేశాకి తరలించేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. హాడీ మరణంతో బంగ్లాదేశ్‌లో మరోసారి నిరసనలు మిన్నంటాయి.



### ఎవరీ ఉస్మాన్ హాదీ

బంగ్లాదేశ్‌లో ఝల్‌కాతీ జిల్లాలో 1994లో ఉస్మాన్ హాదీ జ్మంచాడు. చిన్నప్పటినుంచే ఉద్యమ భావజాలంతో ఉండే ఉస్మాన్ భారత్ వ్యతిరేకి.... విద్యార్థి నాయకుడిగా ఎదిగాడు. గతేడాది జులైలో అవామీలీగ్ నేత, నాటి ప్రధాని షేక్ హసీనాకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో కీలక పాత్ర పోషించాడు. ఆ ఉద్యమం నుంచే పుట్టుకొచ్చిన ఇంక్విలాబ్ మంచ్ రాజకీయ సంస్థలో కన్వీనర్‌గా కీలక బాధ్యతలు చేపట్టాడు. కొన్నాళ్ల క్రితం భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశాడు. భారత ఈశాన్య రాష్ట్రాలను బంగ్లాదేశ్‌లో చూపిస్తున్నట్లుగా ఉన్న మ్యాప్‌లను పంచినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి.

**ఆగ్రహజ్వాలలు .వెల్లువెత్తిన నిరసనలు..**

హాదీ మరణవార్త తెలియగానే బంగ్లాదేశ్‌లో ఆగ్రహజ్వాలలు మొదలయ్యాయి. ఢాకా యూవర్సిటీ విద్యార్థులు, ఇంక్విలాబ్ మంచ్ కార్యకర్తలు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. భారత్, అవామీలీగ్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలు మీడియా కార్యాలయాలు, అవామీలీగ్ ఆఫీసులకు నిప్పుపెట్టారు. దీంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. మరోవైపు హాదీ మృతికి గానూ బంగ్లా ప్రభుత్వం ఒకరోజు సంతాపదినం ప్రకటించింది.

**విచారణ ముమ్మరం**

హాడీ హంతకుల కోసం బంగ్లాదేశ్ పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు ఇద్దరు అనుమాతుల ఫోటోలను విడుదల చేసిన పోలీసులు.. వారి గురించి ఆచూకీ ఇస్తే 5 మిలియన్ టాకాలు (సుమారు 42,000 డాలర్లు) రివార్డు ప్రకటించారు. సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. హాడీ మరణం పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్ సంతాపం తెలిపారు. దేశవ్యాప్తంగా జాతీయ పతాక్నా అవనతం చేయాలు ఆదేశించారు. హాడీ కుటుంబ సుకుంటుందు హామీ ఇచ్చారు. శువారం జాతీయ సంతాప దినంగా ప్రకటించారు. షేక్ హసీనా నాయకత్వంలో అవామీ లీగ్ పాలన ముగిన తర్వాత

### అర్ధరాత్రి భారత వ్యతిరేక ఆందోళనలు



బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు చెలరేగాయి. ఇంక్విలాబ్ మంచ్ ప్రతిధి షరీఫ్ ఉస్మాన్ హైది మరణించడంతో గురువారం అర్ధరాత్రి చేపట్టిన నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. పత్రిక కార్యాలయ్నా ధ్వంసం చేశారు. చత్తోగ్రామ్‌లో భారత అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేపట్టారు. న్న కొంతమంది నిరసనకారులు ప్రోతోమ్ ఆలో, ది డెయిలీ స్టార్ పత్రికా కార్యాలయంపై దాడి చేశారు. ఆ తర్వాత ప్రోతోమ్ ఆలో కార్యాలయాకి నిప్పు పెట్టారు. ఆ సయయంలో పలువురు చిక్కుకున్నారు. గంటలతరబడి శ్రమించి దాదాపు 25 మంది జర్నలిస్టులను అగ్నికీలల నుంచి కాపాడారు. వీరిలో మహిళా జర్నలిస్టులు కూడా ఉన్నారు. రెండు అంతస్తులు అగ్నికీలల్లో చిక్కుకొన్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి వెళ్లినప్పుడు నిరసనకారులు అడ్డుకున్నారు. దుండగులతో మాట్లాడేందుకు యత్నించిన న్యూఏజ్ పత్రిక ఎడిటర్ నూరుల్ కబీర్‌పైనా దాడి జరిగింది. దీంతో బంగ్లాదేశ్‌లో ప్రధాన పత్రికలు శుక్రవారం తమ కార్యకలాపాలను సస్పెండ్ చేశాయి. బంగ్లాదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహమాన్ కుటుంబాకి ధన్‌మోండీ 32 ఏరియాలో ఉన్న ఇంటి ఆందోళనకారులు ధ్వంసం చేశారు. ప్రస్తుతం ఆ ఇంటి మ్యూజియంగా వాడుతున్నారు. హాది హత్యను ఖండిస్తూ, అవామీ లీగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకున్నారు. నిరసనకారులను కార్యాలయ ప్రాంగణం నుంచి వెనక్కి నెట్టివేశారు. పోలీసు బలగాలను అక్కడే మోహరించారినట్లు స్థాక మీడియా తెలిపింది. భారతీయలు అప్రమత్తంగా ఉండాలు అడ్వైజ మరోవైపు బంగ్లాదేశ్‌లో భారత హైకమిషన్ అడ్వైజరీ జారీ చేసింది. భారతీయులంతా అప్రమత్తంగా ఉండాలు హెచ్చరించింది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, ఈ దేశంలో నివసిస్తున్న భారతీయులు, భారత విద్యార్థులు అనవసర ప్రయాణాలు చేయొద్దు సూచించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు తెలిపింది. ఏదైనా ఎమర్జెన్సీ అయితే సాయం కోసం హైకమిషన్, అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయాలను సంప్రదించాలు వెల్లడించింది.

బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ తీవ్రవాదం పెరుగుతోందు, 1971 విమోచన యుద్ధ వారసత్వ్నా తుడిచిపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయు, భారత్‌తో సంబంధాలు తెంచుకు పాకిస్థాన్‌తో స్నేహం పెంచుకుంటున్నారు వార్తలు వస్తున్నాయి.

**సరిహద్దులలో భద్రత కట్టుదిట్టం**

బంగ్లాదేశ్ రాజకీయ వేదికల నుంచి భారతదేశాకి వ్యతిరేకంగా ప్రకటనలు వస్తున్నాయు, ముఖ్యంగా భారత ఈశాన్య రాష్ట్రాలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. హాడీపై దాడి జరిగిన కొద్ది రోజులకే, యూనస్ ప్రభుత్వం భారతదేశ సహాయం కోరింది. అయితే, దాడి చేసిన వారికి భారతదేశంతో ఎలాంటి సంబంధం లేదు న్యూఢిల్లీ స్పష్టం చేసింది. ఈ దాడి వెనుక ఉన్న కుట్రను భారతదేశం ఖండించింది.

**బి.వి.రమణ - 94407 40015**



### పత్రికా కార్యాలయాలపై దాడులు

దేశంలో అతిపెద్ద పత్రిక అయిన 'డైలీ ప్రథమ్ ఆలో' కార్యాలయ్నా ధ్వంసం చేశారు. మొదట ఆఫీసులను ధ్వంసం చేసిన నిరసనకారులు, ఆ తర్వాత వాటికి నిప్పు పెట్టారు. అలాగే, ఢాకాలో కవ్రాన్ బజార్‌లో కార్యాలయాకి నిప్పుపెట్టారు. గంటలతరబడి శ్రమించి దాదాపు 25 మంది జర్నలిస్టులను అగ్నికీలల నుంచి కాపాడారు. వీరిలో మహిళా జర్నలిస్టులు కూడా ఉన్నారు. రెండు అంతస్తులు అగ్నికీలల్లో చిక్కుకొన్నాయి. దుండగులతో మాట్లాడేందుకు యత్నించిన న్యూఏజ్ పత్రిక ఎడిటర్ నూరుల్ కబీర్‌పైనా దాడి జరిగింది. దీంతో బంగ్లాదేశ్‌లో ప్రధాన పత్రికలు నేడు తమ కార్యకలాపాలను సస్పెండ్ చేశాయి. అయితే, ఆ భవనాల వద్ద సైకులు, సరిహద్దు భద్రతా బలగాలు మోహరించినప్పటికీ.. నిరసనకారులను చెదరగొట్టలేదు. భద్రతా సిబ్బంది శాంతియుతంగా వెళ్లిపోవాలు వారి ఒప్పించే ప్రయత్నం చేశారు.



# భారత్‌కు భారీ పరాజయం




టైటిల్ ఫేవరెట్ గా బరిలో దిగిన భారత కుర్రాళ్లకు అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో నేడు జరిగిన ఫైనల్లో భారత్ 191 పరుగుల తేడాతో ఘోర పరాజయం చవిచూసింది. అన్ని రంగాల్లో ఆధిపత్యం కనబర్చిన పాక్ జట్టు టైటిల్ ను చేజిక్కించుకుంది. దుబాయ్ లోని ఐసీసీ అకాడమీ స్టేడియంలో జరిగి ఈ మ్యాచ్ లో భారత్ తొలుత టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ కు దిగిన పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఓపెనర్ సమీర్ మిన్హాస్ 172 పరుగులతో అద్భుత శతకం చేశాడు. అనంతరం 348 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ దారుణంగా విఫలమైంది. స్టార్ బ్యాటర్లు ఎవరూ ఆకట్టుకోలేకపోయారు. దాంతో 26.2 ఓవర్లలో 156 పరుగులకే ఆలౌటైంది. భారత ఇన్నింగ్స్ లో బౌలర్ దీపేశ్ దేవేంద్రన్ 36 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వైభవ్ సూర్య వంశీ 26, కెప్టెన్ ఆయుష్ మాత్రే 2, ఆరోన్ జార్జ్ 16, విహాన్ మల్హోత్రా 7, వేదాంత్ త్రివేది 9, అభిజ్ఞాన్ కుందు 13, కనిష్క్ చౌహాన్ 9, ఖిలన్ పటేల్ 19, హెనిల్ పటేల్ 6, కిషన్ సింగ్ 3 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో అలీ రెజా 4 వికెట్లతో భారత్ ను దెబ్బతీశాడు. మహ్మద్ సయ్యాం 2, అబ్దుల్ సుభాన్ 2, హుజైఫా అహ్సన్ 2 వికెట్లు తీశారు. దుబాయ్ వేదికగా జరుగుతున్న అండర్-19 ఫైనల్ పోరులో భారత్ ముందు పాకిస్థాన్ కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్ లో భారత కుర్రాళ్ల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. అదే పెద్ద పొరపాటు అయింది. భారత బౌలర్లను చీల్చిచెండాడిన పాక్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. పాక్ ఓపెనర్ సమీర్ మిన్హాస్ 113 బంతుల్లో 172 పరుగులతో మాసివ్ ఇన్నింగ్స్ ఆడాడు. అతడి స్కోరులో 17 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి. ఉస్మాన్ ఖాన్ 35, అహ్మద్ హుస్సేన్ 56 పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ 3, హెనిల్ పటేల్ 2, ఖిలన్ పటేల్ 2, కనిష్క్ చౌహాన్ 1 వికెట్ తీశారు. అనంతరం, 348 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలో దిగిన భారత్ 59 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ 10 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో చకచకా 26 పరుగులు చేసినా, అలీ రజా బౌలింగ్ లో అవుటయ్యాడు. అంతకుముందే, కెప్టెన్ ఆయుష్ మాత్రే (3) తొలి వికెట్ రూపంలో వెనుదిరిగాడు. వన్ డౌన్ లో వచ్చిన ఆరోన్ జార్జ్ 16, విహాన్ మల్హోత్రా 7 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. ప్రస్తుతం భారత్ స్కోరు 7 ఓవర్లలో 4 వికెట్లకు 59 పరుగులు.

# ఆస్ట్రేలియా చేతిలో యాషెస్



ఆస్ట్రేలియా తమ ఆధిపత్యాన్ని కొనసాగించి, మూడవ టెస్టులో 82 పరుగుల తేడాతో విజయం సాధించి, యాషెస్ 2025 సిరీస్లో 3-0తో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది. కేవలం 11 రోజుల ఆటలోనే ఆ జట్టు యాషెస్ ట్రోఫీని నిలబెట్టుకుని ఒక రికార్డు సృష్టించింది. 1921 తర్వాత అత్యంత వేగవంతమైన యాషెస్ విజయాన్ని వారు నమోదు చేశారు. సిరీస్లోని మొదటి టెస్టు రెండు రోజుల్లోనే ముగిసింది, రెండవది నాలుగు రోజులు జరిగింది, మరియు మూడవది ఐదు రోజుల పాటు సాగింది, ఈ మూడు మ్యాచ్లలోనూ ఆతిథ్య జట్టు విజయం సాధించింది. 1921లో, ఆస్ట్రేలియా కేవలం ఎనిమిది రోజుల ఆటలోనే యాషెస్ను గెలుచుకుంది. తొలి ఇన్నింగ్స్లో ఆస్ట్రేలియా 85 పరుగుల ఆధిక్యం సాధించింది మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా ఆలౌట్ అయ్యేలోపు స్కోర్బోర్డుపై 371 పరుగులు నమోదు చేసింది. అలెక్స్ క్యారీ 143 బంతుల్లో 106 పరుగులు చేసి శతకం బాదాడు. టాస్కు కొద్ది నిమిషాల ముందు స్టీవ్ స్మిత్ స్థానంలో ప్లేయింగ్ ఎలెవన్లో చేరిన ఉస్మాన్ ఖవాజా అర్ధ సెంచరీ సాధించాడు. బ్యాటింగ్ ఆర్డర్లో కిందికి పంపబడిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్మన్ 82 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. మిచెల్ స్టార్క్ కూడా తన బ్యాటింగ్ నైపుణ్యాలను ప్రదర్శించి, తొమ్మిది బౌండరీలతో 75 బంతుల్లో 54 పరుగులు చేశాడు. జోఫ్రా ఆర్చర్ ఐదు వికెట్లు పడగొట్టి, సందర్శక జట్టు బౌలర్లలో అత్యుత్తమంగా నిలిచాడు. ఆ తర్వాత ఆసీస్ జట్టు ఇంగ్లాండ్ జట్టును 286 పరుగులకే ఆలౌట్ చేసింది. బెన్ స్టోక్స్ మరియు జోఫ్రా ఆర్చర్ అర్ధ సెంచరీలు చేసి కొంత పోరాటం చేసినప్పటికీ, ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని నివారించడానికి అది సరిపోలేదు. ఇంగ్లాండ్ కెప్టెన్ 83 పరుగులు చేయగా, ఆర్చర్ క్రీజులో ఉన్నంత సేపు 51 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. రెండో ఇన్నింగ్స్లో ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ 170 పరుగుల ఇన్నింగ్స్తో తన బ్యాటింగ్ పరాక్రమాన్ని ప్రదర్శించాడు. మొత్తం 349 పరుగులతో, ఆస్ట్రేలియా 435 పరుగుల కఠినమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. జాక్ క్రాలీ (85) మరియు జేమీ స్మిత్ (60) ఇంగ్లాండ్ తరఫున పోరాటానికి నాయకత్వం వహించినప్పటికీ, ఆస్ట్రేలియా వారిని 352 పరుగులకే ఆలౌట్ చేసింది. తన ప్రదర్శనకు క్యారీకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. మరో రెండు టెస్టులు మిగిలి ఉన్నాయి ఈ సిరీస్లో మరో రెండు మ్యాచ్లు మిగిలి ఉన్నాయి. నాలుగో టెస్టు డిసెంబర్ 26 నుంచి మెల్బోర్న్లో, ఐదో టెస్టు జనవరి 4 నుంచి సిడ్నీలో జరగనుంది. ఇంగ్లాండ్ ఓదార్పు విజయాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆస్ట్రేలియాకు క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉంది. సిరీస్ ఓటమిపై ఇంగ్లాండ్ కెప్టెన్ "ఆ కల ఇప్పుడు ముగిసింది, ఇది చాలా నిరాశ కలిగించే విషయం," అని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. "ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు మరియు దీని గురించి చాలా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇది బాధగా ఉంది, చాలా చెత్తగా ఉంది, కానీ మేము ఆగిపోము.""నేను చూడాలనుకున్న విషయాలను ఈ వారం చూశాను. ఈ ఆట నుండి మేము చాలా నేర్చుకోవచ్చని నేను భావిస్తున్నాను," అని అతను చెప్పాడు.

# మెస్సీ ఈవెంట్ గందరగోళం

డిసెంబర్ 13న ఇక్కడ అరెస్టయిన లియోనెల్ మెస్సీ ఈవెంట్ ప్రధాన నిర్వాహకుడు సతద్రు దత్తా, సాల్ట్ లేక్ స్టేడియంలో కనిపించినప్పుడు ఫుట్బాల్ ఐకాన్ "తాకడం లేదా కౌగిలించుకోవడం పట్ల అసంతృప్తి చెందాడు" అని మరియు షెడ్యూల్ ప్రకారం పూర్తి సమయం అక్కడే ఉండటానికి ముందు వెళ్లిపోయాడని దర్యాప్తుదారులకు చెప్పాడని వర్గాలు శనివారం తెలిపాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించినప్పుడు, మెస్సీ "తన వీపును తాకడం లేదా కౌగిలించుకోవడం ఇష్టం లేదు" అని మరియు ఫుట్బాల్ రక్షణకు బాధ్యత వహించే విదేశీ భద్రతా అధికారులు ముందుగానే ఆందోళనను తెలియజేశారని దత్తా అన్నారు."జనసమూహాన్ని అరికట్టడానికి పదేపదే బహిరంగ ప్రకటనలు చేసినప్పటికీ, ఎటువంటి ప్రభావం లేదు. మెస్సీని చుట్టుముట్టి ఆలింగనం చేసుకున్న విధానం ప్రపంచ కప్ విజేత ఫుట్బాల్ క్రీడాకారుడికి పూర్తిగా ఆమోదయోగ్యం కాదు" అని దత్తా శుక్రవారం తన గ్రిల్లింగ్ సందర్భంగా దర్యాప్తు అధికారులతో అన్నారు. పశ్చిమ బెంగాల్ క్రీడా మంత్రి అరూప్ బిశ్వాస్ కార్యక్రమం అంతటా మెస్సీకి దగ్గరగా కనిపించారు, ఛాయాచిత్రాలకు పోజులిస్తూ ఫుట్బాల్ క్రీడాకారుడిని నడుము చుట్టూ పట్టుకున్నట్లు దృశ్యాలు ఉన్నాయి. బిశ్వాస్ తన పలుకుబడిని ఉపయోగించి బంధువులు మరియు వ్యక్తిగత పరిచయస్తులకు మెస్సీని సందర్శించడానికి అనుమతి ఇచ్చాడని ఆరోపణలు ఉన్నాయి. తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, దర్యాప్తు పూర్తయ్యే వరకు ఆయన తన క్రీడా మంత్రి పదవికి రాజీనామా చేశారు. గ్రౌండ్ ఏరియాలోకి ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఎలా ప్రవేశించారో కూడా దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రారంభంలో 150 గ్రౌండ్ పాస్లు మాత్రమే జారీ చేయబడ్డాయని, అయితే, "చాలా ప్రభావవంతమైన వ్యక్తి" స్టేడియంలోకి చేరుకుని "తనను అధిగమించినప్పుడు" అవి మూడు రెట్లు పెరిగాయని దత్తా పేర్కొన్నారు. విస్తరించిన యాక్సెస్ నేరుగా జనసమూహ నియంత్రణను దెబ్బతీసిందని పోలీసులు పరిశీలిస్తున్నారు."ఆ ప్రభావవంతమైన వ్యక్తి స్టేడియంకు చేరుకున్న తర్వాత, మెస్సీ కార్యక్రమానికి సంబంధించిన ఫ్లో-చార్ట్ అంతా చెదిరిపోయిందని మరియు దానిని నియంత్రించలేకపోయాడని అరెస్టు చేసిన నిందితుడు కూడా పేర్కొన్నాడు" అని అధికారి పిటిఐకి తెలిపారు. మెస్సీ భారత పర్యటనకు సంబంధించిన ఆర్థిక వివరాలను కూడా దత్తా వెల్లడించారు."లియోనెల్ మెస్సీకి పర్యటన కోసం రూ. 89 కోట్లు




చెల్లించగా, భారత ప్రభుత్వానికి రూ. 11 కోట్లు పన్నుగా చెల్లించారు" అని ఆయన దర్యాప్తు అధికారులకు చెప్పారు, మొత్తం ఖర్చును రూ. 100 కోట్లుగా ఉంచారు. ఈ మొత్తంలో 30 శాతం స్పాన్సర్ల నుండి సేకరించగా, మరో 30 శాతం టికెట్ల అమ్మకాల ద్వారా సేకరించినట్లు వర్గాలు తెలిపాయి. ఇంతలో, దత్తా బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినప్పుడు అధికారులు రూ. 20 కోట్లకు పైగా డబ్బును కనుగొన్నారని అధికారి తెలిపారు. శుక్రవారం, దత్తా ఇంట్లో జరిగిన దాడుల తర్వాత, అధికారులు అనేక పత్రాలను స్వాధీనం చేసుకున్నారని ఆయన అన్నారు."తన బ్యాంకు ఖాతాలో ఉన్న మొత్తం కోల్కతా మరియు హైదరాబాద్లో మెస్సీ ఈవెంట్ టిక్కెట్లను అమ్మడం ద్వారా మరియు స్పాన్సర్ల నుండి కూడా వచ్చిన డబ్బు అని దత్తా పేర్కొన్నారు. మేము అతని వాదనలను ధృవీకరిస్తున్నాము" అని అధికారి తెలిపారు. సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి హాజరు కావడానికి వేలాది మంది ప్రేక్షకులు అధిక ధరలకు టిక్కెట్లు కొనుగోలు చేశారు, కానీ మెస్సీ చుట్టూ పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడడంతో కార్యక్రమం గందరగోళంగా మారింది, దీని వలన అతను గ్యాలరీల నుండి కనిపించకుండా పోయాడు మరియు అభిమానులలో కోపం వచ్చింది, వీరిలో కొందరు తరువాత స్టేడియంలోని కొన్ని భాగాలను ధ్వంసం చేశారు. సాల్ట్ లేక్ స్టేడియంలో అర్జెంటీనా ఫుట్బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ ఈవెంట్లో జరిగిన విధ్వంసంపై దర్యాప్తు చేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సీనియర్ అధికారులు పియూష్ పాండే, జావేద్ షమీమ్, సుప్రతిమ్ సర్కార్ మరియు మురళీధర్లతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. భద్రతా లోపాలు, యాక్సెస్ ఉల్లంఘనలు మరియు ఈ సంఘటనలో నిర్వాహకులు మరియు అధికారుల పాత్రను కూడా దర్యాప్తు చేస్తోందని అధికారి తెలిపారు.

# సెమీస్‌లో సాత్విక్-చిరాగ్ ఔట్



వరల్డ్ టూర్ ఫైనల్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో భారత్కు నిరాశ తప్పలేదు. ప్రతిష్టాత్మక ఈ టోర్నీలో సెమీఫైనల్కు చేరిన తొలి భారత పురుషుల ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి పరాజయం పాలయ్యారు. శనివారం జరిగిన సెమీస్లో సాత్విక్-చిరాగ్ శెట్టి జంట 21-10, 17-21, 13-21తో లియాంగ్ వె కెంగ్-వాంగ్ చాంగ్ (చైనా) ద్వయం చేతిలో పోరాడి ఓడింది. గ్రూప్ దశలో ఈ జోడీపై సులువుగా గెలిచిన భారత జంట... సెమీస్లో అదే ఆటతీరు కనబర్చడంలో విఫలమైంది. తొలి గేమ్ గెలిచి ఆధిక్యంలో ఉన్న తర్వాత... అనవసర తప్పిదాలతో వరుసగా రెండు గేమ్లు కోల్పోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి గేమ్ ఆరంభం నుంచే దూకుడు కనబర్చిన భారత షట్లర్లు ప్రత్యర్థి కి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగారు. అదే జోరులో తొలి గేమ్ సొంతం చేసుకున్న సాత్విక్-చిరాగ్ దాన్ని కొనసాగించలేకపోయారు. రెండో గేమ్లో 3-6తో వెనుకబడిన భారత ప్లేయర్లు ఆ తర్వాత 7-7, 11-11తో స్కోరు సమం చేశారు. దీంతో మ్యాచ్ నువ్వా నేనా అన్నట్లు సాగగా కీలక దశలో పాయింట్లు సాధించిన చైనా జంట గేమ్ను చేజిక్కించుకుంది. ఇక అదే జోరులో మూడో గేమ్ ఆరంభం నుంచే ప్రత్యర్థి రెచ్చిపోగా... భారత జంట పోటీనివ్వలేక పరాజయం వైపు నిలిచింది.

# ఇసాక్ గోల్, లివర్పూల్ విజయం



అలెగ్జాండర్ ఇసాక్ అరుదైన గోల్ తర్వాత గాయపడే అవకాశం ఉండటంతో, తొమ్మిది మంది ఆటగాళ్ల టోటెన్హామ్పై లివర్పూల్ 2-1 తేడాతో సాధించిన విజయాన్ని ఆర్నే స్లాట్ లెక్కించాల్సి వచ్చింది. ఇసాక్ లివర్పూల్ను క్లినికల్ ఫినిషింగ్తో ఉత్తర లండన్లో రెండవ అర్ధభాగంలో ఆధిక్యంలోకి నెట్టాడు, మిక్కీ వాన్ డి వెన్ అతని గోల్ను ఆపడానికి చేసిన విఫల ప్రయత్నంతో గాయపడిన తర్వాత కొన్ని క్షణాల్లోనే కుంగిపోయాడు. బదిలీ గడువు రోజున న్యూకాజిల్ నుండి బ్రిటిష్ రికార్డు 125 మిలియన్ పౌండ్ల (166 మిలియన్లు) తరలింపు తర్వాత లివర్పూల్ తరపున స్వీడన్ స్ట్రైకర్ చేసిన మూడవ గోల్, అతను చివరకు తన భారీ ధరకు తగ్గట్టుగా జీవించగలడని ఆశను కలిగించింది. బదులుగా, రెడ్స్ బాస్ స్లాట్ ఇప్పుడు 26 ఏళ్ల తన చీలమండ సమస్యతో ఎంతకాలం పక్కన పెడతారో తెలుసుకోవడానికి ఆత్రుతగా వేచి చూస్తున్నాడు. ఇసాక్ గాయం "మంచి విషయం కాదు" అని మాత్రమే స్లాట్ చెబుతాడు. ఈజిప్ట్ ఫార్వర్డ్ మొహమ్మద్ సలా ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్కు నిష్క్రమించడం మరియు డచ్ వింగర్ కోడి గక్పోకు గాయం తర్వాత ఐదవ స్థానంలో ఉన్న లివర్పూల్కు ఇంత దారుణమైన సమయం రాలేదు. స్లాట్ యొక్క ఫిట్నెస్ సమస్యలకు తోడు, రైట్-బ్యాక్ కోనర్ బ్రాడ్లీ గాయపడిన తర్వాత ఇసాక్ హాఫ్-టైమ్లో మాత్రమే బెంచ్ నుండి బయటకు వస్తాడు. లివర్పూల్ అన్ని పోటీలలో వారి చివరి ఆరు ఆటలలో అజేయంగా ఉన్నప్పటికీ - వరుసగా మూడు గెలిచింది - హ్యూగో ఎకిటికే, ఫ్లోరియన్ విర్ట్జ్ మరియు ఇసాక్ కలిసి ప్రారంభ గోల్ చేయడం ద్వారా ఏర్పడిన స్వల్ప వాగ్దానాన్ని త్వరగా తుడిచిపెట్టారు. ఈ ముగ్గురికీ ముగింపు సీజన్లో ఆన్ఫీల్డ్కు తీసుకురావడానికి దాదాపు 300 మిలియన్లు ఖర్చయ్యాయి, ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ల సీజన్ యొక్క సమస్యాత్మక మొదటి అర్ధభాగంలో గ్రూప్లో అతి తక్కువ ధర కలిగిన ఎకిటికే మాత్రమే హైప్కు అనుగుణంగా జీవించింది. ఫ్రెంచ్ స్ట్రైకర్ ఎకిటికే టోటెన్హామ్పై వారి రెండవ గోల్ను హెడ్ చేయడం ద్వారా లివర్పూల్తో తన బలమైన జీవితాన్ని కొనసాగించాడు. కానీ అప్పుడు కూడా లివర్పూల్ దానిని తీవ్రంగా ఎదుర్కొంది, ఎందుకంటే క్జేవీ సైమన్స్ మొదటి అర్ధభాగంలో వర్జిల్ వాన్ డిజ్క్పై దారుణమైన ఫౌల్ కారణంగా అవుట్ అయిన తర్వాత ఇప్పటికే 10 మందితో పడిపోయిన టోటెన్హామ్, ముగింపు దశలో రిచర్లిసన్ ద్వారా ఒక గోల్ను వెనక్కి తీసుకుంది.'ఇది పరిపూర్ణంగా లేదు' టోటెన్హామ్ కెప్టెన్ క్రిస్టియన్ రొమెరో ఇబ్రహీమా కొనాటేను తన్నిన తర్వాత అనవసరంగా రెండవ బుకింగ్ కోసం అవుట్ చేయడంతో లివర్పూల్ ఉత్కంఠభరితమైన ఫైనల్లో ఆధిక్యాన్ని దెబ్బతీసింది. ఊపిరి పీల్చుకుంటూ స్లాట్ ఇలా అన్నాడు: "ఇసాక్ సాధించినది ఒక మంచి గోల్, దానికి ఫ్లోరియన్ విర్ట్జ్ సహాయం అందించాడు, మరియు గత వారం నేను చెప్పినట్లే ఆటగాళ్లు మెరుగుపడుతున్నారు, జట్టు మెరుగుపడుతోంది."నిజం చెప్పాలంటే, తొమ్మిది మందితో ఉన్నప్పుడు, మేము వారిని మా గోల్ నుండి దూరంగా ఉంచగలమని నేను అనుకున్నాను, కానీ మేము తొమ్మిది మందితో ఉన్నట్లుగా మరియు వారు 11 మందితో ఉన్నట్లుగా అనిపించింది, ఎందుకంటే అది ఒకదాని తర్వాత ఒకటిగా వరుస దాడులు జరుగుతూనే ఉన్నాయి."మళ్ళీ, ఇది పరిపూర్ణంగా లేదు, ముఖ్యంగా చివరి 10 నిమిషాల్లో అస్సలు కాదు, కానీ ఈలోగా మేము పాయింట్లు సాధిస్తున్నాము మరియు జట్టు నేను చూడాలనుకుంటున్న విధంగా అభివృద్ధి చెందడం చూస్తున్నాను."ఇదిలా ఉండగా, తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న టోటెన్హామ్ బాస్ థామస్ ఫ్రాంక్ రిఫరీ జాన్ బ్రూక్స్పై మండిపడ్డాడు. సిమన్స్ రెడ్ కార్డ్ సమీక్ష తర్వాత పసుపు కార్డు నుండి రెడ్ కార్డుగా మార్చబడింది) మరియు రొమెరోను నెట్టినందుకు ఎకిటికే గోల్ను తిరస్కరించడంలో విఫలమవడంపై ఫ్రాంక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు."దీనిని రెడ్ కార్డా ఇవ్వడం నాకు నచ్చలేదు. ఆట చేజారిపోయిందని చెప్పడానికి ఇది బహుశా చాలా పెద్ద విషయం అని నేను అనుకుంటున్నాను, కానీ నా దృష్టిలో ఇది నిర్లక్ష్యపూరితమైనది కాదు మరియు ఇది అసాధారణమైన బలం కాదు," అని 13వ స్థానంలో ఉన్న తన జట్టు కోచ్ ఫ్రాంక్ అన్నాడు."అతను వాన్ డైక్ను వెంబడిస్తున్నాడు. అతను ఒత్తిడి తేవడానికి ప్రయత్నిస్తున్నాడు మరియు ఆ తర్వాత అతను దిశ మార్చుకున్నాడు. దురదృష్టవశాత్తు అతని కాలు అకిలెస్ మడమపై పడింది. 'అయ్యో, నువ్వు ఇంకా తెలివిగా ఉండాలి, అలా చేయకూడదు' అని మీరు అనవచ్చు, కానీ ఇకపై మేము శారీరక స్పర్శను కూడా కలిగి ఉండకూడదా? "రెండో గోల్ రిఫరీ చేసిన తప్పు. వీపుపై రెండు చేతులు ఉన్నాయి. మీరు అలా ఎలా చేయగలరో నాకు అర్థం కావడం లేదు."నా అభిప్రాయం ప్రకారం మరియు నుండి కూడా అది అతిపెద్ద తప్పు అని నేను అనుకుంటున్నాను, కానీ స్పష్టంగా అది సరిపోలేదు."



# ఒలింపిక్ పతకాలకు భారీ ప్రోత్సాహం



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదివారం మాట్లాడుతూ, రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఒలింపిక్స్లో బంగారు పతకం గెలిస్తే వారికి ఒక్కొక్కరికి రూ.6 కోట్లు, రజతం వస్తే రూ.4 కోట్లు, కాంస్య పతకం వస్తే రూ.2 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు లభిస్తాయని అన్నారు."కర్ణాటకకు చెందిన అథ్లెట్లు ఖచ్చితంగా ఒలింపిక్స్లో పతకాలు తెస్తారని నాకు నమ్మకం ఉంది" అని కర్ణాటక ఒలింపిక్ అసోసియేషన్ బెంగళూరులోని విధాన సౌధలోని గ్లాస్ హౌస్లో నిర్వహించిన కర్ణాటక ఒలింపిక్ 2025 అవార్డు ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో క్రీడల వృద్ధికి దోహదపడిన క్రీడాకారులు మరియు అధికారులకు సిద్ధరామయ్య అవార్డులను ప్రదానం చేశారు. విజేతలను అభినందిస్తూ, 1958లో స్థాపించబడిన ఈ సంఘం అనేక దశాబ్దాలుగా క్రీడలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. సంఘం ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ, శాసన మండలి సభ్యుడు గోవిందరాజ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది మరింత చురుకుగా మారిందని సిద్ధరామయ్య అన్నారు. "నా పదవీకాలంలో, నేను కర్ణాటక ఒలింపిక్ అసోసియేషన్ భవనానికి శంకుస్థాపన చేసి, తరువాత ప్రారంభించాను. ఆంధ్రప్రదేశ్ మరియు కేరళ మాదిరిగానే, కర్ణాటకలో కూడా దాని స్వంత భవనం నుండి ఒలింపిక్ అసోసియేషన్ పనిచేస్తోంది," అని ఆయన అన్నారు, అసోసియేషన్ అన్ని క్రీడలలో అథ్లెట్లకు మద్దతు ఇస్తుందని అన్నారు. క్రీడలపై ప్రభుత్వం దృష్టి సారించిందని పునరుద్ఘాటిస్తూ, నగదు ప్రోత్సాహక విధానం అథ్లెట్లను ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రేరేపించడమే లక్ష్యంగా పెట్టుకుందని సిద్ధరామయ్య అన్నారు. "మా అథ్లెట్లు అంతర్జాతీయ స్థాయిలో ఆత్మవిశ్వాసంతో పోటీ పడేలా ప్రోత్సహించడానికి ఒలింపిక్ పతక విజేతలకు మేము నగదు బహుమతులను ప్రకటించాము" అని ఆయన అన్నారు."క్రమశిక్షణ మరియు నిబద్ధతతో, కర్ణాటకకు చెందిన అథ్లెట్లు ఒలింపిక్స్లో విజయం సాధించగలరు. కృషి మరియు స్పష్టమైన లక్ష్యం ఉంటే, మన అథ్లెట్లు పతకాలు గెలుచుకోవచ్చు. క్రీడా స్ఫూర్తి చాలా అవసరం, మరియు లక్ష్యాలను సాధించడం జీవన విధానంగా మారాలి" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జనవరి 2026 నుండి ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడా కోటా క్రీడాకారులకు ఉపాధి అవకాశాల గురించి మాట్లాడుతూ, వారి క్రీడా కెరీర్లకు మించి అథ్లెట్లకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించబడ్డాయని సిద్ధరామయ్య.

సూర్య www.suryaa.com

# సినిమా

# 2025ని షేక్ చేసిన లేడీ ఓరియంటెడ్ వెబ్‌సిరీస్‌లు

**2025 సంవత్సరం డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి చాలా స్పెషల్. ఈ ఏడాది ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో లేడీ ఓరియెంటెడ్ కథల హవా నడిచింది. సినిమాల్లో మహిళలంటే కేవలం గ్లామర్ లేదా సెంటిమెంట్ పాత్రలే అనే రొటీన్ ఫార్ములాకు ఈ ఏడాది ఫుల్‌స్టాప్ పెట్టింది. 2025 సంవత్సరం డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి చాలా స్పెషల్. ఈ ఏడాది ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో లేడీ ఓరియెంటెడ్ కథల హవా నడిచింది. సినిమాల్లో మహిళలంటే కేవలం గ్లామర్ లేదా సెంటిమెంట్ పాత్రలే అనే రొటీన్ ఫార్ములాకు ఈ ఏడాది ఫుల్‌స్టాప్ పెట్టింది. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ చేసే ఆఫీసర్లుగా, రిలేషన్‌షిప్స్‌ను డీల్ చేసే మెచ్యూర్డ్ వ్యక్తులుగా, తమకంటూ ఒక గుర్తింపును కోరుకునే లీడర్లుగా మహిళలను చూపించిన తీరు ఆడియెన్స్‌ను కట్టిపడేసింది. ఈ ఏడాది టాప్ లిస్ట్‌లో నిలిచిన 5 ఉమెన్-లెడ్ సినిమాలు, సిరీస్‌లపై ఓ లుక్కేద్దాం.**













### డబ్బా కార్టెల్ - నెట్‌ఫ్లిక్స్

వంటగది అంటే కేవలం వంట చేయడానికి మాత్రమేనా? అదే ఒక హై-ప్రొఫైల్ క్రైమ్ ఆపరేషన్‌కు అడ్డాగా మారితే? ఇదే 'డబ్బా కార్టెల్' కాన్సెప్ట్. సాధారణ గృహిణులుగా కనిపించే కొందరు మహిళలు తమ ఇళ్ల నుంచే ఒక సీక్రెట్ నెట్‌వర్క్‌ను నడుపుతారు. మహిళల మధ్య ఉండే బాండింగ్, ఒకరికొకరు అండగా నిలబడే తత్వం, వాళ్లలోని దేరింగ్.. ఈ ఎలిమెంట్స్ ఈ క్రైమ్ డ్రామాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి.

### సాలీ మొహబ్బత్ - జీ5

ఇదొక ఇంటెన్స్ రొమాంటిక్ థ్రిల్లర్. ప్రేమ, ఆకర్షణ, ద్రోహం లాంటి ఎమో షన్స్ ఒక మనిషిని ఎంతలా మార్చేస్తాయో ఇందులో చూడొచ్చు. ఇది సాధారణ ప్రేమకథ కాదు. ఒక స్త్రీ కోణం నుంచి సాగే ఈ కథలో ఎమోషన్స్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటాయి. మోడ్రన్ రిలేషన్‌షిప్స్‌లో ఉండే కాంప్లికేషన్స్‌ని, తీసుకునే బోల్డ్ నిర్ణయాల వెనుక ఉండే సంఘర్షణను చాలా రియలిస్టిక్‌గా చూపించారు.

### డూ యు వానా పార్ట్‌నర్ - అమెజాన్ ప్రైమ్ వీడియో

సెప్టెంబర్ 12న విడుదలైన ఈ సిరీస్, నేటి తరం ప్రేమకథలకు అద్దం పడుతుంది. అర్బన్ లైఫ్‌లో కెరీర్ టెన్షన్స్, ప్రేమలో కన్ఫ్యూజన్స్, పర్సనల్ గ్రోత్ కోసం అమ్మాయిలు పడే తపనను ఇందులో క్లియర్‌గా చూపించారు. పాతకాలపు సెంటిమెంట్స్ లేకుండా ప్రాక్టికల్‌గా ఆలోచించే మోడ్రన్ మహిళల మనస్తత్వానికి ఈ సిరీస్ చాలా దగ్గరగా ఉంటుంది. యూత్‌కి ఈజీగా కనెక్ట్ అయ్యే డైలాగ్స్, రియలిస్టిక్ క్యారెక్టర్స్ ఈ సిరీస్‌కి పెద్ద ప్లస్.

### మిసెస్ - జీ5

'మిసెస్' ఒక సోషల్ డ్రామా. అయినా కూడా, ప్రేక్షకులపై చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. పెళ్లి తర్వాత ఒక గృహిణి జీవితం ఎలా ఉంటుంది? కుటుంబం, సమాజం ఆమె నుంచి ఏం ఆశిస్తాయి? ఈ అంచనాల మధ్య తన కోరికలు ఎలా నలిగిపోతాయో చాలా సున్నితంగా చూపించారు. చూసే ప్రతి మహిళ తమ కథలా ఫీలయ్యేంత సహజంగా ఈ సినిమాను తెరకెక్కిం చారు. తన ఉనికి కోసం ఒక స్త్రీ చేసే అంతర్యుద్ధమే ఈ కథకు ప్రాణం.

### మండల మర్డర్స్ - నెట్‌ఫ్లిక్స్

క్రైమ్ థ్రిల్లర్స్‌లో సాధారణంగా మేల్ లీడ్స్ కనిపిస్తారు. కానీ 'మండల మర్డర్స్' ఆ ట్రెండ్‌ను బ్రేక్ చేసింది. ఇందులో ఒక లేడీ ఇన్వెస్టిగేటర్ తన షార్ప్ మైండ్‌తో మిస్టరీలను ఛేదించే తీరు చాలా గ్రిప్పింగ్‌గా ఉంటుంది. ఈ సిరీస్‌లో కండ బలం కంటే తెలివితేటలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. సస్పెన్స్, సైకాలజీ, సోషల్ థీమ్స్‌ని అద్భుతంగా మిక్స్ చేసి దీన్ని రూపొందించారు.

# సంక్రాంతి 2026 వార్..

ప్రతి సంక్రాంతికి టాలీవుడ్‌లో క్రేజీ సినిమాలు పోటీపడటం సర్వసాధారణం. అయితే ఒక్కేసారి ఈ ఫెస్టివల్‌కు రెండు నుంచి మూడు సినిమాలు మాత్రమే బరిలో నిలిచేవి. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా ఐదు క్రేజీ సినిమాలు పోటీపడుతున్నాయి. అందులో మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్‌గారుతో పాటు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ది రాజాసాబ్ కూడా ఉంది. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడితో కలిసి తన మార్కు ఫ్యామిలీ అంశాలతో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రధానంగా చేసిన మూవీ మన శంకరవరప్రసాద్‌గారు. 2025 సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం మూవీతో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న అనిల్ రావిపూడి మరోసారి సంక్రాంతి బరిలోకి చిరుతో దిగుతున్నాడు. దీంతో ఈ సినిమాపై ఫ్యామిలీ ఆడియన్స్‌లో అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక దీనికి రెండు రోజుల ముందు సంక్రాంతి సందడిని మొదలు పెడుతూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మూవీ ది రాజా సాడ్ రాబోతోంది. ప్రభాస్ కెరీర్‌లో ఫస్ట్ టైమ్ చేస్తున్న కామెడీ హారర్ మూవీ ఇది. పీపుల్ మీడియా బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్ అ్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.





మారుతికిది తొలి పాన్ ఇండియా స్టార్ మూవీ కావడంతో ఈందరి దృష్టి ఈ ప్రాజెక్ట్‌పై పడింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజర్, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నాయి. ఇక వీటితో పాటు మాస్ మహారాజా తొలి సారి తన పంథాకు పూర్తి భిన్నంగా చేస్తున్న ఫ్యామిలీ డ్రామా మూవీ భర్త మహాశయులకు విజ్ఞప్తి జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రాడబోతోంది. కిషోర్ తిరుమల కొంత విరామం తరువాత చేస్తున్న సినిమా ఇది. అషికా రంగనాథ్, డిపుల్ హయాతీ హీరోయిన్‌లు నటించిన ఈ మూవీపై కూడా మంచి ఎక్స్ పెక్టేషన్సే ఉన్నాయి. వీరితో సంక్రాంతి బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు యంగ్ హీరోలు నవీన్ పొలిశెట్టి, శర్వానంద్ కూడా దిగుతున్నారు. నవీన్ పొలిశెట్టి దాదాపు రెండేళ్ల విరామం తరువాత చేసిన మూవీ అనగనగా ఒక రాజు మీనాక్షి చౌదరి హీరోయిన్. కామెడీ ప్రధానంగా సాగే ఈ సినిమా జనవరి 14న రిలీజ్ కానుండగా, శర్వానంద్ నటిస్తున్న ఫ్యామిలీ డ్రామా నారీ నారీ నడుమ మురారీ కూడా ఇదే రోజున ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ తెలుగు సినిమాలతో పాటు దళపతి విజయ్ తమిళ డబ్బింగ్ మూవీ జననాయకుడు జనవరి 9నే బరిలోకి దిగుతోంది. సంక్రాంతి బరిలో ఎన్ని సినిమాలు దిగుతున్నా ఈ రేసులో పైచేయి సాధించేది ఎవరనే చర్చ టాలీవుడ్‌లో మొదలైంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కామెడీ హారర్ థ్రిల్లర్ ది రాజా సాబ్‌తో బరిలోకి దిగుతున్నా తన క్రేజ్‌కు తగ్గ స్థాయిలో మాత్రం సందడి చేయలేకపోతోంది. కానీ మెగాస్టార్ మన శంకర వరప్రసాద్ గారు మాత్రం ఇప్పటికే ప్రేక్షకుల నుంచి అటెన్షన్‌ని గ్రాబ్ చేసి సంక్రాంతి సినిమాల రేస్‌లో ముందంజలో నిలచింది. మొదటి నుంచి ఓ కాన్సెప్ట్ ప్రకారం సినిమాని ప్రమోట్ చేస్తూ వస్తున్న అనిల్ రావిపూడి ఈ మూవీని తనదైన మార్కు పబ్లిసిటీలో సంక్రాంతి రేసులో ముందంజలో ఉండేలా చేయడం గమనార్హం. ఈ లెక్కన చూస్తే స్పీడు తగ్గిన ది రాజా సాబ్‌ని వెనక్కి నెట్టి సంక్రాంతి బరిలో బాక్సాఫీస్ వద్ద సిక్స్ కొట్టేది చిరంజీవే అని స్పష్టమవుతోంది.




# ఎలాంటి వారైనా సరే...

సినీ ఇండస్ట్రీలో గత కొంతకాలంగా క్యాస్టింగ్ కౌచ్ సమస్య గురించి ఎప్పటికప్పుడు వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. అవకాశాల పేరిట ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్న ఎంతోమంది హీరోయిన్లు ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. మరి కొంతమంది సీనియర్ హీరోయిన్స్‌కి కూడా ఇలాంటి సమస్యలు తప్పలేదు అనే చెప్పాలి. ముఖ్యంగా మలయాళం ఇండస్ట్రీలో ఈ క్యాస్టింగ్ కౌచ్ సమస్యలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఒక కమిటీని కూడా వేసారు..ముఖ్యంగా ఈ కమిటీ సమర్పించిన నివేదికలో విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయి. అందుకే ఇలాంటి కమిటీలు అన్ని భాష ఇండస్ట్రీలలో వేయాలి అని సీనియర్ స్టార్ హీరోయిన్లు కూడా కోరిన విషయం తెలిసిందే. వారి కోరికతో సౌత్ సినీ ఇండస్ట్రీలో కూడా ఇలాంటి సమస్యలు ఉన్నాయా అనే అనుమానాలు కలిగాయి. మరి ఓటీటీ సంగ తేంటి? ఇకపోతే కమిటీలు వచ్చిన తర్వాత కూడా చాలా మంది హీరోయిన్స్ ఇప్పటికీ ఇలాంటి బాధలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఒకరి తర్వాత ఒకరి తమ బాధలను చెప్పుకుంటున్నారు. అందులో భాగంగా నిన్నటికి నిన్న ప్రముఖ హిందీ బిగ్ బాస్ సీజన్ 19 కంటెస్టెంట్, ప్రముఖ నటి మాల్టీ చాహర్ ఈ కాస్టింగ్ కౌచ్ సమస్యల గురించి నోరు విప్పగా.. ఇప్పుడు మరో బోల్డ్ బ్యూటీ రాధిక ఆప్టే కూడా క్యాస్టింగ్ కౌచ్ పై సంచలన కామెంట్లు చేసింది. ముఖ్యంగా ఆ సమయం వస్తే ఎంతటి ధైర్యవంతులైనా సరే ఆ భయాన్ని అనుభవించాల్సిందే అంటూ చెప్పుకొచ్చింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. రాంగోపాల్ వర్మ దర్శకత్వం వహించిన రక్త చరిత్ర సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రాధిక ఆప్టే ఇండస్ట్రీకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తన కెరియర్ గురించి.. ఇండస్ట్రీలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి చెప్పుకొచ్చింది. రాధికఆప్టే మాట్లాడుతూ..” ఒకప్పుడు ఆర్థిక సమస్యల కారణంగానే నేను సౌత్‌లో సినిమాలు చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. ఇక తప్పని పరిస్థితిలో డబ్బు అవసరం కాబట్టే దక్షిణాది సినిమాలలో నటించాను. నిజానికి కొన్ని సార్లు సెట్స్‌లో భయంకరమైన అనుభవాలు కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. మారుమూల పట్టణాల్లో షూటింగ్‌కి వెళ్తే.. సొంత సిబ్బందిని కూడా సెట్ లోకి రానిచ్చేవారు కాదు. ఆ సమయంలో మహిళల గురించి అసభ్యకరమైన జోకులు వేసేవారు. చాలా అసౌకర్యంగా ఉండేది. ఆ రోజుల గురించి ఆలోచిస్తే ఇప్పటికీ భయం వేస్తోంది “అంటూ రాధిక చెప్పుకొచ్చింది.. ఇక రాధిక చేసిన ఈ కామెంట్లు చూస్తుంటే బోల్డ్ బ్యూటీగా, ధైర్యవంతురాలిగా పేరు సొంతం చేసుకున్న రాధిక ఆప్టేకి కూడా ఇలాంటి సమస్యలు తప్పలేదా అంటూ నెటిజన్లు అభి ప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. రాధిక విషయానికి వస్తే.. 2005లో హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె...ఆ తర్వాత తమిళ్, మలయాళం, మరాఠీ, తెలుగు చిత్రాలలో నటించి మెప్పించింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044